అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 19-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 18 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



21న హైదరాబాద్‌లో లెనిన్ శతవర్ధంతి

ప్రధాన వక్తగా బివి రాఘవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ శతవర్ధంతి కార్యక్రమం ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాన వక్తగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతారని ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది.

ఐటీఐల్లో టాటా సాంకేతిక నైపుణ్య కేంద్రాలు

రూ.1,500 కోట్ల పెట్టుబడికి టాటా గ్రూప్ ఒప్పందం

- ఉబర్ కంపెనీ సేవల విస్తరణకు కుదిరిన డీల్
- క్యూ సెంట్రియో పెట్టుబడులతో 1000 ఉద్యోగాల కల్పన
- రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం
- ఓ9 సొల్యూషన్స్ సప్లై చైన్ స్కిల్స్ అకాడమీ
- హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూప్ డిజిటల్ సెంటర్ ఏర్పాటుతో వెయ్యి మందికి ఉపాధి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు తెలంగాణ ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందం చేసుకోవడానికి వేదికగా నిలుస్తోంది. గురువారం కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని కంపెనీలు ముందుకొచ్చాయి. అందులో ప్రముఖ ఐటీ కంపెనీ అయిన టాటా గ్రూపు రూ.1500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఐటీ డెవలప్‌మెంట్, సర్వీసెస్ అందించే క్యూ సెంట్రియో కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. దీనివల్ల ఐటీ రంగంలో ...6లో

చితికిన చిన్న తరహా పరిశ్రమలు



ఆరేండ్లుగా నిలిచిపోయిన రాయితీలు

పెండింగ్‌లో రూ. 3,500 కోట్ల బకాయిలు

- పదివేలకు పైగా పరిశ్రమల మూసివేత
- లక్షలాది మందికి ఉపాధి దూరం

రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎమ్ఎస్ఎమ్ఈ) పరిశ్రమలు పీకల్లోతు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. గత ఆరేండ్లుగా రాయితీలు అందక ఈ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 2017 నుంచి వివిధ సబ్సిడీల రూపంలో చెల్లించాల్సిన బకాయిలు రూ.3,500 కోట్లకు చేరుకున్నాయి. ఆరంభంలో అనుమతుల మంజూరు, వసతుల కల్పనలో వేగంగా స్పందించిన సర్కార్ ఆ తర్వాత పట్టించుకోక పోవడంతో గత ఐదేండ్లలో దాదాపు 10 వేలకు పైగా పరిశ్రమలు మూత పడ్డాయి. ఫలితంగా వేలాది మంది చిన్న పరిశ్రమల యజమానులు రోడ్డున పడగా, లక్షలాదిమంది ప్రజలు ఉపాధి కోల్పోయారు.



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ప్రాజెక్ట్ అప్రూవల్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టమ్ (టీఎస్ఐపాస్) పేరుతో గత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానం ఆరంభ శూరత్వమే అనే అపవాదును మూటగట్టుకుంటోంది. పరిశ్రమ స్థాపించే క్రమంలో చొరవ చూపించి ఆ తర్వాత పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2023 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఎమ్ఎస్ఎమ్ఈ రంగంలో దాదాపు 80 వేలకు పైగా పరిశ్రమలు ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సగానికిపైగా ఉండగా, మిగిలిన సగం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. ఈ రంగంలో కొత్త పరిశ్రమల ఏర్పాటు వల్ల విరివిగా ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో ...13లో

ఆర్నెల్లలో ప్రజలు కాంగ్రెస్‌పై తిరగబడతారు

ప్రభుత్వంపై అనేక వర్గాల్లో అసంతృప్తి

- మనం గెలుపుబాట పట్టటం పెద్ద కష్టమేమీ కాదు
- మహబూబ్‌నగర్ పార్లమెంటు సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వివరాలు 6లో..

3లో.. **పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించాలని చూశారు** - ఆర్థికకమిషన్‌వ్యతిరేకతతో వెనక్కితగ్గారు - ప్రధాని మోడీపై అల్ జజీరా కథనం

3లో.. **లొంగిపోవటానికి సమయం కావాలి** - బిల్కిస్‌బానోకేసులో ఐదుగురు దోషులపిటిషన్ - విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు

6లో.. **గుజరాత్‌లో బోటు ప్రమాదం** - 9మంది చిన్నారులు సహా 16మంది మృతి

మెరుగవుతున్న తమ్మినేని ఆరోగ్యం

వెంటిలేటర్‌ను తొలగించిన ఏఐజీ వైద్యులు

- సాధారణ స్థితికి బీపీ, పల్స్ స్థాయి
- మంత్రులు భట్టి, పొంగులేటి, సీపీఐ(ఎం) ఏపీ కార్యదర్శి వివిఆర్ సహా పలువురి పరామర్శ

వివరాలు 3లో..

అక్రమ కేసులు ఎత్తేయాలి

గుడిసెల కూల్చివేతలు ఆపాలి

- గుడిసె వాసులకు పట్టాలివ్వాలి: తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన
- నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



వివరాలు 13లో..

ఎన్నిక లాంఛనమే

నామినేషన్ దాఖలు చేసిన మహేష్‌కుమార్‌గౌడ్, బల్మూరు వెంకట్

- భట్టి, ఉత్తమ్, పొంగులేటితోపాటు పలువురు నేతల హాజరు



వివరాలు 13లో..



ప్రజలపై భారం మోపొద్దు

అధికారులు, ప్రభుత్వం కలిసి పనిచేద్దాం

- ఆరు గ్యారంటీలకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాలి
- ఆస్తులు సృష్టించి, ఆదాయాన్ని ప్రజలకు పంచడమే ప్రజాపాలన లక్ష్యం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలపై భారం మోపకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణపై దృష్టి సారించాలని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐఅండ్‌పీఆర్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తులు సృష్టించి, వచ్చిన ఆదాయం ప్రజలకు పంచడానికి కలిసి పనిచేద్దామని అధికారులకు సూచించారు. తెలంగాణను ప్రజాస్వామిక, సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే ప్రజా పాలన లక్ష్యమని వివరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు, రెవెన్యూ శాఖలో భూముల లీజు గడువు దాటిన భూములపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు చెందాల్సిన ఆస్తులు కొద్ది మంది చేతుల్లో ఉండటానికి వీలులేదని, ప్రభుత్వ ఆస్తులు ప్రజలకే చెందాలని అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో కాస్తు కాలం తొలగించి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రతి సంవత్సరం జమా బందీ చేసేవారని గుర్తు చేశారు. 2014 తరువాత జమా బందీని నిలుపుదల చేయడం వల్ల రైతులకు భూ సమస్యలు పెరిగి ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల ప్రజల భూములతో పాటు ప్రభుత్వ భూములు సైతం కొద్ది మంది చేతుల్లోకి వెళ్లాయనీ, వాటిని గుర్తించి తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములు, వెనక్కి తీసుకున్న భూములు, వాటిని ఏ అవసరాల కోసం వాడారు? ప్రస్తుతం మిగిలున్న భూమి ఎంత? అనే వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖను ...13లో

కార్యకలాపాలు నిలిచిపోయాయి

ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణకు కేంద్రం నిరాకరించటమే కారణం

- ఢిల్లీ హైకోర్టుకు ఆక్స్‌ఫామ్ ఇండియా వెల్లడి

న్యూఢిల్లీ : కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తన ఫారిన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) యాక్ట్ లైసెన్స్‌ను పునరుద్ధరించటానికి నిరాకరించటంతో కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాల్సి వచ్చిందని ప్రభుత్వేతర సంస్థ ఆక్స్‌ఫామ్ ఇండియా ఢిల్లీ హైకోర్టుకు తెలియజేసింది. విదేశాల నుంచి నిధులను స్వీకరించటానికి భారత్‌లోని ఏదైనా లాభాపేక్షలేని సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ నమోదు ...6లో

పేదరికం తగ్గిందా?

- వాస్తవాలకు భిన్నంగా వాదనలు
- మసిబూసిమారేడు కాయ చేసే ప్రయత్నాలు
- నిటి ఆయోగ్ సూచిక లేవనెత్తిన ప్రశ్నలెన్నో

న్యూఢిల్లీ : దేశంలో పేదలకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోంది. ఒకసారి వీరు పేదలుకాదు అని నిర్ణయించాక వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమమేదీ అందదు. ఇప్పుడు సుమారు 25 కోట్లమంది ప్రజలు ఉన్న పళంగా పేదరికం నుంచి బయటపడ్డారని నిటి ఆయోగ్ చెపుతున్నది. ఇది కేవలం ఒక రాజకీయ వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా వారు రెండు లక్ష్యాలను సాధించబోతున్నారు. ఒకటి, ఇరవై అయిదు కోట్ల మందిని ప్రభుత్వ సంక్షేమ పరిధిలో నుంచి గెంటేయడం. రెండు, తమ ఘనత వహించిన పాలనలో పేదల సంఖ్య తగ్గిందని ఎన్నికల ముందు ప్రచారం చేసుకోవడమని వారు వ్యాఖ్యానిస్తున్నారు. నిటి ఆయోగ్ తాజా నివేదిక సారాంశమిదేనా?

బహుమితీయ పేదరిక సూచికపై నిటి ఆయోగ్, యూఎన్‌డీపీలు చర్చా పత్రాన్ని విడుదల చేసిన విషయం తెలిసిందే. దేశంలో పేదరిక రేటు, పేద ప్రజల సంఖ్య తగ్గిపోయింద ని చూపేందుకు ఈ పత్రం శతవిధాలా ప్రయత్నించింది. అయితే పేదరికంపై రూపొందించిన చర్చా పత్రం విషయంలో సిద్ధాంతపరంగా, అవలంబించిన విధానం పైన అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే పేదరికం అనేది విధానపరంగా, సంక్షేమపరంగా, ప్రభుత్వ సిద్ధాంతాల పరంగా తీవ్రమైన ప్రభావం చూపుతుంది. అయితే దురదృష్టవశాత్తూ ఈ సమస్యలపై అటు ప్రభుత్వం కానీ, ఇటు నిటి ఆయోగ్ కానీ తగిన శ్రద్ధ చూపడం లేదు. దానికి బదులుగా దేశంలో పేదరికం తగ్గిపోయిందని ప్రచారం చేస్తూ, అందుకు మద్దతుగా ఏవో కొన్ని గణాంకాలను ఏకరువు పెట్టి వాస్తవాలను మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత పది సంవత్సరాల మోడీ పాలనలో జరిగింది ఇదే. పేదరికంపై నిటి ఆయోగ్ విడుదల చేసిన సూచికను నిశితంగా గమనిస్తే అనేక వాస్తవాలు వెలుగు చూస్తాయి. పేదరిక సూచిక కోసం ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు అనే మూడు కోణాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ మూడింటికీ 12 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆరోగ్యానికి సంబంధించి పోషకాహారం, పిల్లలు-కౌమార మరణాలు, తల్లి ఆరోగ్యం అనే అంశాలను

సూచికలుగా తీసుకుంటారు. విద్యకు సంబంధించి పాఠశాలలో చదివిన సంవత్సరాలు, హాజరును పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే జీవన ప్రమాణాల విషయంలో వంటలో ఉపయోగించే ఇంధనం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, నివాసం, ఆస్తులు, బ్యాంక్ ఖాతాలు సూచికలు అవుతాయి.

నిటి ఆయోగ్ ఏం చెప్పింది?

నిటి ఆయోగ్ సూచిక ప్రకారం దేశ జనాభాలో బహుమితీయ పేదరికం 2013-14లో 29.17శాతం ఉండగా 2022-23 నాటికి 11.28శాతానికి తగ్గింది. ఆ తొమ్మిది సంవత్సరాల కాలంలో పేదరికం నుండి 24.82 కోట్ల మంది బయటపడ్డారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పేదరికం బాగా తగ్గింది. అయితే ఈ వాదనలో విశ్వసనీయత ఉన్నదా అనేదే ప్రశ్న. ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా నిటి ఆయోగ్ వాదనతో ఏకీభవించడం లేదు.

రాజకీయ వ్యూహమే

మహ్రోత్రా ఇటీవల 'వైర్' వెబ్‌సైట్‌లో రాసిన వ్యాసం ప్రకారం...గత తొమ్మిది సంవత్సరాల్లో జీడీపీ వృద్ధి రేటు సంవత్సరానికి 5.7శాతం పడిపోయింది. ఆ కాలంలో సాధించిన 7.9శాతం వార్షిక వృద్ధి రేటు సారూప్య ఫలితాన్ని అందిస్తుందని భావించడానికి ఆధారమేమీ లేదు. 2014 నుండి 2022 వరకూ ఎనిమిది సంవత్సరాల పాటు వినియోగ వ్యయ సర్వేలు నిర్వహించలేదు. అయినప్పటికీ పేదరిక సూచిక కోసం ఎస్‌ఎంపీఐని ఉపయోగించుకోవడం రాజకీయ వ్యూహమే. కోవిడ్, దాని కారణంగా విధించిన లాక్‌డౌన్‌లు, ఇతర ఆంక్షలు దేశంలోని పేద కుటుంబాలను, రాష్ట్రాలను ఇబ్బందుల పాలు చేశాయి. ఆదాయం తక్కువగా ఉన్నవారు కోవిడ్ సమయంలో ఆర్థికంగా బాగా ఇబ్బంది పడ్డారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఆదాయ క్షీణత ఎక్కువగా ఉంది.

ఇవి కఠోర సత్యాలు

2021 డిసెంబర్, 2022 జనవరిలో సమాజంలో ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారిలో, అట్టడుగు వర్గాల వారిలో ఆదాయాలు తగ్గిపోయాయి. ఆహార భద్రత కొరవడింది. 80శాతం మంది ప్రజలు ఆహార అభద్రతతో బాధపడ్డారు. 25శాతం మందిలో ఇది మరింత తీవ్రంగా ఉంది. భోజనం మానేయడం, ఆహారాన్ని తగ్గించుకోవడం, ఆహారం అయిపోవడం, రోజంతా తినకపోవడం, ఆకలితో పడుకోవడం...వంటివి చోటుచేసుకున్నాయి. తాము పోషకాహార లోపంతో బాధపడుతున్నామని 41శాతం



మంది తెలిపారు. సర్వేకు ముందు నెలలో 67శాతం మంది వంట గ్యాస్ కొనుగోలు చేయలేకపోయారు. కోవిడ్ కారణంగా తలెత్తిన ఆర్థిక మాంద్యంతో ఏడున్నర కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోయారని ప్యూ రిసెర్చ్ సెంటర్ తెలిపింది. 2020 మార్చి-అక్టోబర్ మధ్యకాలంలో భారతీయ కుటుంబాల ఆదాయం సగటున 22శాతం తగ్గిపోయింది.

వాస్తవాలు ఇంత కఠినంగా ఉంటే నిటి ఆయోగ్ సూచిక మాత్రం 'ఫీల్ గుడ్' అంటోంది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించేందుకు నిటి ఆయోగ్ తన వంతు పాత్ర పోషిస్తోందని చెప్పక తప్పదు.

వినియోగదారులు వెళ్ళిపోకుండా చూడాలి

- 4జి, 5జి సేవలను అందేలా చర్యలు తీసుకోవాలి
- బీఎస్ఎన్ఎల్ సంక్షోభ పరిష్కారం పై కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రికి బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ లేఖ

న్యూఢిల్లీ : భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి అశ్విని వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మంత్రికి ఒక లేఖ రాశారు. 4జి అమలుకు అవసరమైన పరికరాలను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అందచేయడంలో తీవ్ర జాప్యం, దానికి తోడు పెద్ద సంఖ్యలో వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌ను వీడి వెళ్ళిపోతుండడంపై దృష్టి సారించాల్సిందిగా యూనియన్ ఆ లేఖలో కోరింది. ట్రాయ్ అందచేసిన డేటా ప్రకారం, ప్రతీ నెలా లక్షలాదిమంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ సేవలను వీడుతున్నారు. గతేడాది ఆగస్టులో 22,20,654మంది వినియోగదారులు వెళ్ళిపోగా సెప్టెంబరు నాటికి ఈ సంఖ్య 23,26,751కి పెరిగింది. 2022లో మొత్తంగా 77లక్షలమంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ సేవలను వీడారు. దీనికి విరుద్ధంగా రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రయివేటు సంస్థలు ఇదే సమయంలో గణనీయమైన ప్రయోజనాలను పొందడం గమనార్హం.

అధిక స్పీడ్ గల డేటా సర్వీసులను అందచేయడంలో బీఎస్ఎన్ఎల్ విఫలమవడమే ఇందుకు కారణంగా వుంది. ఇప్పటికే బరిలో వున్న ప్రైవేటు సంస్థలు 5జి సేవలను దేశవ్యాప్తంగా అందచేస్తుండగా, బిఎస్ఎన్ఎల్ 4జి సేవలను ఇవ్వలేక వెనుకబడడాన్ని యూనియన్ ఆ లేఖలో ప్రధానంగా ప్రస్తావించింది. అలాగే టిసిఎస్ అవసరమైన పరికరాలను అందచేయడంలో కూడా తీవ్రమైన జాప్యం జరుగుతోందని పేర్కొంది. గతేడాది మేలో మంత్రి అశ్విని వైష్ణవ్ ఒక ప్రకటన జారీ చేస్తూ, మరో రెండు వారాల్లో 4జి సేవలు అందుబాటులోకి వస్తాయని, డిసెంబరు కల్లా 5జి సేవలు అమలవుతాయని హామీ ఇచ్చారు. కానీ ఈ అంచనాలకు పూర్తి భిన్నమైన స్థాయిలో వాస్తవం వుంటోందని యూనియన్ తన లేఖలో పేర్కొంది. ఇప్పటివరకు క్షేత్ర స్థాయిలో ట్రయల్స్‌నే టీసీఎస్ పూర్తి చేయలేదని విమర్శించింది. తాజాగా ఈ ఏడాది అక్టోబరు డెడ్‌లైన్‌గా విధించారని ప్రస్తుతమున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ఈ గడువు చాలా సుదీర్ఘమైనదని ఆ లేఖ పేర్కొంది.

కేంద్ర మంత్రి తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని, 4జి, 5జి సేవలను త్వరితగతిన ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ కోరింది. కంపెనీని పునరుద్ధరించాలంటే వినియోగదారులు వెళ్ళిపోవడాన్ని తక్షణమే ఆపాల్సిన అవసరం వుందని పేర్కొంది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా యూనియన్, కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసింది.

చట్ట ప్రకారం నడుచుకుంటా : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : తాను చట్ట ప్రకారం నడుచుకుంటానని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లనుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ పాలసీ కేసులో గురువారం ఈడీ విచారణకు ఆయన గైర్హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించేందుకు గోవాలో ముందస్తుగా నిర్ణయించిన పార్టీ కార్యక్రమాలు ఉండటంతో గురువారం విచారణకు హాజరు కాలేకపోతున్నట్టు ఆప్ వర్గాలు తెలిపాయి. అంతకుముందు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ తాను చట్టరీత్యా అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. నోటీసులు చట్టవిరుద్ధమని, రాజకీయ ప్రేరేపితమని చెప్పారు.



తమ్మినేనిని పరామర్శిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ(ఎం) ఏపీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు

మెరుగవుతున్న తమ్మినేని ఆరోగ్యం

వెంటిలేటర్‌ను తొలగించిన ఏఐజీ వైద్యులు సాధారణ స్థితికి బీపీ, పల్స్ స్థాయి

- మంత్రులు భట్టి, పొంగులేటి, సీపీఐ(ఎం) ఏపీ కార్యదర్శి వివిఎస్ఆర్ సహా పలువురి పరామర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం మెరుగుపడుతున్నది. గురువారం ఆయనకు వెంటిలేటర్‌ను ఏఐజీ వైద్యులు తొలగించారు. దీంతో ఆయన సొంతంగానే శ్వాస తీసుకుంటున్నారు. డాక్టర్లు, పార్టీ నాయకులతో మెల్లగా మాట్లాడుతున్నారు. బీపీ, పల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.

కిడ్నీ పనితీరు మెరుగుపడుతున్నదనీ, గుండె కొట్టుకోవడంలో మార్పు వచ్చిందని వైద్యులు చెప్తున్నారు. ఆయన ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదనీ, హైదరాబాద్‌కు సందర్శకులు ఎక్కువ మంది రావొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతున్న తమ్మినేనిని మంగళవారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే.

ఏఐజీ వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తున్నది. గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి తమ్మినేనిని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ్మినేని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని చెప్పారు. తమ్మినేనిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ కోకన్వీనర్ అజ్మతుల్లా, ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మెన్ మువ్వా విజయ్‌బాబు, సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పోతినేని సుదర్శన్, చుక్క రాములు నాయకులు బండి రమేష్‌తోపాటు పలువురు రాష్ట్ర నేతలున్నారు.



కేసీఆర్ గెలుపును ఆపలేకపోయారు

అదానీ, అంబానీ వెనుక ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ

- కేటీఆర్ దావోస్ వెళ్తే దండగన్నారు.. రేవంత్ ఎందుకెళ్లారు? మాజీ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ- గజ్వేల్

'గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు కుట్ర చేశాయి. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారు. అయినా కేసీఆర్ గెలుపును ఆపలేకపోయారు. అదానీ, అంబానీ వెనుక ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ తిరుగుతున్నారు. అదేవిధంగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా అదానీ వెంట తిరుగుతున్నారు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కేసీఆర్ గెలుపు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ గెలుపు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నట్టు చెప్పారు. ఎన్ని కుట్రలు జరిగినా కేసీఆర్ 45 వేల మెజారిటీతో మూడోసారి గెలుపొందారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తెస్తే దండుగన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు.

పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమంటే బీజేపీపై కాంగ్రెస్ ఎందుకు కొట్లాడం లేదని ప్రశ్నించారు. మెడలు వంచుతామని చెప్పిన కాంగ్రెస్.. బీజేపీ కేంద్ర మంత్రుల మెడలో నేడు పూలదండలు వేస్తున్నారని విమర్శించారు. గజ్వేల్ ప్రజల కోసం నా ఇంటి తలుపులు 24 గంటలపాటు తెరిచే ఉంటాయన్నారు. ధైర్యంగా ఉండండి, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ మంజూరు చేసిన పనులను ఆపడం పద్ధతి కాదని, కాంగ్రెస్‌కు చేతనైతే ఎక్కువ అభివృద్ధి చేయండని సూచించారు. గజ్వేల్లో కేసీఆర్ మంజూరు చేసిన పనులు ఆపితే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. కేసీఆర్ కోలుకుంటున్నారని, త్వరలో గజ్వేల్ క్యాంప్ ఆఫీస్‌కు వస్తారని తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు మనకు అద్భుతమైన విజయం అందిస్తారని చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో కలిసి పని చేద్దామన్నారు. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ కాలువల్లో నీళ్ల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ రోజా శర్మ, మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్ హేమలత, జిల్లా సహకార బ్యాంకు చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పార్టీ నాయకులు ముడుపు భూమిరెడ్డి, గాలి అనిల్ కుమార్, గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సదరన్ ట్రావెల్ చైర్మెన్ అండ్ ఫౌండర్ కన్నుమూత



(ఫైల్)

సదరన్ ట్రావెల్ చైర్మెన్ అండ్ ఫౌండర్ అలపాటి వెంకటేశ్వర్‌రావు జనవరి 17, బుధవారం ఉదయం 9.07 నిమిషాలకు ఢిల్లీలోని వారి స్వగృహంలో కన్నుమూసారు. సదరన్ ట్రావెల్స్ సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ భారతదేశం నలుమూలల నుంచి ఎంతోమంది పర్యాటకులను విదేశాలకు పంపించిన సంస్థ సదరన్ ట్రావెల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో అవార్డులను అందుకున్నారు. సదరన్ ట్రావెల్స్ సంస్థను ఉన్నత శిఖరాల్లో నిలిపారు వారి ఆశయాలతో సంస్థను ముందుకు తీసుకువెళ్తామని ఆయన కుమారులు ఏవి కృష్ణమోహన్ ఎండి, ఏవి ప్రవీణ్ కుమార్ జే ఎండి తెలిపారు.

లొంగిపోవటానికి సమయం కావాలి

బిల్కిస్ బానో సామూహిక లైంగికదాడి కేసులో దోషులు

న్యూఢిల్లీ : లొంగిపోవడానికి గడువును పొడిగించాలని కోరుతూ బిల్కిస్ బానో సామూహిక లైంగికదాడి కేసులో 11 మంది దోషుల్లో ఐదుగురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ నెల 8న న్యాయమూర్తులు బి.వి నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దోషులకు రెమిషన్ మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేసిన విషయం తెలిసిందే. వారిని(దోషులను) రెండు వారాల్లోగా జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. దోషుల్లో ముగ్గురి తరపున సీనియర్ న్యాయవాది వి. చితంబరేష్ వాదనలు వినిపించారు. వారు లొంగిపోవటానికి కోర్టు విధించిన గడువు జనవరి 21తో ముగుస్తున్నందున.. ఈ అంశాన్ని 19కి జాబితా చేయాలని నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

మరికొంత కాలం గడువు కోరుతూ ఇతర దోషులు దాఖలు చేసిన పిటిషన్లను కూడా దాఖలు చేస్తామని మరో న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. 2002లో గుజరాత్‌లో జరిగిన మతపరమైన అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి, ఆమె కుటుంబంలోని 14 మంది సభ్యులను హత్య చేసినందుకు 11 మంది దోషులకు జీవిత ఖైదు విధించబడింది. గుజరాత్ ప్రభుత్వం వారికి రెమిషన్ మంజూరు చేసిన తర్వాత వారు 2022, ఆగస్టు 15న విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ బిల్కిస్ బానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈనెల 8న సర్వోన్నత న్యాయస్థానం దోషులకు మంజూరు చేసిన రెమిషన్‌ను రద్దు చేస్తూ, లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.

మండలిలో బీఆర్ఎస్ నేతగా మధుసూదనాచారి..

- త్వరలో కేసీఆర్ సమక్షంలో ఎన్నిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేతగా సిరికొండ మధుసూదనాచారిని ఎన్నుకోవాలని ఆ పార్టీ నిర్ణయించింది. త్వరలో అధినేత కేసీఆర్ సమక్షంలో ఎమ్మెల్సీలందరూ సమావేశమై ఆయన్ను తమ నేతగా ఎన్నుకుంటారని తెలంగాణ భవన్ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీలతో నిర్వహించిన భేటీలో చర్చించారు. శాసనమండలి సభ్యులు పార్టీకి కండ్లు, చెవుల మాదిరిగా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. పార్లమెంటు ఎన్నికల కోసం ఎమ్మెల్సీలు ఇప్పటికే ఆప్ట్ చేసుకున్న తమ తమ నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. చురుకైన నాయకులు, కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఇప్పటి నుంచి జిల్లా కేంద్రాల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. తద్వారా గ్రామస్థాయి నుంచి పొలిట్‌బ్యూరో స్థాయి వరకూ పార్టీని పునర్ వ్యవస్థీకరించేందుకు కేసీఆర్ యోచిస్తున్నారని చెప్పారు. ఈ యేడాదంతా వరసగా ఎన్నికలున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కార్యకర్తలందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలు పునరాలోచనలో పడ్డారు...

- మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామా? అని ప్రజలు పునరాలోచనలో పడ్డారని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు అధ్యక్షతన మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన తప్పుడు హామీలతో ప్రజలు మోసపోయారనీ, అందుకే తమ కండ్లను తామే పొడుచుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు.

ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నూతన ఆఫీసు బేరర్ల ఎన్నిక



హైదరాబాద్ : ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ నూతన ఆఫీసు బేరర్ల ఎన్నిక జరిగింది. 2024 ఏడాదికి గాను చైర్మెన్‌గా లక్ష్మీ నారాయణ గుప్తా, వైస్ చైర్మెన్‌గా మంజీత్ బుచా, సెక్రటరీగా శిల్పా బంగ్, ట్రెజరర్‌గా పవన్ కంకణి ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా తంగిరాల లలితా దేవి, అక్షిత సురాణా, ఎ కార్తిక్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజవోలు వెంకట రమణ, మహదేవ్ తిరునగరి ఎన్నికయ్యారు. ఐసిఎస్ఐలో 72,000 మంది సభ్యులు, 2 లక్షల మంది విద్యార్థులు సభ్యత్వం కలిగి ఉన్నారని ఆ సంస్థ తెలిపింది.



మణిపూర్‌లో ముఖ్యమంత్రిని కలవటానికి వస్తే ...

ఖాకీల వీరంగం ... భాష్పవాయి గోళాల ప్రయోగం

ఇంఫాల్: మణిపూర్‌లో అగ్గి చల్లారటంలేదు. గురువారం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిసేందుకు మహిళలు తరలివచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరటానికి మణిపూర్ సచివాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. అయితే వారు ఇచ్చే విన్నపాలు స్వీకరించటానికి ఎవరూ రాలేదు. దీంతో ఆ మహిళలు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. అధికారులకు ఎక్కడ లేని కోపం వచ్చి..వెంటనే పోలీసు సిబ్బందిని పురమాయించారు. మహిళలని చూడకుండా ఖాకీలు టియర్ గ్యాస్ ప్రయోగించారు.ఇదెక్కడి రాజ్యమంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

నష్టంపై ప్రభుత్వానికి నివేదిస్తాం

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ రతన్

మేడిగడ్డ, అన్నారం, కన్నెపల్లి పంప్‌హౌస్‌ల పరిశీలన



నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను పరిశీలించామని.. జరిగిన నష్టం.. తదుపరి విచారణకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ వివరించారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ఆయన గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలనకు వచ్చింది. ఆయా ప్రాంతాల కార్యాలయాల నుంచి కీలక రికార్డులను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి తరలించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండ్రోజులపాటు మేడిగడ్డ అన్నారం బ్యారేజీలతో పాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ఎస్పీ బాల కోటి, ఏఈ దివ్య, సీఐ రాకేష్‌తో కలిసి డీజీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిన ప్రాంతానికి వెళ్లి అంతర్భాగంలో నష్టాన్ని అంచనా వేశారు. ప్రాజెక్ట్ ఇంజినీర్లతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ప్రాజెక్టు ఈఈ తిరుపతిరావు, డీఈ సురేష్, ఏఈ వలి, స్థానిక సీఐ కిరణ్, ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.

ఎంపీఎల్ కంపెనీ ముందు నిరసన

- ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ గ్రామస్తుల ఆందోళన



నవతెలంగాణ-చిట్యాలటౌన్

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలో గల ఎంపీఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ వద్ద గురువారం స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. కంపెనీ విస్తరణ కోసం శుక్రవారం జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను వ్యతిరేకిస్తూ వెలిమినేడు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. టెంట్లను తొలగించారు. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోనికి తీసుకొచ్చారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కంపెనీల ఏర్పాటు జరగదని, ప్రజల అభీష్టం మేరకే అవి ఏర్పడుతాయని నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి గ్రామస్తులకు సూచించారు. సీఐ మహేష్, ఎస్ఐలు ఇరుగు రవి, నవీన్ కుమార్ సిబ్బందితోక లిసి బందోబస్తు నిర్వహించారు.

పన్నుల్లో రాష్ట్రాల వాటాను


తగ్గించాలని చూశారు



న్యూఢిల్లీ : 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించేందుకు ప్రయత్నించారని అల్ జజీరా మీడియా నెట్‌వర్క్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఇందుకోసం ఆయన కేంద్ర ఆర్థిక సంఘాన్ని రహస్యంగా సంప్రదించారని, అయితే దాని అధిపతి వైవీ రెడ్డి వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారని అల్‌జజీరా తెలిపింది. 'ఆర్థిక సంఘం దృఢ వైఖరి అవలంబించడంతో మోడీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

కేంద్ర పన్నుల్లో అధిక వాటా పొందాలన్న ప్రయత్నం బెడిసికొట్టడంతో బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపును కుదించింది' అని వివరించింది. నిటి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం గత సంవత్సరం జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. కేంద్ర బడ్జెట్‌లో అనేక పొరలు ఉంటాయని, అవి వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. చర్చా గోష్టికి సంబంధించిన వీడియో యూట్యూబ్‌లో కూడా అందుబాటులోకి వచ్చింది. అయితే అల్ జజీరా ప్రతినిధులు ఈ విషయంపై ప్రధాని కార్యాలయానికి ఓ ప్రశ్నావళిని పంపడంతో ఆ వీడియోను తొలగించారు. పత్రాలు, బడ్జెట్ పద్దులను పరిశీలించిన పాత్రికేయులు మోడీ ప్రయత్నాలను స్వతంత్రంగా ధృవీకరించారు. పన్నుల్లో రాష్ట్రాల వాటాను 32శాతం నుంచి 42శాతానికి పెంచాలని సూచిస్తూ ఆర్థిక సంఘం 2014 డిసెంబర్‌లో నివేదికను సమర్పించింది. అయితే మోడీ, ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్నుల్లో రాష్ట్రాల వాటాను 33శాతానికి పరిమితం చేయాలని భావించాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఈ విషయంలో ప్రభుత్వానికి రెండు ప్రత్యామ్నాయాలు ఉంటాయి. ఆర్థిక సంఘం సిఫార్సులను ఆమోదించడం లేదా వాటిని తిరస్కరించి కొత్తగా ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం. అంతే తప్ప వాటిపై వాదించడం, చర్చించడం లేదా సంప్రదింపులు జరపడం చేయకూడదు.

అయితే ప్రధాని మోడీ ఆర్థిక సంఘం చైర్మన్ వైవీ రెడ్డిని రహస్యంగా సంప్రదించారు. అంతకుముందు ఆయన రిజర్వ్‌బ్యాంక్ గవర్నరుగా పనిచేసిన విషయం తెలిసిందే. ఆర్థిక సంఘాన్ని సంప్రదించడం రాజ్యాంగ బద్ధతను ఉల్లంఘించడమే అవుతుంది. ఒకవేళ ఆ విషయంలో ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఆర్థిక సంఘంపై నిందలు మోపి, రాష్ట్రాల వాటాను తగ్గించేది. త్రైపాక్షిక చర్చల్లో ప్రధాని, వైవీ రెడ్డి, తాను పాల్గొన్నామని సుబ్రమణ్యం చెప్పారు. అందులో ఆర్థిక మంత్రి కానీ, ఆ శాఖ అధికారులు కానీ భాగస్వాములు కాలేదని అన్నారు. రెండు గంటల పాటు సంప్రదింపులు జరిగాయని, కానీ ప్రధాని సూచనకు ఆర్థిక సంఘం చైర్మన్ అంగీకరించలేదని తెలిపారు. 'బ్రదర్...ఆయనకు వేరే మార్గం లేదని మీ బాస్ (ప్రధాని)కి చెప్పండి' అని రెడ్డి తనతో అన్నారని చెప్పారు.తెరచాటు చర్చలు విఫలమైనప్పటికీ పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గించేందుకు ప్రయత్నించిన విషయాన్ని పార్లమెంటుకు తెలియజేయకుండా ప్రధాని దాచిపెట్టారు. 2015 ఫిబ్రవరి 27న ప్రధాని పార్లమెంటులో ఏం చెప్పారంటే...దేశాన్ని బలోపేతం చేయాలంటే రాష్ట్రాలను బలోపేతం చేయాలి. ఆర్థిక సంఘం సభ్యుల మధ్య వివాదం ఉంది. మేము దాన్ని అవకాశంగా తీసుకొని ఉండవచ్చు. కానీ ఆ పని చేయలేదు. రాష్ట్రాలు సుసంపన్నం, బలోపేతం కావాలన్నదే మా ఉద్దేశం. మేము వారికి 42శాతం అధికారాన్ని ఇచ్చాం...ఇవీ ప్రధాని చెప్పిన మాటలు.



ఇది రాజకీయ భేటీ కాదు

- శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్
- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, స్వామిగౌడ్‌ను కలిసిన మంత్రి పొన్నం

నవతెలంగాణ- రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాసంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొదట ఉదయం కిస్మత్పూర్‌లోని శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్ ఇంటికి వెళ్లిన మంత్రి పొన్నం అక్కడ అల్పాహారం తిన్నాక.. స్వామిగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఇంటికి చేరుకున్నారు. మంత్రికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ భేటీ అనంతరం స్వామిగౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ భేటీలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని చెప్పారు. కేవలం గౌడ ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో చేయాల్సిన పలు కార్యక్రమాల గురించి చర్చించామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో గౌడ సంఘం వసతి గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించామని తెలిపారు.

త్వరలో శ్రీశైలం, వేములవాడ, భద్రాచలంలో వసతి గృహ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈనెల 23న మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్‌లో గౌడ సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ సమావేశం ఉంటుందన్నారు.



ఉగ్రవాది బిన్‌లాడెన్ పట్ల ఎవరూ సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. కానీ అతన్ని పెంచి పోషించి అనేక దేశాల మీదకు ఉసిగొల్పిన అమెరికాకే ఏకుమేకుగా మారటంతో 2011 మే రెండవ తేదీన పాకిస్థాన్‌లోని అబొత్తాబాద్‌లో నాటి పాక్ ప్రభుత్వానికి ఏమాత్రం తెలుపకుండా మట్టుపెట్టిన సంగతి తెలిసిందే. అలాంటిది ఇప్పుడు సార్వభౌమత్వం గురించి ఇతరులకు సుభాషితాలు చెప్పటానికి దానికి ఉన్న నైతిక హక్కేమిటన్నది ప్రశ్న.

సంపాదకీయం

ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు!

ఉగ్రవాదాన్ని అణిచేపేరుతో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఎటుదారి తీస్తాయో అన్న ఆందోళన ప్రపంచ ప్రత్యేకించి మధ్య ప్రాచ్య, పశ్చిమాసియా దేశాల్లో తలెత్తుతోంది. ఎమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదార్లపై ఉగ్రవాదముద్రను తొలగించిన అమెరికా పునరుద్దరించటమేగాక అణచివేసేందుకు దాడులు కొనసాగిస్తామని ప్రకటించింది. ఇరాక్, సిరియాల్లో అమెరికా, ఇతర పశ్చిమదేశాల మద్దతుతో తమకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న తీవ్రవాద సంస్థలు, ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మొసాద్ కార్యాలయంపై దాడి చేసిన ఇరాన్ పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్ ప్రాంతంలో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం నాడు క్షిపణి, డ్రోన్ల దాడులు చేసింది. దానికి ప్రతిగా గురువారం ఉదయం ఇరాన్‌లోని తమ వ్యతిరేక ఉగ్రవాదులపై ఆపరేషన్ మార్గ్ బార్ సర్మాచార్ పేరుతో దాడులు చేసి అనేక మందిని హతమార్చినట్లు పాకిస్థాన్ ప్రకటించింది.ప్రపంచ ఆర్థికవేదిక సమావేశాలకు వెళ్లిన పాక్ తాత్కాలిక ప్రధాని అన్వరుల్ హక్, విదేశాంగ మంత్రి జలీల్ అబ్బాస్ జలీల్ తమ పర్యటనను అర్థంతరంగా ముగించుకొని ఇస్లామాబాద్ తిరిగి వచ్చారు. తమ గగనతలాన్ని అతిక్రమించి భూ భాగం మీద దాడి చేసినందుకు నిరసనగా టెహరాన్‌లోని తమ రాయబారిని వెనక్కు పిల వటంతో పాటు ఇరాన్ రాయబారిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.

గురువారం తెల్లవారుజామున ప్రతిదాడులు చేసింది. ఇరు దేశాలూ సంప్ర దించుకొనేందుకు అనేక మార్గాలుండగా దానికి భిన్నంగా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి ఇరాన్ దాడులకు పాల్పడిందని పాకిస్థాన్ ఆరోపించింది. ఇరాన్-పాకిస్థాన్- ఆఫ్ఘనిస్తాన్ మూడూ కలిసే ప్రాంతంలో బెలూచీ, పుష్తు భాష మాట్లాడే జనాభా ఉన్నారు. మూడు దేశాల్లోనూ ఆ ప్రాంతాలు ఉన్నాయి. పాకిస్థాన్ నుంచి బెలూచిస్తాన్ వేర్పాటును కోరుతున్న రెండు సంస్థలు ఇరాన్ కేంద్రంగా సరిహద్దు ప్రాంతాల్లో పని చేస్తున్నాయి. అదే విధంగా ఇరాన్‌లోని బెలూచిస్తాన్ ప్రాంతంలో కూడా ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఇటు పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్నాయి.రెండు దేశాల మధ్య తొమ్మిది వందల కిలోమీటర్ల సరిహద్దు ఉంది. గతంలో అనేక సందర్భాలలో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి, చిన్నా పెద్ద ఉదంతాలు కూడా జరిగాయి.ఇరాన్‌లో విద్రోహచర్యలు సాగించేందుకు అమెరికా సాయం పొందుతున్న శక్తులు పని చేస్తున్న సంగతి, దానికి పాకిస్థాన్ ఆశ్రయంగా మారిన అంశం బహిరంగ రహస్యమే. దానికి పోటీగా ఇరాన్ బెలూచీ వేర్పాటు వాదులకు మద్దతు ఇస్తూ దెబ్బకు దెబ్బతీస్తున్నది.

ఇటీవల పాకిస్థాన్‌లోని జైయిష్ అల్ అదిల్ అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వారు ఇరాన్‌లోని సిస్టాన్-బెలూచిస్తాన్ ప్రాంతంలోని రాస్క్ పట్టణ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి పదకొండు మంది భద్రతా సిబ్బందిని బలిగొన్నారు. అంతకు ముందు జనవరిలో పాకిస్థాన్‌లో ఇరాన్ ఉగ్రవాదులు దాడిలో ముగ్గురు మరణించారు. ఇంతకు మించి పెద్ద ఉదంతాలు ఇటీవలి కాలంలో జరగలేదు. దవోస్‌లో రెండు దేశాల విదేశాంగ మంత్రులు మాట్లాడుకోవటం, హోర్ముజ్ జలసంధిలో ఇరాన్-పాకిస్థాన్ నౌకాదళ సంయుక్త విన్యాసం జరిపిన మరుసటి రోజే ఇరాన్ దాడికి పూనుకోవటాన్ని పాకిస్థాన్ ఊహించని కారణంగానే రాయబారుల బహిష్కరణ వంటి తీవ్ర చర్యలకు పూనుకుంది. ఇద్దరు విదేశాంగ మంత్రులూ ఇతర అంశాలతో పాటు ఉగ్రవాదనిరోధం గురించి మాట్లాడుకున్నట్లు కూడా ఇరాన్ మీడియా పేర్కొన్నది. ఇంతలోనే ఈ పరిణామాల వెనుక బలమైన కారణం ఏమిటన్నది వెంటనే అంతుబట్టటం లేదు. ఇది రెండు దేశాల వ్యవహారమంటూ వ్యాఖ్యానించిన మన దేశం ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించదని, ఆత్మరక్షణ కోసం దేశాలు తీసుకొనే చర్యలను అర్థం చేసుకోగలమని పేర్కొన్నది.రెండు దేశాలు సంయమనం పాటించాలని, ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాలను కాపాడాలని చైనా హితవు చెప్పింది. ఇరాన్ చర్యను అమెరికా తీవ్రంగా ఖండించింది. గత కొద్దిరోజులూ ఇరుగుపొరుగు దేశాల సార్వభౌమత్వాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తున్నదని ఆరోపించింది.

ఉగ్రవాది బిన్‌లాడెన్ పట్ల ఎవరూ సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. కానీ అతన్ని పెంచి పోషించి అనేక దేశాల మీదకు ఉసిగొల్పిన అమెరికాకే ఏకుమేకుగా మారటంతో 2011 మే రెండవ తేదీన పాకిస్థాన్‌లోని అబొత్తాబాద్‌లో నాటి పాక్ ప్రభుత్వానికి ఏమాత్రం తెలుపకుండా మట్టుపెట్టిన సంగతి తెలిసిందే. అలాంటిది ఇప్పుడు సార్వభౌమత్వం గురించి ఇతరులకు సుభాషితాలు చెప్పటానికి దానికి ఉన్న నైతిక హక్కేమిటన్నది ప్రశ్న. రెండు దేశాలూ వివాదాన్ని ముదరకుండా చూసుకోవటం వాటితో పాటు అందరికీ మంచిది.

సామ్రాజ్యవాదం - లెనినిజం ప్రాధాన్యత

లెనిన్ సామ్రాజ్యవాదంపై రూపొందించిన సిద్ధాంత ప్రాధాన్యత ఏమిటి? అది విప్లవం గురించిన భావననే విప్లవీకరించింది. అదే దాని ప్రాధాన్యత. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో విప్లవాలు సంభవించే మునుపే వలస పాలనలో మగ్గిన దేశాలలో విప్లవాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయన్న విషయాన్ని అప్పటికే మార్క్స్, ఎంగెల్స్ గుర్తించారు. ఐతే అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో విప్లవాలు, వలస దేశాలలో విప్లవాలు వేటికవే సంభవిస్తాయని అప్పటివరకూ భావించారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో సోషలిస్టు విప్లవాలు సంభవించే క్రమానికి, ఇంకా అభివృద్ధి చెందకుండా వెనకబడివున్న దేశాలలో విప్లవాలకు మధ్యగల సంబంధం విషయంలో ఇంకా స్పష్టత లేదు. సామ్రాజ్యవాదం గురించి రూపొం దించిన సిద్ధాంతం ఆ రెండు తరగతుల విప్లవాలను జత పరిచింది. అంతేకాదు, మానవాళి సోషలిజం వైపు సాగించే ప్రస్థాన క్రమంలో వెనుకబడిన దేశాలలోని విప్లవాలను అంతర్భాగంగా చేసింది.

అంటే లెనినిజం విప్లవ క్రమాన్ని ఒకే ఒక సమగ్రమైన సంపూర్ణ క్రమంగా పరిగణించింది. ప్రపంచం మొత్తం మీద జరిగే ఒక విప్లవ క్రమంగా దానిని చూసింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనంలో ఉంచుకున్న ఒక ఇనుప గొలుసుగా చూసి, ఆ గొలుసులో లింకు ఎక్కడ అత్యంత బలహీనంగా ఉంటుందో అక్కడ విప్లవ క్రమం మొదలౌ తుందని, ఆ తర్వాత యావత్తు పెట్టుబడిదారీ వ్యవస్థనూ విప్లవం కూల్చివేస్తుందని భావించింది. అప్పటికే పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక దశకు చేరుకుందని, ఇక అక్కడి నుంచి అది కొనసాగాలంటే మానవాళిని మొత్తంగా వినాశకరమైన యుద్ధాల్లో ముంచెత్తు తుందని చెప్పింది. పెట్టుబడిదారీ వ్యవస్థ మొత్తం ప్రపంచాన్ని అంతటినీ తన ప్రభావంలోకి తెచ్చుకున్నదని, మరింత విస్తరించ డానికి ఎక్కడా ఖాళీ ప్రదేశాన్ని మిగల్చలేదని, ఆయా సంపన్న పెట్టుబడిదారీ దేశాలు మొత్తం ప్రపంచాన్ని తమ తమ ఆధిపత్య ప్రాంతాలుగా పంచుకున్నాయని చెప్పింది. అందుచేత మళ్లీ ప్రపంచాన్ని పునర్విభజించాలంటే ఆయా సామ్రాజ్యవాద దేశాలు తమలో తాము కలహించుకుని యుద్ధాలకు దిగినప్పుడే ఆ పునర్విభజన సాధ్యపడుతుందని చెప్పింది. లెనిన్ చెప్పినట్టుగానే మొదటి ప్రపంచ యుద్ధం ఆ విధంగానే జరిగింది.

> లెనిన్ సిద్ధాంతం ఇక్కడే కొత్త పుంతలు తొక్కింది. పెట్టుబడిదారీ వ్యవస్థకు చారిత్రకంగా కాలం చెల్లడం, దానిని కూలదోయడానికి పరిస్థితి పరిపక్వం కావడం అనేది ఆర్థిక సంక్షోభం రూపంలో మాత్రమే వ్యక్తం అయ్యేది కాదని లెనిన్ స్పష్టం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ మానవాళిని వినాశకరమైన యుద్ధాలలోకి దించే దశకు చేరిందని, ఆ యుద్ధాల్లో ఒక దేశంలోని కార్మికవర్గం మరో దేశంలోని కార్మికవర్గంతో ముఖాముఖి తలపడే స్థితికి నెట్టబడ్డారని చూపించాడు. అటువంటి పరిస్థితిలో సామ్రాజ్యవాదులు తమ తమ ప్రయోజనాల కోసం సాగిస్తున్న యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని, మరో దేశపు కార్మికుల మీదకు తమ తుపాకులను ఎక్కుపెట్టే బదులు, అవే తుపాకులను తమ తమ దేశాల్లోని పెట్టుబడిదారుల పైకే ఎక్కుపెట్టాలని పిలుపునిచ్చాడు.

సామ్రాజ్యవాదం గురించి లెనిన్ చేసిన సిద్ధాంత సూత్రీకరణలు మార్క్సిజాన్ని ఐదు విధాలుగా ప్రధానంగా విస్తరించాయి. **మొదటిది :** పెట్టుబడిదారీ వ్యవస్థకు ఆవలగా వెనుకబడివున్న దేశాలను (వాటికి అసలు చరిత్ర అంటూ ఏదీ లేనే లేదని హెగెల్ వాటిని పక్కన పెట్టేశాడు) ప్రపంచ విప్లవ పరిధిలోకి తీసుకువచ్చాయి. నిజానికి రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగిన అనంతరం తక్కిన యూరప్ ఖండంలో విప్లవాలు సంభవించే ఆశలు సన్నగిల్లిపోయి, వెనుకబడిన దేశాలు ప్రపంచ విప్లవ పరిణామ క్రమంలో కేంద్ర స్థానానికి వచ్చాయి. తన చివరి రచనలలో లెనిన్ రష్యా విప్లవం తర్వాత మళ్లీ చైనాలో, ఇండియాలో విప్లవాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని రాశాడు. అంతేకాదు, రష్యా, ఇండియా, చైనా కలిపితే ప్రపంచంలోని మానవాళిలో సగం మంది ఆ మూడింట్లోనే ఉన్నారని, ఈ మూడు దేశాల్లో విప్లవాలు గనుక జయప్రదం అయితే ప్రపంచం మొత్తం మీద బలాబలాలు సోషలిజానికి అనుకూలంగా మారిపోతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. లెనిన్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పడడానికి తోడ్పడ్డాడు. ఆ సంస్థ సమావేశాల్లో అంతకు మునుపు ప్రపంచం ఎన్నడూ చూడని రీతిలో ఇండియా, చైనా, మెక్సికో, ఇండో-చైనా దేశాల ప్రతినిధులు అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా వంటి దేశాల ప్రతినిధులతో చేయి చేయి కలిపి వ్యవహరించారు.


- ప్రభాత్ పట్నాయక్

రెండవది : అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గ విప్లవం సాధించేందుకు తోడ్పడే సిద్ధాంతంగా ఉన్న మార్క్సిజాన్ని ప్రపంచ విప్లవ సిద్ధాంతంగా పెంపొందించాడు. ఐతే, మార్క్సిజానికి ఉన్న విస్తృత పరిధిని పూర్తిగా గ్రహించగలగాలంటే, సామ్రాజ్యవాదం ప్రపంచం మొత్తం మీద పెట్టుబడి ద్వారా తన ఆధిపత్యాన్ని సాగిస్తున్న తీరును ఆకళింపు చేసుకోవాలి. అందుకు యూరప్ ఖండం మినహా తక్కిన ప్రపంచంలోని సమాజాల చరిత్రను మార్క్సిస్టు సిద్ధాంత ప్రాతిపదికన విశ్లేషించవలసిన కర్తవ్యం ఇంకా మిగిలే వుంది. మూడవ ప్రపంచ దేశాల్లోకి మార్క్సిజం విస్తరించి పెంపొందుతున్న క్రమం అటువంటి విశ్లేషణలకు ప్రాతిపదికగా ఉంటుంది. కొన్ని పొరపాట్లు చేసినప్పటికీ, కొమింటర్న్ ఈ ప్రక్రియకు ఇచ్చిన ప్రేరణ ముఖ్యమైనది. లెనిన్ సిద్ధాంతం మార్క్సిజానికి ఆ విధంగా అంతకు ముందు లేని చేతనత్వాన్ని కల్పించింది.

నిజానికి లెనిన్ కన్నా ముందే రోజా లక్సెంబర్గ్ ఒక ప్రశంసనీయమైన రీతిలో సామ్రాజ్యవాదం గురించి లోతైన విశ్లేషణ చేసింది. వెనుకబడిన దేశాల మార్కెట్‌లోకి పెట్టుబడిదారీ విధానం చొరబడడం ఎందుకు అనివార్యంగా జరుగుతుందో ఆ విశ్లేషణలో ఆమె వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వెలుపల ఉన్న సమాజం కుప్పకూలిన వ్యవస్థగా మిగిలిపోలేదు. అది పెట్టుబడిదారీ సమాజంలో అంతర్భాగం అయింది. రోజా లక్సెం బర్గ్ చేసిన ఈ విశ్లేషణ ప్రధానంగా యూరోపియన్ శ్రామిక విప్లవానికి పరిమితమైంది. సంపన్న పెట్టుబడి దారీ దేశాలు యావత్తు ప్రపంచాన్నీ శాశ్వతంగా రెండు భాగాలుగా (వెనుకబడిన, అభివృద్ధి చెందిన) విభజిస్తా యన్న విశ్లేషణ అందులో లేదు. లెనిన్ సామ్రాజ్యవాదం సిద్ధాంతం మాత్రం ప్రపంచం ఆ విధంగా శాశ్వతంగా విభజించబడుతుందని చెప్పగలిగింది. అదే లెనినిజం గొప్పదనం.

మూడవది : "చారిత్రకంగా పెట్టుబడిదారీ విధానానికి కాలం చెల్లింది" అన్న భావనకు ఒక పూర్తి కొత్త వ్యాఖ్యానాన్ని లెనిన్ సిద్ధాంతం అందించింది. అంతవరకూ ఉండిన భావన మార్క్స్ తన "అర్థశాస్త్ర విమర్శకు చేర్పు" అన్న గ్రంథానికి రాసిన ముందుమాటలో ప్రస్తావించిన వ్యాఖ్యానం మీద ఆధారపడి ఏర్పరచుకున్నది. దాని ప్రకారం, ఒకానొక వ్యవస్థలోని ఉత్పత్తి సంబంధాలు చారిత్రికంగా కాలం చెల్లిపోయి, వాటి పరిధికి లోబడి ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఇంకెంత మాత్రమూ ముందుకు సాగని పరిస్థితి ఏర్పడుతుంది. అట్టి పరిస్థితి సమాజంలో సంక్షోభం రూపంలో వ్యక్తమౌతుంది. అటువంటి సంక్షోభం (యూరప్‌లో) కనిపించక పోవడంతో బెర్న్‌స్టీన్ మార్క్సిజాన్నే సవరించాలని డిమాండ్ చేశాడు. పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసే లక్ష్యం బదులు ఆ విధానాన్ని సంస్కరించాలని, అందు కోసం కార్మికవర్గం ఒక నిర్ణయాత్మక పాత్ర పోషించాలని అతను ప్రతిపాదించాడు. బెర్న్‌స్టీన్‌ను వ్యతిరేకిస్తూ విప్లవ సాంప్రదాయానికి కట్టుబడిన వారు మాత్రం పెట్టుబడిదారీ వ్యవస్థను ముంచెత్తే సంక్షోభం అప్పటికి ఇంకా రాకపోయినా, అటువంటిది రావడం అనివార్యం అని రుజువు చేయడానికి పూనుకున్నారు.

లెనిన్ సిద్ధాంతం ఇక్కడే కొత్త పుంతలు తొక్కింది. పెట్టుబడిదారీ వ్యవస్థకు చారిత్రకంగా కాలం చెల్లడం, దానిని కూలదోయడానికి పరిస్థితి పరిపక్వం కావడం అనేది ఆర్థిక సంక్షోభం రూపంలో మాత్రమే వ్యక్తం అయ్యేది కాదని లెనిన్ స్పష్టం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ మానవాళిని వినాశకరమైన యుద్ధాలలోకి దించే దశకు చేరిందని, ఆ యుద్ధాల్లో ఒక దేశంలోని కార్మికవర్గం మరో దేశంలోని కార్మికవర్గంతో ముఖాముఖి తలపడే స్థితికి నెట్టబడ్డారని చూపించాడు. అటువంటి పరిస్థితిలో సామ్రాజ్యవాదులు తమ తమ ప్రయోజనాల కోసం సాగిస్తున్న యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని, మరో దేశపు కార్మికుల మీదకు తమ తుపాకులను ఎక్కుపెట్టే బదులు, అవే తుపాకులను తమ తమ దేశా ల్లోని పెట్టుబడిదారుల పైకి ఎక్కుపెట్టాలని పిలుపునిచ్చాడు.

నాలుగవది : ఇప్పుడు విప్లవాలు ఎక్కడ సాగినా, సోషలిజమే వాటన్నింటి లక్ష్యం. ఒకప్పుడు పెట్టుబడిదారీ వర్గం చారిత్రకంగా ప్రజాతంత్ర విప్లవాలకు వైతాళికులుగా పాత్ర పోషించారు. ఆ తర్వాత కాలంలో, పెట్టుబడిదారీ విధానం ఆలస్యంగా ప్రవేశించిన దేశాల్లో మాత్రం పెట్టుబడిదారీ వర్గం ఆ విధమైన పాత్రను పోషించడం లేదు. ఈ విషయాన్ని లెనిన్ "సోషల్ డెమోక్రసీలో రెండు ఎత్తుగడలు" అన్న గ్రంథంలో చర్చించాడు. ఇటువంటి సమాజాల్లో ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేసే కర్తవ్యం కార్మికవర్గం మీదే ఉంది. అందు కోసం కార్మికవర్గం రైతాంగంతో కూటమి కట్టాలి. ప్రజాతంత్ర విప్లవ కర్తవ్యాలను పూర్తి చేయాలి. అంతటితో ఆగిపోకుండా సోషలిజాన్ని నిర్మించే వైపుగా ముందుకు సాగిపోవాలి. ఒక వెనుకబడిన సమాజంలో తొలుత సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన విప్లవం, కార్మిక-కర్షక విశాల ఐక్యత ప్రాతిపదికన ఏర్పడిన సంఘటన నాయకత్వంలో, అక్కడితో ఆగిపోకుండా సోషలిజాన్ని సాధించే దిశగా ముందుకు సాగిపోవడం అనేది ఇప్పుడు సాధారణ సూత్రం అయిపోయింది. సోషలిజాన్ని నిర్మించడం అనేది కేవలం అభివృద్ధి చెంది న దేశాలలోని కార్మిక వర్గానికి మాత్రమే సంబంధించిన కర్తవ్యం కాదు. మొత్తం అన్ని సమాజాల్లోనూ దశలవారీగా సాధించవలసిన ఎజెండాగా అది ఇప్పుడు ఉంది.

ఆఖరిది : ఇక్కడ ఒక మౌలికమైన ప్రశ్న తలెత్తింది. యూరోపియన్ కార్మికవర్గ ఉద్యమంలో సంస్కరణవాదం ఎందుకు తలెత్తింది? రెండవ ఇంటర్నేషనల్‌లోని అనేకమంది నాయకులు అవకాశవాద వైఖరిని గాని, 'సంకుచిత దేశభక్తి' వైఖరిని గాని మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఎందుకు అనుసరించారు? ఈ ప్రశ్నకు లెనిన్ సమాధానం అందించాడు. ఎంగెల్స్ అంతకు ముందే కార్మికోద్యమంలో ఒక "ఉన్నత తరగతి" తలెత్తుతున్న వైనాన్ని గురించి ప్రస్తావించి వున్నాడు. దానిని ఆధారం చేసుకుని లెనిన్ సామ్రాజ్యవాదులు తాము కొల్లగొట్టే సూపర్ లాభాలలోంచి ఒక చిన్న భాగాన్ని లంచంగా ఇచ్చి కార్మికోద్యమంలో కొందరిని ఏ విధంగా ప్రభావితం చేస్తారో, ఏ విధంగా కార్మికవర్గంలో "ఉన్నత తరగతి" ఏర్పడుతుందో వివరించాడు.

సామ్రాజ్యవాదంపై లెనిన్ రూపొందించిన సిద్ధాంతం ఒక మహత్తర సైద్ధాంతిక విజయం. "మార్క్సిజం అజేయం. ఎందుకంటే అది సత్యం" అని లెనిన్ ఒకసారి ప్రకటించాడు. లెనినిజాన్ని గురించి కూడా అదే విధంగా మనం చెప్పవచ్చు. నూతన పరిస్థితుల్లో ముందుకొచ్చిన అనేక కొత్త సవాళ్ళకు అది కళ్ళు చెదిరే రీతిలో సమాధానాలు చెప్పగలిగింది. లెనిన్ చేసిన వాదనలలోని వివరాలతో ఎక్కడైనా, ఎవరైనా విభేదించవచ్చు. కాని మొత్తంగా లెనినిజం చేసిన దిశానిర్దేశం మాత్రం పూర్తిగా సరైనది. 1914-1939 మధ్య కాలంలో ప్రపంచంలో జరిగిన పరిణామాలను ముందుగానే సరిగ్గా అంచనా వేయగలిగిన శక్తిని బట్టి లెనినిజం ఎంత సత్యమో చెప్పవచ్చు.


సామ్రాజ్యవాదం గురించి లెనిన్ చెప్పినప్పటి నుంచి ప్రపంచం చాలా ముందుకు పోయింది. చాలా మార్పులు వచ్చాయి. లెనిన్ కాలంలో పెట్టుబడి కేంద్రీ కరణ గురించి చెప్పినదాని కన్నా ఇంకా చాలా ముందుకుపోయింది. ఆ యా దేశాల ప్రాతిపదికన పోగుబడిన ద్రవ్య పెట్టుబడిస్థానంలో అంతర్జాతీయ ద్రవ్య పెట్టు బడి వచ్చింది. దాని పర్యవసానంగా సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యాలు "మౌనంగా" కొనసాగుతున్నాయి. ప్రపంచం మీద పెట్టుబడి ఆధిపత్యం ముక్కలు ముక్కలుగా చెదిరిపోవడాన్ని అంతర్జాతీయ ద్రవ్య పెట్టు బడి ఆమోదించదు కనుకనే ఈ విధంగా జరుగుతోంది. తన కదలికలకు ఎటువంటి అవరోధాలూ లేకుండా ఉండాలంటే మొత్తం ప్రపంచం అంతా ఒకే ఒక శక్తి ఆధిపత్యంలో ఉండాలన్నది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఉద్దేశ్యం. అందుచేత ఆయా సామ్రాజ్యవాద దేశాలమధ్య శత్రుత్వం పెరిగి అది యుద్ధాలకు దారితీయడం అనేది ఇక జరిగేది కాదు.

ఐతే, దీనిని బట్టి ప్రపంచం అంతటా శాంతి వెల్లి విరుస్తుందని అనుకోరాదు. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, ఆర్థిక స్వయం పోషకత్వం కోసం (ఆహార స్వయం పోషకత్వంతో సహా) మూడవ ప్రపంచ దేశాల్లో సాగే 'జాతీయ' ప్రయత్నాలపై అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నిరంతరాయంగా దాడులు చేస్తూనే వుంది. ఆ క్రమంలో అనేక స్థానిక ఘర్షణలు జరుగుతున్నాయి. సామ్రాజ్య వాదుల సమైక్యశక్తి ఆయా దేశాలకు వ్యతిరేకంగా మోహరించబడుతోంది. అదే సమయంలో మూడవ ప్రపంచ దేశాల్లో శ్రామికవర్గ ప్రజల మీద సాగుతున్న దోపిడీ రాను రాను మరింత తీవ్రమౌతోంది. ఆయా దేశాల్లోని కార్పొరేట్-ఫైనాన్స్ పెట్టుబడి కూటమి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో అంతకంతకూ మమేకం అయిపోతోంది. దీని ఫలితంగా మూడవ ప్రపంచ దేశాల్లో అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కనీసం పౌష్టికాహారం కూడా పొందలేని పరిస్థితుల్లోకి అత్యధికశాతం జనాభా నెట్టబడుతున్నారు. మరోపక్క సంపన్న దేశాలలోని పెట్టుబడి చౌకగా శ్రమశక్తి లభించే మూడవ ప్రపంచ దేశాలలోకి తరలిరావడానికి సానుకూలంగా ఉండడంతో ఆయా సంపన్న దేశాలలోని కార్మికోద్యమాలు బలహీనపడుతున్నాయి. దాంతో ఆ సంపన్న దేశాలలో కూడా అసమానతలు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి చెలాయిస్తున్న ఆధిపత్యం ఈ విధంగా ప్రపంచవ్యాప్తంగా శ్రామికవర్గపు స్థితిగతులను తీవ్రంగా దిగజారుస్తోంది.

ఈ పరిస్థితి అధికోత్పత్తి సంక్షోభానికి దారితీసింది (కొనుగోలు శక్తి తగ్గిపోయినందువలన ఉత్పత్తి అయిన సరుకులు చెల్లుబాటు కాకుండా పోయే పరిస్థితి). ప్రస్తుత నయా ఉదారవాద విధానాల చట్రం లోపలే ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యం. ఈ సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా ఫాసిస్టు, నయా ఫాసిస్టు శక్తుల విజృంభణకు అవకాశం ఇచ్చింది. ఆయా దేశాల కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారులు తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కోసం ఈ ఫాసిస్టు శక్తులతో జత కడుతున్నాయి. ప్రజాతంత్ర హక్కుల కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పౌరహక్కుల కోసం జరిగే పోరాటాల ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ పోరాటాలు సోషలిజం కోసం జరిగే పోరాటంతో ముడిపడి వున్నాయి. ప్రపంచ విప్లవాన్ని సాధించడం కోసం లెనినిజం చూపిన మార్గం నేటికీ వర్తిస్తుంది. ఐతే కాలంతోబాటు విప్లవం యొక్క ప్రధాన కేంద్రీకరణ మారుతోంది.

(స్వేచ్ఛానుసరణ)

యూరోపియన్ కార్మికవర్గ ఉద్యమంలో సంస్కరణవాదం ఎందుకు తలెత్తింది? రెండవ ఇంటర్నేషనల్‌లోని అనేకమంది నాయకులు అవకాశవాద వైఖరిని గాని, 'సంకుచిత దేశభక్తి' వైఖరిని గాని మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఎందుకు అనుసరించారు? ఈ ప్రశ్నకు లెనిన్ సమాధానం అందించాడు. ఎంగెల్స్ అంతకు ముందే కార్మికోద్యమంలో ఒక "ఉన్నత తరగతి" తలెత్తుతున్న వైనాన్ని గురించి ప్రస్తావించి వున్నాడు. దానిని ఆధారం చేసుకుని లెనిన్ సామ్రాజ్యవాదులు తాము కొల్లగొట్టే సూపర్ లాభాలలోంచి ఒక చిన్న భాగాన్ని లంచంగా ఇచ్చి కార్మికోద్యమంలో కొందరిని ఏ విధంగా ప్రభావితం చేస్తారో, ఏ విధంగా కార్మికవర్గంలో "ఉన్నత తరగతి" ఏర్పడుతుందో వివరించాడు.



దేవుడికి ప్రాణప్రతిష్ట-దేశానికే అప్రతిష్ట


డాక్టర్ దేవరాజు మహారాజు

'సర్వం సృష్టించిన దేవుడికి ఎవడో ప్రాణప్రతిష్ట చేయడమేంటో? పిచ్చిగానీ-సర్వశక్తి సంపన్నుడైన దేవుడు తనకు తానే అందులో ప్రవేశించాలి కదా? ఒక తుచ్ఛ మానవ మాత్రుడు ప్రాణప్రతిష్ట చేయడమేమిటీ?' -అని సామా న్యులు ఆలోచనలో పడుతుంటారు. "మతతత్వాన్ని మట్టుబెట్టే పని ముస్లింలు, సిక్కులు, హిందువులు, క్రైస్తవుల వంటి వారందరిదీ- ఒకరకంగా భారతీయులందరిదీ. దీని కోసం అన్ని మతాల వారు వారి మత తత్వ దృక్పథాన్ని అధిగమించి, నిజమైన సమైక్య జాతీయవాద మనస్తత్వాన్ని అలవరుచుకోవాలి!"- అని పిలుపునిచ్చిన సుభాస్‌చంద్రబోస్ మాటలు ఈ దేశ ప్రజల మెదళ్లలో తాజాగా కదలాడుతూనే ఉన్నాయి.

పూల్వామా, బాలాకోట్‌లు గత ఎన్నికలకు ఉపయోగపడ్డట్టు, అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం రాబోయే ఎన్నికలకు ఉపయోగపడాలన్నది అధికారంలో ఉన్న బీజేపీ పాలకుల ఉద్దేశం. మత రాజకీయాలు చేస్తున్న నేటి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అయోధ్యరాముడికి ప్రాణప్రతిష్ట చేస్తోంది. ఎప్పుడూ లేనివిధంగా ఒక సెక్యులర్ దేశ ప్రధాని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాముడికి ప్రాణప్రతిష్ట చేయడాన్ని ప్రతిపక్ష పార్టీల కూటమి 'ఇండియా' నిరసిస్తోంది. దేశంలోని అన్ని పీఠాల శంకరాచార్యులంతా తమకు పంపిన ఆహ్వానాల్ని తిప్పికొట్టారు. రాముడి స్థాయి తగ్గించి మోడీ తన స్థాయి పెంచుకుంటున్నాడని దూషించారు. అసలు అతనికి ఆ అర్హతే లేదని ఆగ్రహించారు. నిర్మాణదశలో ఉన్న ఆలయంలో రాముడికి ప్రాణప్రతిష్ట చేయడమేమిటని దేశ ప్రజలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. నాలుగు పీఠాల శంకరాచార్యులు హిందూ విరోధులా? ఆహ్వానం తిరస్కరించినా అగ్రనాయకులెవరూ నోరు మెదపడం లేదెందుకూ?- అమిత్ షా ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు ఇల్లిల్లు తిరిగి ఆయోధ్య రామాలయానికి రావాలని ఆహ్వానాలు, అక్షింతలు పంచిపెడుతున్నారు. ఆ ఆహ్వానం మూడు నెలల్లో ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని అందులో ఒక సూచన కూడా ఉంది. ప్రాణ ప్రతిష్టకు ముహూర్తం ఏ పండితుడో నిర్ణయించింది కాదనీ, రాబోయే ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ నాయకులు నిర్ణయించిందేనని- పలువురు ఆధ్యాత్మికవేత్తలు దుయ్యబట్టారు.

ఆలయాలకు రమ్మని ఎవరూ ఎవరినీ ఆహ్వానించరు. అది వ్యక్తిగత విషయం ఎవరికి వారు నిర్ణయించు కోవాల్సింది. దేవుడికీ, భక్తులకు మధ్య కేంద్ర ప్రభుత్వం బ్రోకర్‌పని నెత్తిన వేసుకుందా? అయినా ఒక మతానికి సంబంధించి ఒక రాజకీయ పార్టీ తనకు తానే అన్ని హక్కులూ, అధికారాలు బలవంతంగా లాగేసుకుంటుందా? ఈ గుత్తాధిపత్యం చాలా అసహ్యంగా, ఎబ్బెట్టుగా కూడా ఉంది. అధికార పార్టీకి మీడియా సంస్థలు తమ హద్దులు దాటి మద్దతిస్తున్నాయి. ఉత్తర భారతదేశంలో హిందీ పత్రికలు టెలివిజన్ ఛానళ్లు విపరీత ధోరణిలో పని చేస్తున్నాయి. తమ వ్యాన్‌ల మీద 'మందిర్ వహీ బనాయా హై' - అని పెద్ద అక్షరాలతో రాసుకున్నాయి. కోర్టు ఆర్డరు ఉన్నా లెక్క చేయకుండా మందిరం అక్కడే కట్టారు-అని ధైర్యంగా ప్రచారం చేస్తున్నాయి. మోడీ బొమ్మతో 'వన్ నేషన్ వన్ లీడర్' - అని మరో హిందీ దిన పత్రిక పోస్టర్లు వేసింది. 'రామ్ ఆయెంగే' అని ఒక హిందీ ఛానెల్ ప్రకటిస్తే, 'శ్రీ రామోత్సవ్- పేరుతో ఒక మీడియా సంస్థ వేడుక జరిపింది. దానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి హాజరయ్యాడు. ఈ రకంగా దేశంలో మీడియా ప్రజాస్వామ్య విలువల్ని కాల్చి బుగ్గిచేస్తోంది. ఒక రకంగా దేశంలో పత్రికా రంగపు అధర్మ కాలం నడుస్తోంది.

ఇవన్నీ కాక, ఒకప్పుడు బాబ్రీ మసీదు కూలగొట్టిన కరసేవకుల (నేరగాళ్ల) ఇళ్లు వెతికి వెతికి వారికి పూలదండలు వేసి బహిరంగ స్థలాలలో సన్మానిస్తున్నారు. ఈ పని ఇంకెవరు చేయగలరూ? ఆరెస్సెస్ - బీజేపీ కార్యకర్తలే ! ఇది ఇలాగే కొనసాగితే మనుస్మృతిని భారత రాజ్యాంగం స్థానంలో ప్రతిష్ఠించరనీ- సనాతన ధర్మాన్ని తిరగతోడరనీ నమ్మకమేమిటీ? దేశంలో కమలం ఒక విషపుష్పంగా, విద్వేష పుష్పంగా చరిత్రలో నిలబడుతుంది. అనుమానమే లేదు. ఇప్పుడు బీజేపీ వారు వారి పార్టీ ఫుల్‌ఫాం మార్చుకున్నారు. బి-అంటే బాయిస్ (22) జె- అంటే జనవరి పి-అంటే ప్రాణ-ప్రతిష్ట-అని! ఇదే రామమందిర ఆహ్వానాన్ని తిరస్కరించిన శంకరాచార్యులు 1. నిర్మలా నంద సరస్వతి. 2. భారతీ కృష్ణ. 3. అభిముక్తేశ్వరానంద్. 4. సదానంద్ మహరాజా-నిర్మాణం పూర్తి కాని ఆలయాన్ని ప్రారంభిస్తున్నారంటే- అది ఎన్నికల స్టంటేనన్నది వీరంతా ముక్తకంఠంతో ఘోషించారు. అయినా ఏ దేవుడు ఎవడికి కలలో వచ్చినా తనకు గుడి కట్టమని దేబరిస్తాడెందుకో? ఓ బడి, ఓ ఆసుపత్రి - లేదా ప్రజలకు ఉపయోగపడేది మరేదైనా కట్టించమని అడగడెందుకూ అని మనతోటి సగటు మనుషులకు అనుమానాలు వస్తుంటాయి. ఒక రోమన్ చక్రవర్తి మార్కస్ అరీలియస్ ఆంటోనిసన్ ఇలా అన్నాడు. "కాంతిని ఏది ప్రసరింపజేయలేదో అది తన చీకటిని తనే సృష్టించుకుంటుంది-" ఇది కేంద్ర పాలకులకు సరిపోయే విధంగా లేదూ? ఉదాహరణకు గోవాలోని బీజేపీ సర్కార్ అక్కడి ప్రజలకు గొప్ప చీకటిని ఇలా ప్రసరించింది.- "మంచి పంటల కోసం ప్రతి రోజూ పొలాల్లో వేద మంత్రాలు చదవండి!"-అని న్యూఢిల్లీలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అనే గొప్ప కేంద్ర ప్రభుత్వ సంస్థ పని చేస్తోంది. ఇంకా దాన్నెందుకు ఉంచారూ? మూసెయ్యాలి కదా? "ఇరవై ఒకటవ శతాబ్దపు విద్యావిహీనులు ఎవరంటే చదవడం. రాయడం రాని వారు కాదు- అవి వచ్చినా, లాభం లేని మందమతులు- కాలంతో పాటు కొత్త విషయాలు నేర్చుకోని వారు. పనికిరాని పాత విషయాలు వదిలేయని వారు. కేవలం మూఢత్వంలో బిగుసుకు పోయిన వారు" - అన్నాడు అల్విన్ టోఫ్లర్. అమెరికా రచయిత. ఫ్యూచర్ షాక్, ద థర్డ్ వేవ్, పవర్ షిఫ్ట్ గ్రంథాల రచయిత. టోఫ్లర్ ప్రకారం విద్యా విహీనులకున్న నిర్వచనం మార్చుకోవాల్సి ఉంది.

కరోనా వైరస్‌ను పారదోలడానికి చప్పట్లు చరచాలనీ, గంటెలతో కంచాలు మోగించాలని సూచించిన ఇదే ప్రభుత్వ పెద్దలు తాజాగా ఇప్పుడు జనవరి 22న ప్రతి ఇంటా రామ జ్యోతులు వెలిగించాలని దేశ ప్రజలకు సూచించారు. వాళ్ల మూర్ఖత్వాన్ని దేశ ప్రజలందరికీ పంచి పెట్టాలన్నది వారి ప్రయత్నమన్న మాట! ఇందులో కొత్తవి నేర్చుకున్నదీ పాతవి వదిలేసిందీ ఎక్కడుందీ? ఇటీవల ఒక బీజేపీ పార్లమెంట్ మెంబర్ ఏమన్నారో చూడండి! "క్షత్రియులను క్షత్రియులంటే బాధపడరు. బ్రాహ్మణులను బ్రాహ్మణులంటే బాధపడరు. వైశ్యుల్ని వైశ్యులంటే కలత చెందరు. కానీ శూద్రుల్ని శూద్రులంటే మాత్రం బాధపడతారు. ఎందుకో తెలుసా? వారు అజ్ఞానులు. సమాజ వ్యవస్థ కోసం ప్రాచీన హిందూ గ్రంథాల్లో నాలుగు కులాలనే ఏర్పాటు చేశారు"- ప్రజ్ఞా టాగూర్. మనుషులంతా ఒక్కటి అనే విషయం గ్రహించని వారిని మేం మూర్ఖులు-అని అంటాం. భారతదేశ



స్వాతంత్ర్యంలో పాల్గొనని వారిని దేశ ద్రోహులంటాం-మరి ఆరెస్సెస్, బీజేపీ వర్గాలెందుకు ఉలిక్కి పడతాయి? ప్రాచీన హిందూ గ్రంథాలేమైనా జ్ఞానాన్ని పంచే వైజ్ఞానిక గ్రంథాలా? కాదు గదా? అలా అని మీరనుకుంటే అది మీ ఇష్టం. అందరూ ఒప్పుకోవాలని అనుకోకండి. 21 శతాబ్దంలో బతుకుతూ అన్ని ఆధునిక వసతులు అనుభవిస్తూ ఇంకా వేల ఏళ్ల నాటి మైండ్ సెట్‌తో మాట్లాడుతాం. మేం అలాగే ప్రవర్తిస్తాం - అంటే వీలుకాదు. వారు ఏ హోదాలో ఉన్నా మా లెక్క ప్రకారం మూర్ఖుల కేటగిరిలోకే వస్తారు. పొరపాటున ఎవరైనా వీరి వలలో పడ్డారంటే వారు. వారి ఇంగిత జ్ఞానాన్ని కోల్పోతారు. ఇటీవల వీరు ఆవు పేడ ఇంధనంగా నడిచే బస్సుల గురించి ప్రచారం చేశారు. ఆవు పేడతో నడిచే ఆ బస్సులు, ఒక రూపాయి ఖర్చుతో పదిహేను కిలోమీటర్లు పోగలవన్నది. ఆ ప్రకటన సారాంశం! అందుకే కాబోలు మోడీ భక్తులంతా అన్నాలు మానేసి ఆవు మూత్రం ఆవు పేడల మీద ఆధారపడి శక్తివంతులవుతున్నారూ??

బీజేపీ యం.పి ప్రజ్ఞాటాకూర్ ప్రకటనకు స్పందించి క్షత్రియుడైన పరిశోధకుడు డాక్టర్ సంగ్రాం పాటిల్ ఇలా వివరణ ఇచ్చాడు-క్షత్రియులనబడే వారు హిందువులుకారని వారు శ్రమణులనీ అన్నాడు. వారెప్పుడూ బ్రాహ్మణిజాన్ని నెత్తిన మోయలేదని-అయితే మొఘలుల కాలంలో ముస్లిం రాజులు అందరినీ ఒకేవిధంగా 'హిందువులు"-అని అన్నారని దాన్నే తర్వాత కాలంలో బ్రిటీష్ వారు కొనసాగించారని అన్నాడు. బ్రాహ్మణ వర్గీయులు కూడా పాలకుల మాటను అంగీకరించి తామంతా హిందువులమే అని అనడం ప్రారంభించారట. ఎందుకంటే తమ సంఖ్య పెద్దది. సమాజంలో తాము అధిక సంఖ్యాకులం అని చెప్పుకోవడానికి అలా కలుపుకున్నారట. మళ్లీ అందరికీ సమాన స్థాయి లేకుండా అందులోనే నిచ్చెనమెట్ల వ్యవస్థను సృష్టించి జనాన్ని విభజించారట. అసలైతే అందరూ ఈ దేశ మూలవాసులు. మూలవాసుల్ని బానిసలుగా మార్చింది. ఇరాన్ ప్రాంతం నుండి వలస వచ్చిన ఆర్య బ్రాహ్మణులు. విషయాలు లోతుగా తెలుసుకుంటే కళ్లు తెరుచుకుంటాయి. తామే ఉన్నత వర్గీయులమని శతాబ్దాలుగా ఏ పనీ చేయకుండా పరాన్నజీవులుగా బతుకుతున్నదీ-తమ మనుగడ కోసం మూఢనమ్మకాల్ని వ్యాప్తి చేస్తున్నది. బ్రాహ్మణార్యులే అన్నది స్పష్టం! 12వ శతాబ్దం వరకు అసలు 'హిందూ' అనే శబ్దమే మన పూర్వీకులకు తెలియదు. రాజ్‌పుట్, ఠాకూర్ వంటి నవక్షత్రియ శాఖలు తర్వాత కాలంలో ఏర్పడ్డాయట. ఇప్పుడు 'హిందూత్వ" పేరుతో అదే బ్రాహ్మణ వాదం దేశంలో పెత్తనం కొనసాగిస్తుందని అన్నారు డా॥ సంగ్రాం.

ఆలోచనా విధానంలో తేడాలు ఎలా ఉంటాయో ఇద్దరు నాయకుల అభిప్రాయాలు గమనిద్దాం! స్త్రీల పట్ల ఆరెస్సెస్ వారి దృక్పథమేమిటో వారి చీఫ్ మోహన్ భగవత్ తెలియజేశారు. "ఇల్లాలు కేవలం ఇంటి పనులకోసమే, ఆమె భర్తను అన్ని విధాలా సుఖపెట్టాలి. అయితే ఆమె అవసరాలు భర్త తీర్చాలి. ఇదే సామాజిక ఒప్పందం! దీనికి కట్టుబడి ఉన్నంతవరకే కాపురం ఉంటుంది. ఉల్లంఘిస్తే భర్త - భార్యను విడిచిపెట్టొచ్చు"-అని చెప్పాడు. ఇందులో యజమాని -బానిసల సంబంధం ఉందే గాని, జీవిత భాగస్వాముల అనుబంధం ఎక్కడ ఉందీ? అయితే మరి, యశోదాబెన్ ఏ విషయాలు ఉల్లంఘించిందో, ఆమెను ఆమె భర్త అనధికారికంగా ఎందుకు విడిచిపెట్టాడో చెప్పాల్సిన బాధ్యత మోహన్‌భగవత్‌కు లేదా? ఇక పుచ్చలపల్లి సుందరయ్య యువతీ యువకులకు ఇలా సలహా ఇచ్చారు".- భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలలో, వృత్తులలో చేరితే బిడ్డల పోషణ, సంరక్షణ, ఇంటి పనుల నిర్వహణలో ఇబ్బందులు ఉండొచ్చు. కానీ, ఇద్దరూ కలిసి ఒకరికొకరు సహాయం చేసుకుంటూ-ఇరువురూ ఆ పనులన్నింటినీ పంచుకుని ఓపికగా చేసుకోవాలి. తమ స్త్రీల మీద బరువు తగ్గించాలనే ధోరణి పురుషులలో, ముఖ్యంగా యువకులలో రావాలి" -అని అన్నారు. అర్థవంతమైన సూచన కదా?

- సుప్రసిద్ధ సాహితీ వేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

> స్త్రీల పట్ల ఆరెస్సెస్ వారి దృక్పథమేమిటో వారి చీఫ్ మోహన్ భగవత్ తెలియజేశారు. "ఇల్లాలు కేవలం ఇంటి పనులకోసమే, ఆమె భర్తను అన్ని విధాలా సుఖపెట్టాలి. అయితే ఆమె అవసరాలు భర్త తీర్చాలి. ఇదే సామాజిక ఒప్పందం! దీనికి కట్టుబడి ఉన్నంతవరకే కాపురం ఉంటుంది. ఉల్లంఘిస్తే భర్త - భార్యను విడిచి పెట్టొచ్చు"-అని చెప్పాడు. ఇందులో యజమాని -బానిసల సంబంధం ఉందే గాని, జీవిత భాగస్వాముల అనుబంధం ఎక్కడ ఉందీ? అయితే మరి, యశోదాబెన్ ఏ విషయాలు ఉల్లంఘించిందో, ఆమెను ఆమె భర్త అనధికారికంగా ఎందుకు విడిచిపెట్టాడో చెప్పాల్సిన బాధ్యత మోహన్‌భగవత్‌కు లేదా?



ప్రవాస భారతీయుని విరాళం

- నిలోఫర్ కు 288 సీసీటీవీలు, 20 ఏసీలు అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రవాస భారతీయుడు ప్రదీప్ భాష్యం మానవత్వాన్ని చాటుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ మాతా, చిన్నపిల్లల ఆస్పత్రి (నిలోఫర్)కి ఆయన 288 సీసీటీవీ కెమెరాలు, 20 ఏసీలను విరాళంగా అందజేశారు. గురువారం ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో సీసీటీవీ కమాండ్ సెంటర్‌ను ప్రదీప్ భాష్యం పక్షాన జగదీష్, సురేష్, విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంజీవ్ కుమార్, మూడు నెలల నుంచి సీసీటీవీల ఏర్పాటును సమన్వయం చేస్తున్న డాక్టర్ రమేశ్ దంపురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి, ఆర్ఎంఓ జ్యోతిలు దాత ప్రదీప్ భాష్యంను సన్మానించారు.

విభజన హామీల అమల్లో మోడీ సర్కార్ వివక్ష

- సలీమ్ పాష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్రమైన వివక్షను ప్రదర్శిస్తున్నదని చూపిస్తున్నదని యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాష విమర్శించారు. ఈ నెల 21న టీజేఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో "రాష్ట్ర విభజన హామీల అమలు - కేంద్ర ప్రభుత్వం వివక్షత" అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించనున్న సంగతి తెలిసిందే. సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద యువ జన సమితి, విద్యార్థి జన సమితిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సందర్భంగా సలీమ్ పాషా మాట్లాడుతూ విభజన హామీల అమలు కోసం బీఆర్ఎస్ ఏనాడు కేంద్రంపై పోరాడలేదని ఆరోపించారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం వల్లే విభజన హామీలు అమలుకు నోచుకోలేదన్నారు.

22న సుప్రీంకోర్టుకు సెలవా..!

- బీసీఐ చైర్మెన్ లేఖపై ఐలు ఆందోళన
- రామమందిరం మతపరమైన కార్యమే తప్ప ప్రభుత్వ విధి కాదన్న ఐలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అయోధ్యలోని రామ మందిర ప్రతిష్ట సందర్భంగా జనవరి 22న సుప్రీంకోర్టుకు సెలవు ప్రకటించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)కి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మెన్ లేఖ రాయడంపై అఖిల భారత లాయర్స్ యూనియన్ (ఐలు) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం ఐలు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బికాశ్ రంజన్ భట్టాచార్య, పి వి సురేంద్రనాథ్ ప్రకటన విడుదల చేశారు. "రామ మందిరం, అయోధ్య లేదా మరేదైనా ఆలయాన్ని 'ప్రతిష్ట చేయడం' అనేది కేవలం మతపరమైన కార్యమే తప్ప ప్రభుత్వ విధి కాదు. అయితే ప్రస్తుతం కార్యనిర్వాహక పాలన అలా కనిపిస్తుంది. ఇది మతపరమైన పండుగ కూడా కాదు. దేశంలో మతపరమైన పూలరైజేషన్ మరింత పదును పెట్టడానికి, తీవ్రతరం చేయడానికి, వేగవంతం చేయడానికి ఇది మతవాదుల చేతిలో ఒక సాధనంగా మారింది. బాబ్రీ మసీదును అక్రమంగా విధ్వంసం చేసి కూల్చివేయడంతో మతవాదులు కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. మతపరమైన, మతపరమైన పూలరైజేషన్ తీవ్రతరం చేయడానికి న్యాయ వ్యవస్థను మరొక సాధనంగా మార్చకూడదు. కార్యనిర్వాహక పాలన ముందు అది ఒక పార్టీకి లొంగిపోకూడదు. భారతదేశం లౌకిక దేశం. దానికి మతం లేదు. రాజకీయ హిందూ జాతీయవాదాన్ని భారతీయ జాతీయవాదంగా ప్రదర్శించడానికి, మతాన్ని రాజకీయం చేయడం, మత పోలరైజేషన్ తప్ప దీనికి మతపరమైన, సాంస్కృతిక, జాతీయ లేదా అంతర్జాతీయ ప్రాముఖ్యత లేదు" అని పేర్కొన్నారు. "నిజమైన హిందూ విశ్వాసం ఉన్న మెజారిటీ ప్రజలు ఈ సంఘటనను దేశ రాజకీయ, నైతిక విలువలపై మరో గాయంగా భావిస్తారు. ఆలయ ప్రారంభోత్సవం, ప్రతిష్టాపనకు సంబంధించి సెలవులు మంజూరు చేయడం దేశ పౌరులకు పూర్తిగా తప్పుడు సంకేతాన్ని మాత్రమే ఇస్తుంది. ఇది సీజేఐ అధికారం పరిధికి మించినది" అని తెలిపారు. "బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విధమైన మతపరమైన ఎజెండాలో పాల్గొనకూడదు. లౌకిక రాజ్యాంగ నైతికతను పరిరక్షించడం విధి. బార్ కౌన్సిల్ చైర్మెన్ ఈ అత్యంత అభ్యంతరకర చర్యకు వ్యతిరేకంగా మేము మా నిరసనను వ్యక్తం చేస్తున్నాం. లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇది బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏకపక్ష చర్య. ఇది దేశంలోని మెజారిటీ న్యాయవాదుల ఇష్టానికి వ్యతిరేకంగా ఉంది. అది వారి ఇష్టానికి విరుద్ధం" అని పేర్కొన్నారు.

వైఎస్ అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

- ఫిబ్రవరిలో విచారణ. సుప్రీంకోర్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ఫిబ్రవరిలో విచారించనుంది. వైఎస్ వివేకానంద హత్య కేసులో ముందస్తు బెయిల్ కోసం అవినాశ్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అవినాశ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గతేడాది జులై 18న విచారణ జరిగింది. తరువాత సెప్టెంబర్ 11న సుప్రీంకోర్టు మరో విచారించింది. అయితే ఆ తరువాత ధర్మాసనం వద్దకు ఈ పిటిషన్ రాలేదు. జనవరి 16, 17, 18వ తేదీల్లో విచారణకు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ సమాచారం ఇచ్చింది. అయినప్పటికీ గురువారం కూడా విచారణకు రాకపోవడంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం దృష్టికి సునీత తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్రా తీసుకెళ్లారు. ముందస్తు బెయిల్‌కు సంబంధించిన పిటిషన్‌ను ఫిబ్రవరిలో విచారిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం తెలియజేసింది.

ఎస్ఎస్‌సీ బోర్డు పేరుతో నకిలీ వెబ్‌సైట్లు

- అధికారుల ఫిర్యాదు.. సీసీఎస్‌లో కేసు నమోదు
- అన్ని కోణాల్లో విచారిస్తున్న అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఎస్‌సీ బోర్డు పేరుతో నకిలీవెబ్‌సైట్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. నకిలీ వెబ్‌సైట్ ఏదో, అసలైన బోర్డు వెబ్‌సైట్ ఏదో తెలియని అయోమయం నెలకొంది. గుర్తించిన ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు వెంటనే సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో నిర్వహించేందుకు ఎస్ఎస్‌సీ బోర్డు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే విద్యార్థులకు సంబంధించిన డేటాను అధికారిక వెబ్‌సైట్ www.bse.telangana.gov.in., www.bse.telangana.gov.in ద్వారా సేకరిస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌ను జిల్లా విద్యాధికారులు, సెకెండరీ స్కూల్స్ హెడ్స్ అపరేట్ చేసేందుకు అవకాశముంటుంది. బోర్డుకు సంబంధించిన కంప్యూటర్ వర్క్ సికింద్రాబాద్‌లోని మ్యాగ్నటిక్ ఇన్ఫోటెక్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్వహిస్తోంది ఈ నేపథ్యంలో బోర్డు అసలైన వెబ్‌సైట్లను పోలినట్లుగా రెండు (bseelangana.co.in, bsetelanganagov.in) నకిలీ వెబ్‌సైట్లను గుర్తించిన సంస్థ ఈ విషయాన్ని అధికారులకు తెలిపింది. దీంతో ఈ నకిలీ వెబ్‌సైట్లను తొలగించి, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ డైరెక్టర్ అఫ్ ఎగ్జామినేషన్ విభాగం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రావు సీసీఎస్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పదేండ్లలో మన బతుకులు బతుకమ్మ చీరలకే పరిమితం

- విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
  విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకం : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- టీఎస్ఈఈయూ-327 (ఐఎన్‌టీయూసీ) డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పరిపాలనలో తెలంగాణ ప్రజల బతుకులు బతుకమ్మ చీరలకే పరిమితమైనవి తప్ప.. ఎక్కడ ఎవరూ అభివృద్ధి చెందలేదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులే బాగుపడ్డారని.. వీరంతా రూ. ఐదారు లక్షల కోట్లు దోచుకుని, రాష్ట్రాన్ని రూ.6లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టివేశారని విమర్శించారు. విద్యుత్ శాఖను రూ.80వేల కోట్ల అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 (ఐఎన్‌టీయూసీ) రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభ గురువారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యూనియన్ సెక్రటరీ జనరల్ ఇ.శ్రీధర్‌తో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొంత మంది తమ పార్టీలో చేరుతామని వచ్చారని, కానీ తమకు సరిపడా మెజారిటీ ఉందని చెప్పారు. అధికారం చేజారిపోవడంతో మతిభ్రమించి కేటీఆర్, హరీశ్‌రావు ఇష్టం వచ్చినరీతిలో మాట్లాడుతున్నారని.. ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పినా సిగ్గు రాలేదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని 'పద్నాలుగు ముక్కలు' చేస్తానని హెచ్చరించారు. కానీ, తాము తమ పార్టీ బలం పెంచుకుంటాం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. కేటీఆర్‌కు మతిభ్రమించిందని, కారును ఎప్పుడో ముక్కలు ముక్కలు చేసి కిలోల లెక్కన స్క్రాప్ కింద అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. మరో 20 ఏండ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండే విధంగా శక్తివంచన లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ధరణి పేరుతో లక్షల కోట్లు దోచుకున్నది చాలక ఇంకా వారికి అధికార దాహం తీరినట్టు లేదన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సంజీవ్ రెడ్డి ట్రేడ్ యూనియన్‌లో గ్రేట్ లెజెండ్ అని.. తనకు 327 ట్రేడ్ యూనియన్‌తో మంచి సంబంధం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి డిమాండ్లు, సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం బెదిరింపులకు గురి చేసిందని.. ఈ ప్రభుత్వం అలా కాదు.. ప్రజలదన్నారు. ప్రజల సహకారంతో విద్యుత్ సంస్థను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ఆంధ్రప్రదేశ్ విభాగం సెక్రటరీ జనరల్ ఎం.వి.రాఘవరెడ్డి, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఐలేష్, ట్రాన్స్‌కో యూనిట్ ప్రెసిడెంట్ డి.ఎం శ్రీనివాస్, జెన్‌కో అధ్యక్ష కార్యదర్శులు పి.మాధవరావు, మాజీద్, ఎస్‌పీడీసీఎల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సురేశ్ కుమార్, కె.భూపాల్‌రెడ్డి, ఎన్‌పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ రెడ్డి, కె.శ్రీనివాస్‌రావు, ఐఎన్‌టీయూసీ ఏపీ టీఎస్ ఉమెన్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి, మీడియా ఇన్‌చార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచండి

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి గోపి, మార్క్‌ఫెడ్ ఎమ్‌డీ సత్యనారాయణ, అగ్రోస్ ఎమ్‌డీ రాములు, టెస్‌కాబ్ ఎమ్‌డీ మురళీధర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఎరువుల స్థితిగతులపై సమీక్షించారు. అన్ని రకాల ఎరువులను గ్రామస్థాయికి చేర్చాలని కోరారు. అందుకోసం అన్ని నోడల్ ఎజెన్సీ, ఎరువుల కంపెనీలతో చర్చించి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈనెల 9న లారీల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాల్లో ఎరువుల సరఫరాలో జాప్యం జరిగిందని వివరించారు. ప్రాంతాలు, పంటలవారీగా సమీక్షలు నిర్వహించి, అక్కడి కావాల్సిన ఎరువులు అందించాలని మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు.

పూరిస్థాయిలో మిల్లర్ల నుంచి బియ్యాన్ని తీసుకోవాల్సిందే

- 31 తర్వాత డీఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు : సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే 13 రోజుల్లో రాష్ట్రంలోని మిల్లర్ల నుంచి పూర్తి స్థాయిలో బియ్యాన్ని సేకరించాల్సిందేనని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన అడిషనల్ కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 31 తర్వాత డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రతీ గింజనూ భారత ఆహార సంస్థకు అప్పగించాల్సిందేనని స్పష్టం చేశారు. డిఫాల్ట్ చేసుకుని కార్పొరేషన్ కు ఇస్తామంటే కుదరదని తేల్చి చెప్పారు. అలాంటి మిల్లర్లపై 25 శాతం వరకు పెనాల్టీ విధిస్తామని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా డిఫాల్ట్ చేసుకుని గతంలో మాదిరిగా పౌరసరఫరాల సంస్థకు బియ్యం ఇస్తామంటే తీసుకునేది లేదని స్పష్టం చేశారు. కార్పొరేషన్ దగ్గర ప్రజాపంపిణీకి అవసరమైన బియ్యం నిల్వలు ఉన్నాయని చెప్పారు. కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

గతంలో డిఫాల్ట్ అయిన మిల్లర్ల నుంచి 25శాతం ఫెనాల్టీని వసూలు చేస్తామనీ, ఈ విషయంలో ఎవరిని వదిలిపెట్టేది లేదని తెలిపారు. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యం ప్రకారం మిల్లింగ్ జరగడంలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

రోజుకు ఒక షిఫ్ట్ ప్రకారం 71వేలు, రెండు షిఫ్టుల ప్రకారం 1.40 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లింగ్ చేసే సామర్థ్యం ఉన్నా ఏ ఒక్కరోజు కూడా సామర్థ్యం ప్రకారం మిల్లింగ్ జరగడంలేదన్నారు. కొంత మంది అధికారులు ఉద్దేశపూర్వకంగా అవసరానికి మించి అధిక మొత్తంలో గన్నీ సంచులను సేకరించారనీ, ఈ అంశంపై విచారణకు అదేశించినట్టు చౌహాన్ తెలిపారు.

29న ఎస్ఎంసీల ఎన్నికలు

- రేపు నోటిఫికేషన్ విడుదల
- నాలుగేండ్ల తర్వాత నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)ల ఎన్నికలు ఈనెల 29న ఎట్టకేలకు జరగనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం షెడ్యూల్ జారీ చేశారు. ఎస్ఎంసీల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం జారీ చేస్తామని తెలిపారు. అదేరోజు తల్లిదండ్రుల జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 22, 23 తేదీల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 24న తల్లిదండ్రుల తుదిజాబితా ప్రకటిస్తామని వివరించారు. ఈనెల 29న ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎస్ఎంసీల సభ్యులకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నూతన సభ్యులను ముందుగా ఎన్నుకుంటారనీ, ఆ తర్వాత ఎస్ఎంసీ ఏర్పడుతుందని పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు ఎస్ఎంసీ చైర్మెన్, వైస్ చైర్మెన్ల ఎన్నికలుంటాయని వివరించారు. వారి ప్రమాణస్వీకారం అనంతరం అదేరోజు మొదటి ఎస్ఎంసీ సమావేశాన్ని మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని తెలిపారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకూ ఎస్ఎంఎస్‌లను నియమించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 2019, నవంబర్‌లో చివరి సారిగా ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించింది. వాటి కాలపరిమితి రెండేండ్లు ఉంటుంది. గడువు ముగిసినా ఆ కమిటీలను రెండుసార్లు ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. దీనివల్ల స్కూల్‌లో చదువు పూర్తయిన విద్యార్థుల తల్లిదండ్రులే ఇంకా ఎస్ఎంసీలో కొనసాగుతున్నారని విమర్శలు వచ్చాయి. దీంతో నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఎస్ఎంఎస్‌ల నియామకానికి షెడ్యూల్ జారీ చేయడం గమనార్హం.

ఎస్ఎంసీ ఎన్నిక విధానం :

- ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకుంటారు. వారిలో విధిగా ఇద్దరు మహిళలుండాలి. ఏకగ్రీవ ఎన్నికకు వీలవ్వకపోతే చేతులెత్తే పద్ధతిలో ఎన్నికను నిర్వహిస్తారు.
- స్కూల్ హెచ్ఎం కూడా సభ్యులుగా ఉంటారు. వారు కాకుండా స్థానిక కార్పొరేటర్, వార్డు మెంబర్, అంగన్‌వాడీ కార్యకర్త, హెల్త్ వర్కర్, మహిళా సమాఖ్య అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థల నుంచి ముగ్గురికి తక్కువ కాకుండా స్థానిక ఎంఈవో కో-ఆప్షన్ సభ్యుడిని ఎంపిక చేస్తారు.
- ప్రాథమిక పాఠశాలలో మొత్తం 15 మంది, ప్రాథమికోన్నత పాఠశాలలో 21 మంది సభ్యులుగా ఉంటారు. ఎన్నికైన సభ్యులు చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను ఎన్నుకుంటారు. అవసరమైతే ఓటింగ్ నిర్వహిస్తారు.

ఉన్నత విద్యామండలి చైర్మెన్‌గా ఆర్ లింబాద్రి కొనసాగింపు

- వైస్ చైర్మెన్‌గా వి వెంకటరమణ కూడా
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్ఈ) చైర్మెన్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. వైస్ చైర్మెన్‌గా వి వెంకటరమణను కూడా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవోనెంబర్ 96ను గురువారం విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలను చేపట్టారు. అయితే గతనెల పదో తేదీన 54 కార్పొరేషన్ల చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు, సభ్యులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వి వెంకటరమణను కూడా తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్లు 16,17ను గతనెల పదో తేదీన విడుదల చేసింది. దీంతో గతనెల పదో తేదీ నుంచి ఉన్నత విద్యామండలి లింబాద్రి ఉన్నట్టా? లేనట్టా?అన్న సందేహం అందరిలోనూ వ్యక్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ లింబాద్రి పాల్గొన్నారు. కానీ ఆయన కొనసాగింపునకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు రాకుండానే ఆయన పాల్గొనడంపై విద్యాశాఖ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి.



గతనెల పదో తేదీ నుంచి ఇప్పటి వరకు ఉన్న ఉత్కంఠకు తెరపడింది. గతంల00000000ో ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, వైస్ చైర్మెన్ వెంకటరమణను తొలగిస్తున్నట్టు జారీ చేసిన 16,17 జీవోలను తొలగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. ఉన్నత విద్యామండలి మొదటి చైర్మెన్ తుమ్మల పాపిరెడ్డికి 65 ఏండ్లు దాటడంతో హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను తొలగించింది. ఆ క్రమంలో 2021, ఆగస్టు 24న ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జీ చైర్మెన్‌గా లింబాద్రిని నియమించింది. ఆ తర్వాత గతేడాది జూన్ 26న పూర్తిస్థాయి చైర్మెన్‌గా లింబాద్రిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో మూడేండ్లపాటు కొనసాగుతారని స్పష్టం చేసింది. అంటే 2025, జూన్ 25 వరకు లింబాద్రి కొనసాగే అవకాశమున్నది. పభుత్వానికి కృతజ్ఞతలు : లింబాద్రి

ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి నూతన చైర్మెన్ లింబాద్రి నవతెలంగాణతో మాట్లాడుతూ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులకు శ్రీకారం చుడతామని అన్నారు.

నకిలీ సబ్బుల తయారీ ముఠాపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ నాయకుల బండారం బయట పెట్టాలి : సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నకిలీ మైసూర్ శాండల్ సబ్బులను తయారు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. నకిలీ మైసూర్ శాండల్ సబ్బులను తయారు చేస్తున్న ఇద్దరు బీజేపీ కార్యకర్తలను ఇటీవల మలక్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. అయితే వీరు కర్నాటకలోని బీజేపీ రాష్ట్ర నాయకుల ప్రోత్సాహంతోనే ఈ దందా నడుపుతున్నట్టు ఆ రాష్ట్ర ఐటీ మంత్రి పేర్కొన్నారన్నారు. మైసూర్ శాండల్ సబ్బుకు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఆదరణ ఉన్న రీత్యా నకిలీవి తయారు చేసి వాటిని అమ్ముకుంటూ ప్రజలను ఈ ముఠాలు మోసం చేస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో అరెస్టైన ఇద్దరికి గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌తో దగ్గర సంబంధాలు ఉన్నాయని, అలాగే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో దిగిన ఫొటోలు బయటికి వచ్చాయని పేర్కొన్నారు. నకిలీ సబ్బుల దందా నడుపుతున్న ముఠా వెనకాల ఎవరెవరున్నారో పూర్తి విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేరళలో కేవలం 0.48 శాతం పేదరికం

- 12.31 శాతం నుంచి 0.48 శాతానికి తగ్గిన పేదరికం
  దేశంలో 11.28 శాతం మంది పేదలు : తెలంగాణలో 3.76 శాతం పేదలు
- ఆంధ్రప్రదేశ్‌లో 4.19 శాతం పేదలు : నిటి ఆయోగ్ నివేదిక



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోనే అతి తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రంగా కేరళ నిలిచింది. నిటి ఆయోగ్ నివేదిక ప్రకారం 2022-23లో కేరళ జనాభాలో 0.48 శాతం మంది పేదలు మాత్రమే ఉన్నారు. 2005-06లో కేరళ జనాభాలో 12.31 శాతం మంది పేదలు ఉండగా అది 0.48 శాతానికి తగ్గింది. పోషకాహార లభ్యత, శిశు మరణాల రేటు, విద్య, పారిశుద్యం, విద్యుత్తు, నివాసం, వంట ఇంధనం, బ్యాంకు ఖాతా వంటి ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని పేదరిక స్థాయిని లెక్కించారు. బీహార్ (26.59 శాతం), మేఘాలయ (25.46 శాతం), జార్ఖండ్ (37.08 శాతం), ఉత్తరప్రదేశ్ (17.40 శాతం), మధ్యప్రదేశ్ (15.01 శాతం) పేదరికంలో అగ్రస్థానంలో ఉన్నాయి. తెలంగాణలో 3.76 శాతం పేదలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.19 శాతం పేదలు ఉన్నారు. నివేదిక ప్రకారం, గత రెండు దశాబ్దాల్లో దేశంలో పేదరికం గణనీయంగా తగ్గింది. 2005-06లో 55.34 శాతం నుంచి 2022ь23లో 11.28 శాతానికి తగ్గింది.

16వ ఆర్థిక సంఘానికి మూడు జాయింట్ సెక్రెటరీ స్థాయి పోస్టులు

- కేంద్రమంత్రి వర్గం ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

16వ ఆర్థిక సంఘానికి సంబంధించి జాయింట్ సెక్రెటరీ స్థాయిలో మూడు పోస్టులకు కేంద్రమంత్రి వర్గం ఆమోదించింది. అందులో జాయింట్ సెక్రెటరీ రెండు పోస్టులు, ఆర్థిక సలహాదారు ఒక పోస్టులు ఉన్నాయి. గురువారం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2023 డిసెంబర్ 31 నాటి నోటిఫికేషన్ తో రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఏర్పాటైన కమిషన్‌కు సహాయం చేయడానికి కొత్తగా సృష్టించిన ఈ పోస్టులు అవసరం అని ప్రభుత్వం తెలిపింది. డిసెంబర్ 31న కమిషన్ చైర్మెన్‌గా అరవింద్ పనగారియాను క్యాబినెట్ నియమించిన తరువాత ఈ నిర్ణయం తీసుకుంది.

పనగారియా గతంలో ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ)లో చీఫ్ ఎకనామిస్ట్‌గా ఉన్నారు. నిటి ఆయోగ్ మొదటి వైస్ చైర్మెన్‌గా ఉన్నారు. కమిషన్ కార్యదర్శిగా రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి రిత్విక్ రంజనం పాండే నియమితులయ్యారు. 16వ ఆర్థిక సంఘం కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్నుల భాగస్వామ్యానికి సంబంధించిన సిఫారసులు, పంచాయితీలు, మున్సిపాలిటీల వనరులకు అనుబంధంగా రాష్ట్రాల ఏకీకృత నిధిని పెంచడానికి అవసరమైన చర్యలు, విపత్తు నిర్వహణ కార్యక్రమాల ఫైనాన్సింగ్, మరిన్నింటిని సమీక్షించే పనిలో ఉంది. ఏప్రిల్ 2026 నుంచి 2031 వరకు ఐదేండ్ల కాలానికి సంబంధించిన నివేదికను 2025 అక్టోబర్ 31 నాటికి సమర్పించాలని కోరింది. ప్రస్తుతం రాజ్యసభలో బీజేపీ సీనియర్ ఎంపీగా ఉన్న ఎన్‌కె సింగ్ అధ్యక్షతన ఉన్న 15వ ఆర్థిక సంఘం, 2021 నుంచి 2026 వరకు విభజించదగిన పన్ను పూల్‌లో 41 శాతం వాటాను రాష్ట్రాలకు ఇవ్వాలని సిఫారసు చేసింది.

ఎన్నికల వేళ కిషన్‌రెడ్డి మార్క్

- ఐదు మోర్చాలు, 12 జిల్లాల అధ్యక్షులు ఔట్
- పనిచేయని వారు, బండి గ్రూపు వారిపై వేటు!
- మిషన్ 90 విఫలంతో ప్రక్షాళన
- ఎక్కువ ఎంపీ స్థానాలు గెలవటంపై ఫోకస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల వేళ రాష్ట్ర నాయకత్వాన్ని గ్రిప్‌లో పెట్టుకోవడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తన మార్క్‌ను ప్రదర్శించారు. ఐదు మోర్చాలకు, 12 జిల్లాలకు సంబంధించిన అధ్యక్షులను మార్చేశారు. ఇప్పటికైతే మిగతా జిల్లాలకు పాతవారే కొనసాగనున్నారు. తొలుత కిసాన్‌మోర్చా అధ్యక్షులుగా పెద్దోళ్ల గంగారెడ్డి పేరును కూడా ప్రకటించారు. ఏమైందో ఏమోగానీ తర్వాత అతని పేరును జాబితా నుంచి తొలగించారు. కిసాన్, మైనార్టీ మోర్చా అధ్యక్షులను త్వరలో ప్రకటించనున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 90 ఎత్తుగడతో ముందుకెళ్లి బొక్కబోర్లా పడ్డ తర్వాత అధిష్టానం నుంచి అక్షింతలు పడ్డ సంగతి తెలిసిందే. అందులో భాగంగానే బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్‌ను హర్యానాకు పంపి కొత్తగా రాజస్థాన్‌కు చెందిన చంద్రశేఖర్‌ను తీసుకొచ్చిన సంగతి విదితమే. అట్లాగే రాష్ట్ర, జిల్లా కమిటీను ప్రక్షాళన చేసేందుకు జాతీయ నాయకత్వం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడాన్ని కిషన్‌రెడ్డి తనకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రక్షాళన పేరుతో 12 జిల్లాల అధ్యక్షులను కొత్తగా నియమించారు. ఐదు మోర్చాలకు అధ్యక్షులనూ మార్చేశారు. అందులో పనిచేయని వారు, బండి గ్రూపు వారు ఉన్నట్టు, కొత్త నియమితులైన వారిలో తనకు అనుకూలురైన వారినే నియమించినట్టు ప్రచారం జరుగుతున్నది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకే రాష్ట్ర నాయకత్వం మార్పులు, చేర్పులు చేపట్టినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు వీరే..

ఎస్టీ మోర్చా	డాక్టర్ కల్యాణ్ నాయక్
ఎస్సీ మోర్చా	మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్
యువ మొర్చా	సేవెల్ల మహేందర్
ఓబీసీ మోర్చా	ఆనంద్ గౌడ్
మహిళా మోర్చా	డాక్టర్ మేకల శిల్ప

కొత్తగా నియమితులైన జిల్లా అధ్యక్షులు వీరే..

నిజామాబాద్	దినేశ్ కుమార్ కులాచారి
పెద్దపల్లి	చందుపట్ల సునీల్
సంగారెడ్డి	గోదావరి అంజిరెడ్డి
సిద్దిపేట	గంగడి మోహన్ రెడ్డి
యాదాద్రిభువనగిరి	పాశం భాస్కర్
వనపర్తి	డీ నారాయణ
వికారాబాద్	మాధవరెడ్డి
నల్లగొండ	డాక్టర్ వర్షిత్ రెడ్డి
ములుగు	బలరాం
మహబూబ్ నగర్	పీ శ్రీనివాస్ రెడ్డి
వరంగల్	గంట రవి
నారాయణపేట	జలంధర్ రెడ్డి

నిరంతరం భద్రతా డ్రైవ్‌లు, ఆకస్మిక తనిఖీలు

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అనివార్య సంఘటనలను నివారించడానికి భద్రతా డ్రైవ్‌లు, ఆకస్మిక తనిఖీలను నిరంతరం నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. బ్రేక్ బైండింగ్‌లు, రైల్వే ఆస్తుల నిర్వహణపై గురువారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. భద్రతా సంబంధిత పనులకు హాజరుకావడంలో జాప్యాన్ని నివారించేందుకు అన్ని విభాగాలను కలుపుకుని చిన్న వైఫల్యాలను కూడా సంయుక్తంగా పరిష్కరించాలని డివిజనల్ రైల్వే మేనేజర్లను ఆయన ఆదేశించారు.

వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలి

- గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితోనే సంక్షోభం : పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : కూరపాటి రమేష్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ మూతపడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ కోరారు. మూడ్రోజుల నుంచి వస్త్ర పరిశ్రమను బంద్ చేసిన విషయం విదితమే. గురువారం ఆయన బీవై నగర్‌లోని వస్త్ర పరిశ్రమను సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితోనే వస్త్ర పరిశ్రమలో సంక్షోభం నెలకొందన్నారు. వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేసి ఉంటే కార్మికులకు ప్రయోజనం చేకూరేదన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించాలన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగానే సిరిసిల్ల నేతన్నలకు వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వాలని, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ఆర్డర్లను ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఇతర సీఐటీయూ నాయకులు ఉన్నారు.

ఏసీబీకి చిక్కిన ముగ్గురు కానిస్టేబుళ్లు



నవతెలంగాణ-చైతన్యపురి

దళారులను ఏర్పాటు చేసుకొని వసూళ్లకు తెరలేపిన హైదరాబాద్ చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముగ్గురు కానిస్టేబుళ్లు ఏసీబీకి చిక్కారు. చీటింగ్ కేసులో ఓ వ్యక్తికి నాన్ బెయిల్ వారంటీ కోసం రూ.ఐదు లక్షలు డిమాండ్ చేయడంతో అతను ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి ముగ్గురు కానిస్టేబుళ్లను అరెస్టు చేశారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

ఓ చీటింగ్ కేసులో ముద్దాయిగా ఉన్న వెంకట రమణను రీకాల్ చేయిస్తామని కానిస్టేబుల్ మల్లేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ బాబు, కోర్టు కానిస్టేబుల్ నరేందర్ రూ.5 లక్షలు బేరం కుదుర్చుకున్నారు. ఈ మేరకు రూ.3 లక్షలు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మరో రూ.2 లక్షల కోసం కానిస్టేబుళ్లు బాధితున్ని వేధింపులకు గురి చేశారు. దాంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లపై నిఘా పెట్టి ఆన్‌లైన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పిన వివరాలు, ఆన్‌లైన్ వివరాలు మ్యాచ్ కావడంతో ముగ్గురు కానిస్టేబుళ్లను గురువారం విచారించి అదుపులోకి తీసుకున్నారు. మధ్యవర్తులుగా సోమశేఖర్, రామకృష్ణ, కుమార్ అలియాస్ చైతన్య, రాఘవేంద్ర గుప్త కానిస్టేబుళ్లకు సహకరించారు.

స్కూటీని ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్

- బస్సు టైర్ల కింద పడి యువతి మృతి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట



(ఫైల్)

స్కూటీని వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో.. స్కూటీపై ఉన్న యువతి బస్సు టైర్ల కింద పడి మృతిచెందింది. ఈ ఘటన హైదరాబాద్ సనత్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా శ్రీశైలానికి చెందిన సునీత(26) హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్‌లో నివసిస్తోంది. ఆమె ఎర్రగడ్డలో ఓ ప్రయివేటు ఉద్యోగం చేస్తోంది. గురువారం ఉదయం కూకట్‌పల్లి నుంచి ఎర్రగడ్డకు స్కూటీపై వెళ్తుండగా భరత్‌నగర్ ఫ్లైఓవర్‌పై ఓ ప్రయివేటు వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. దాంతో యువతి రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి ఆర్టీసీ బస్సు చక్రాలు ఆమె మీది నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్ అల్తాఫ్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ పురంధర్ రెడ్డి తెలిపారు.

తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు

- మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'హైదరాబాద్‌లో తాగు నీటికి కట కట' అంటూ వస్తున్న వార్తలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.. ప్రస్తుతం కృష్ణ తాగు నీటి సరఫరా వ్యవస్థ పై ఎలాంటి భయందోళనలు అవసరం లేదని తెలిపారు. అత్యవసర పంపింగ్ ఏర్పాట్ల కోసం 2017 సంవత్సరంలో మాదిరిగానే ప్రస్తుత నీటి పంపింగ్ ప్రక్రియ కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో జీహెచ్‌ఎంసీ ప్రాంతాలకు నిరంతరాయంగా నీటి సరఫరా అందుతుందని తెలిపారు.

అసోం ప్రభుత్వం అత్యంత అవినీతిమయం : రాహుల్


శివసాగర్ : దేశంలోనే అసోం ప్రభుత్వం అత్యంత అవినీతిమయమైన ప్రభుత్వమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆయన చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం నాగాలాండ్ నుండి అసోంలో ప్రవేశించింది. ఈ సందర్భంగా శివసాగర్ జిల్లాలోని హాలోవాటింగ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్వేషాలను వ్యాప్తి చేస్తున్నాయని, ప్రజా ధనాన్ని దోచుకుంటున్నాయని మండిపడ్డారు. బహుశా దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం అస్సాంలోనే ఉన్నదని ఆయన అన్నారు.

మణిపూర్‌లో గత సంవత్సరం మే 3వ తేదీ నుంచి ప్రచ్ఛన్న యుద్ధం వంటి పరిస్థితులు నెలకొన్నాయని రాహుల్ చెప్పారు. జాతి ఘర్షణలతో రాష్ట్రం విడిపోయిందని, అయినా ప్రధాని అక్కడ పర్యటించలేదని విమర్శించారు. నాగా రాజకీయ సమస్య పరిష్కారం కోసం తొమ్మిది సంవత్సరాల క్రితం ఓ ఒప్పందం కుదుర్చుకున్నారని గుర్తు చేస్తూ దాని పరిస్థితి ఏమిటని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. తాను చేపట్టిన యాత్రపై బీజేపీ చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ గత సంవత్సరం జరిపిన భారత్ జోడో యాత్ర దేశ రాజకీయ కథనాన్నే మార్చిందని తెలిపారు.

'బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు విద్వేషాలను వ్యాపింపజేస్తున్నాయి. వివిధ మతాలకు చెందిన వారి మధ్య చిచ్చు పెడుతున్నాయి. వారు చేసే ఒకే ఒక పని ప్రజాధనాన్ని కొల్లగొట్టడం. దేశాన్ని దోచుకోవడం' అని రాహుల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

సర్కారీ విధుల్లో 100 మంది రిటైర్డ్ అధికారులు ?

- పలువురు ఐఏఎస్‌లు కూడా సీఎస్‌కు చేరిన నివేదికలు
- సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి రాగానే నిర్ణయం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో దాదాపు 100 మంది రిటైర్డ్ అధికారులు విధుల్లో ఉన్నట్టు తెలిసింది. ఈ మేరకు సర్కారుకు నివేదికలు అందాయి. ఎన్నికల్లో రిటైరైన అధికారులను కచ్చితంగా తొలగిస్తామని కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పరిపాలనా పగ్గాలు చేపట్టి నెలన్నర కావస్తున్నది. ఈ విషయమై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల ఈ అంశంపై చర్చ ప్రారంభం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత ఉద్యోగ విరమణ చేసిన అధికారుల వివరాలను తెప్పించాలని సీఎస్ శాంతికుమారికి ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. ఈనేపథ్యంలో బుధవారం సాయంత్రంలోగా సంబంధిత పూర్తి సమాచారం యుద్ధప్రాతిపదికన పంపాలని ఆయా శాఖల ఉన్నతాధికారులు, అధికారులకు మెమో జారీచేయడంతో కదలిక ప్రారంభమైంది. ఈమేరకు దాదాపు వంద మంది ఉద్యోగ విరమణ చేసిన వారు సర్వీసులో కొనసాగుతున్నారని తేలినట్టు అధకారవర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇందులో పలువురు అఖిల భారత సర్వీసు అధికారులతోపాటు ఆయా శాఖలకు చెందిన హెచ్‌వోడీలు ఉన్నట్టు సమాచారం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇచ్చిన ఆదేశాల ప్రకారం శాఖాధిపతులు సమాచారం పంపినట్టు సమాచారం. దీనిపై సమగ్ర నివేదికను తయారుచేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపే ప్రయత్నాల్లో సీఎస్ ఉన్నారు. రిటైర్ అయి ఇంకా సర్వీసులో కొనసాగుతున్న అధికారుల్లో ఐఏఎస్‌లు కూడా ఉన్నారు. పశుసంవర్థక శాఖ, దేవాదాయ శాఖ, కార్మిక శాఖ, మైనార్టీ సంక్షేమం, ప్రోటోకాల్ శాఖల్లో పనిచేస్తున్న అర్విందర్‌సింగ్, అధర్‌సిన్హా, రాణికుముదిని, ఉమర్‌జలీల్, అనిల్‌కుమార్ తదితరులు ఇంకా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆయా శాఖల హెచ్‌వోడీలు సి.మురళీధర్, వెంకటేశ్వర్లు, ఐ గణపతిరెడ్డి, కృపాకర్‌రెడ్డి, సంజీవరావు తదితరులు సైతం ఆయా శాఖలకు బాధ్యత వహిస్తున్నారు. ఇంజినీరింగ్ శాఖల్లో ఎక్కువ మంది ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. శాఖల వారీగా చూసినప్పుడు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో 48 మంది అత్యధికంగా రిటైరైన వారు ఉన్నట్టు సమాచారం. విద్యాశాఖలో 28 మంది, మిషన్ భగీరథలో 10, ఇరిగేషన్‌లో 8 ఉన్నట్టు తెలిసింది. దాదాపు 32 ప్రభుత్వ శాఖలకు చెందిన 120 హెచ్‌వోడీలు సీఎస్‌కు సమాచారం పంపినట్టు తెలిసింది. వీరిని కొనసాగించాలా ? తొలగించాలా ? అనే విషయమై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి రాగానే నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని పేరు రాయడానికి ఇష్టపడని ఐఏఎస్ అధికారి ఒకరు చెప్పారు. ఈ రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయి నివేదికను రూపొందించి సీఎంవోకు పంపేందుకు సీఎస్ శాంతికుమారి చర్యలు తీసుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వానికి సహకరిస్తారనుకున్న అధికారులను మాత్రం కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉన్నతవిద్యామండలి చైర్మెన్‌గా పనిచేసి కొత్త ప్రభుత్వం రాగానే రాజీనామా చేసిన లింబాద్రిని మళ్లీ నియమిస్తూ గురువారం ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈనేపథ్యంలో రిటైరైన అధికారుల్లోనూ ఆశలు మొలకెత్తుతున్నాయి. అయితే అర్హత ఉండి ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్నవారు సైతం గట్టి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే.

భూ పోరాట నాయకులను విడుదల చేయాలి

- మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు : గోరెంకల నర్సింహ



నవతెలంగాణ- కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించబడిన భూపోరాట నాయకులు, పేదలను వెంటనే విడుదల చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల అధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీరనారి ఐలమ్మ కాలనీలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు ధ్వంసం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణతో పాటు స్థానిక భూపోరాట నాయకులు రమేష్, సులోచన సహా 9మందిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి.. అరెస్టు చేసి కరీంనగర్ జైలుకు పంపారు. కాగా గురువారం వారిని జైలులో మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ, లెల్లెల బాలకృష్ణ భార్య భవాని, ప్రజాసంఘాల నాయకులు ముకుందరెడ్డి, వర్ల వెంకటొరెడ్డి, టీఎంకేఎంకేఎస్ జిల్లా నాయకులు పప్పు సదానందం పరామర్శించారు.

అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు నిండక ముందే మాట తప్పే పనులు మొదలు పెట్టిందని విమర్శించారు. ఒకవైపు 6 గ్యారంటీలను పేదలకు అమలు చేస్తామని చెబుతూనే.. మరోవైపు ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే కుల్చడాన్ని తీవ్రంగా ఖండించారు. బాలకృష్ణపై 14కేసులు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. పెద్ద పెద్ద దొంగలు చెరువులు, కుంటలను కబ్జా చేస్తుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం.. పేదలకు జానెడు జాగా ఇవ్వడానికి మనసు రావడం లేదన్నారు. నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వారి వెంట సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, డీవైఎఫ్ఐ నాయకులు హరీష్ కుమార్, వెంకటాచారి ఎన్నారు.

కార్యకలాపాలు నిలిచిపోయాయి

(మొదటిపేజీ తరువాయి)

తప్పనిసరి. ఆక్స్‌ఫామ్ ఇండియా 5,932 ప్రభుత్వేతర సంస్థలలో ఒకటి. ఈ చట్టం కింద వీటి రిజిస్ట్రేషన్‌లు జనవరి 1, 2022న ఆగిపోయాయి. అవి పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేయనందున లేదా పునరుద్ధరణ కోసం వారి దరఖాస్తులను ఆమోదించడానికి హెూం మంత్రిత్వ శాఖ నిరాకరించింది. ఆక్స్‌ఫామ్ ఇండియా రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరణకు దరఖాస్తును కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆమోదించలేదు. దీంతో ఆక్స్‌ఫామ్ ఇండియా తన పునరుద్ధరణ దరఖాస్తు పెండింగ్‌కు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించింది. ఆరు వారాల్లోగా తన పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని 2022, నవంబర్‌లో కేంద్రానికి సూచించబడింది. 2022, డిసెంబర్‌లో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ దరఖాస్తును తిరస్కరించింది. ఆక్స్‌ఫామ్ ఇండియా ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణను నిరాకరించింది. ఆక్స్‌ఫామ్ ఇండియా హైకోర్టును ఆశ్రయిస్తూనే వచ్చింది. గత వారం దాఖలు చేసిన అఫిడవిట్‌లో.. గతేడాది డిసెంబర్ నాటికి తాము పనిచేస్తున్న ఏడు అభివృద్ధి ప్రాజెక్టులలో మూడింటిని నిధుల కొరత కారణంగా ముగించాల్సి వచ్చిందని సంస్థ తెలిపింది. 2021, డిసెంబర్‌లో ఉన్న 251 మంది సిబ్బందికి.. ఆక్స్‌ఫామ్ ఇండియా ప్రస్తుతం 15 మంది సిబ్బందితో మాత్రమే పని చేస్తున్నది. ఈ ఏడాది మార్చి నాటికి దాని బలం నలుగురు ఉద్యోగులకు తగ్గుతుందని అంచనా.

ఐటీఐల్లో టాటా సాంకేతిక నైపుణ్య కేంద్రాలు

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా వెయ్యి ఉద్యోగాలు రానున్నాయి. ఉబర్ గ్రీన్, ఉబర్ షటిల్ పేరుతో సేవలందించేందుకు ఉబర్ కంపెనీ ముందుకొచ్చింది. రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్ గ్రూప్ హోల్డింగ్స్ గ్రూపు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. యువతకు శిక్షణ అందించేందుకు గానూ ఓ9 సొల్యూషన్స్ సప్లయ్ చైన్ స్కిల్ అకాడమీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూపు డిజిటల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వెయ్యి మందికి ఉపాధి కల్పించనున్నది.

హైదరాబాద్‌లో పెట్టుబడులకు క్యూ సెంట్రియో ఆసక్తి

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో క్యూ సెంట్రియో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సమావేశమయ్యారు. ఐటీ రంగంలో మూడు దశాబ్దాలుగా తమ కంపెనీ ఎన్నో విజయాలు సాధించిందని క్యూసెంట్రియో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో తమ కంపెనీ భాగం పంచుకుంటున్నదన్నారు. తమ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ పరిధిలో దాదాపు 1000 ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. వ్యాపార అవకాశాలు, పర్యావరణ అనుకూలతలున్నందున హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు తమ సంస్థ ఆసక్తిని ప్రదర్శిస్తోందన్నారు. తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రాసెస్ ఆటోమేషన్, మెషిన్‌లర్నింగ్, బ్లాక్ చైన్ సొల్యూషన్ వరకు వివిధ అధునాతన సాంకేతిక సేవలను ఈ సంస్థ అందిస్తున్న సంగతి తెలిసిందే.

హైదరాబాద్‌లో ఉబర్ షటిల్, ఉబర్ గ్రీన్

హైదరాబాద్‌లో ఉబర్ షటిల్, ఉబర్ గ్రీన్‌పేరుతో ఉబర్ కంపెనీ సేవలు అందించనున్నది. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో ఉబర్ ప్రతినిధుల బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ద్వారా తమ మొబిలిటీ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కంపెనీ నిర్ణయించింది. ఉబర్ గ్రీన్ పేరుతో జీరో-ఎమిషన్ ఎలక్ట్రిక్ వెహికల్ రైడ్‌లకు ప్రత్యేక యాక్సెస్‌ను అందిస్తుంది. ఎక్కువ కెపాసిటీ ఉన్న వాహనాలపై ప్రీమియం, సమర్థమైన రైడ్‌లను అందించడానికి ఉబర్ షటిల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రాజెక్టుతో సుమారు 1000 మంది ఇంజినీర్లకు ఉపాధి లభిస్తుంది. అమెరికాలో తర్వాత అతి పెద్ద టెక్ సెంటర్‌ను ఉబర్ కంపెనీ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది. తెలంగాణలో పర్యావరణ సంరక్షణ బాధ్యతగా తమ కంపెనీ కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

తెలంగాణలో సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్ గ్రూప్ హోల్డింగ్స్ పెట్టుబడులు

యూకేకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (గ్రూప్ హెూల్డింగ్స్ (ఎస్ఐజీహెచ్) హైదరాబాద్‌లో తమ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. రాబోయే రెండు మూడేండ్లలో అందుకవసరమయ్యే రూ.231.5 కోట్ల పెట్టుబడులు పెడుతామని ప్రకటించింది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేయనుంది. దావోస్‌లోని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎస్ఐజీహెచ్ ఎమ్‌డీ గౌరీ శ్రీధర, డైరెక్టర్ అమర్ చీడిపోతు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారికి సీఎం హామీ ఇచ్చారు. జనరల్ సర్జికల్, ఆర్థోపెడిక్, చర్మ నేత్ర సంబంధిత సర్జరీ పరికరాలు, మైక్రో సర్జరీకి ఉపయోగించే అధునాతన పరికరాలను తయారు చేస్తారు. రెండో దశలో రోబోటిక్ వైద్య పరికరాలను తయారీ చేసేలా యూనిట్‌ను విస్తరిస్తారు.

టాటా గ్రూపుతో ఒప్పందం

తెలంగాణలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకున్నది. కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో టాటా సన్స్ చైర్మెన్ నటరాజన్ చంద్రశేఖరన్ గురువారం భేటీ అయ్యారు. ఇరువురూ టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందన్నారు. టాటా గ్రూపునకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీనిచ్చారు. ప్రభుత్వ ఐటీఐల్లో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటునకు టీటీఎల్ భాగస్వామ్యమవ్వడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని స్వాగతించారు. నటరాజన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. తమ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రమనీ, హైదరాబాద్‌లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో 80 వేలకుపైగా ఉద్యోగులున్నారని వివరించారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామన్నారు. ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్‌ను ట్రాన్సిట్ హబ్‌గా ఎంచుకున్నామనీ, హైదరాబాద్ నుంచి డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"నేను రైతు బిడ్డను - వ్యవసాయం మా సంస్కృతి'

దావోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వార్షిక సమావేశంలో ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్‌పై జరిగిన సీఈటీ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖుల సమావేశంలో ప్రసంగించారు. 'నేను రైతు బిడ్డను. వ్యవసాయం మా సంస్కృతి' అని చెప్పారు.

తెలంగాణలో ఓ9 సొల్యూషన్స్ సప్లై చైన్ స్కిల్స్ అకాడమీ త్వరలో ప్రారంభం

ఓ9 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, దాని గ్లోబల్ క్లయింట్ల కోసం సప్లై చైన్ స్కిల్స్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో ఓ9 సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. తయారీ, రిటైల్ రంగాలలో సప్లై చైన్ స్కిల్స్ గ్లోబల్ డిమాండ్ ఉన్న నేపథ్యంలో స్కిల్స్ పెంపొందించడానికి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఈ కంపెనీ ఉపయోగపడనున్నది. తమ అకాడమీ ఏర్పాటు వల్ల యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఓ9 సీఈఓ చక్రి గొట్టెముక్కల ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ భేటీలో ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూప్ డిజిటల్ సెంటర్ ఏర్పాటు...1000 మందికి ఉపాధి

హైదరాబాద్ కేంద్రంగా సిస్ట్రా డిజిటల్ సెంటర్‌ను ఏర్పాటు కు సిస్ట్రా గ్రూప్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో సిస్ట్రా గ్రూప్ సీఈఓ పియర్ వెర్జాట్‌తో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. తెలంగాణలో డిజిటల్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సిస్ట్రా కంపెనీ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తోందని, విస్తృత డిజిటలైజేషన్ కు సిస్ట్రా డిజిటల్ సెంటర్ (ఎస్‌డిసి) ఉపయోగపడుతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సిస్ట్రా గ్రూపు సీఈఓ పియర్ వెర్జాట్ మాట్లాడుతూ..డిజిటల్ సెంటర్ ద్వారా వెయ్యి మందికిపై యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ టాలెంట్‌లకు తెలంగాణ అత్యుత్తమ గమ్యస్థానాలలో ఒకటని కొనియాడారు.

ఆర్నెల్లలో ప్రజలు కాంగ్రెస్‌పై తిరగబడతారు..


- కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పటికే రాష్ట్రంలోని అనేక వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కేవలం ఆర్నెల్లలో ఆ పార్టీపై వారు తిరగబడటం ఖాయమని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలనుద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ...కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ... మోడీ, అదానీ ఒక్కటే అంటూ విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే అదానీ కంపెనీతో ఒప్పందాలు చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ దావోస్ సాక్షిగా అదానీతో అలైబలై చేసుకుంటున్నారని విమర్శించారు. ఇది కాంగ్రెస్ అవకాశవాద, దిగజారుడు రాజకీయాలకు నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో లేనప్పుడు అదానీ దేశానికి శత్రువంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతలు... ఇప్పుడు అదే అదానీతో ఎందుకు కలిసి పని చేస్తున్నారో చెప్పాలంటూ ప్రశ్నించారు. బీజేపీ ఆదేశాల మేరకే రేవంత్ సర్కార్ ఈ రకంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేయాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. రైతు రుణమాఫీ గురించి పదే పదే ప్రస్తావించిన సీఎం రేవంత్, ఇప్పుడెందుకు దాని గురించి మాట్లాడటం లేదని నిలదీశారు. రైతుల ఖాతాల్లోకి ఇప్పటికీ రైతు బంధు డబ్బులేయలేదని గుర్తు చేశారు. గతంలో చెప్పిన దానికి భిన్నంగా దశలవారీగా రైతు రుణమాఫీ చేస్తామంటూ మంత్రులు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రియాంకా గాంధీ ప్రకటించిన రూ.4 వేల నిరుద్యోగ భృతి ఎటుపోయిందని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధిస్తామంటూ ఢిల్లీ విమానమెక్కిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పుడు దాని గురించే ప్రస్తావించటం లేదన్నారు. ఆ అంశంపై వారు చేతులెత్తేశారనీ, ఈ విషయాన్ని మహబూబ్‌నగర్ ప్రజలు గుర్తించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామనీ, అయితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ చోటా బలమైన నాయకత్వం బీఆర్ఎస్ సొంతమని అన్నారు. అందువల్ల గులాబీ జెండా తిరిగి గెలుపుబాట పట్టటం పెద్ద కష్టమేమీ కాదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో మరింత సమిష్టిగా, కష్టపడి పని చేయటం ద్వారా అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకోవాలని కేటీఆర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

అధికారం శాశ్వతం కాదు

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తించు కోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సూచించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసులు నిబంధనలకు లోబడి పని చేయాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేల ఏది చెబితే అది చేయడం సబబు కాదని హితవు పలికారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన తనపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో గుడి కట్టినందుకు జైలుకు పంపిస్తే వెళ్లేందుకు సిద్ధమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం... బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోందని ఆయన వాపోయారు.

డేటా గోప్యత ఉల్లంఘన

- ఎంసీఏ పోర్టల్‌లో సెక్యూరిటీ బగ్
- భారత్‌లోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల వ్యక్తిగత వివరాలు లీక్

న్యూఢిల్లీ : కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) పోర్టల్‌లో సెక్యూరిటీ బగ్ ఏర్పడింది. దీంతో ఇది డేటా గోప్యత ఉల్లంఘనకు దారి తీసింది. ఫలితంగా భారత్‌లోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల వ్యక్తిగత వివరాలు లీక్ అయ్యాయి. కంపెనీల చట్టం ప్రకారం కంపెనీలు తమ సంబంధిత సమ్మతి కార్యకలాపాలను ఫైల్ చేయటానికి ఎంసీఏ పోర్టల్‌ను ఉపయోగిస్తాయి.

తాజా నివేదిక ప్రకారం.. ఎంసీఏ పోర్టల్‌లోని సెక్యూరిటీ బగ్ కారణంగా అన్ని కంపెనీ డైరెక్టర్ల ఆధార్ ఆధారిత కేవైసీ వివరాలు బహిర్గతం కాగలవు. ఈ జాబితాలో ప్రముఖ బాలీవుడ్ హీరో షారుఖ్ ఖాన్, క్రికెటర్ విరాట్ కోహ్లీ, బడా పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ, రతన్ టాటా వంటి ప్రముఖులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. ఈ సెక్యూరిటీ బగ్‌ల వివరాలను హ్యాక్‌క్రూకు చెందిన సెక్యూరిటీ రీసెర్చర్ సాయికృష్ణ కొత్తపల్లి వెల్లడించారు. పోర్టల్‌లోని భద్రతా సమస్యలు "ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌కి నివేదించిన 11 నెలల తర్వాత మాత్రమే" పరిష్కరించబడ్డాయని తెలిసింది. ఈ సమస్యల విషయంలో ఎంసీఏ పోర్టల్‌పై గతంలో కంపెనీ సెక్రెటరీలు, సీఏలు విమర్శలు గుప్పించారు. అయినప్పటికీ, సంబంధిత మంత్రిత్వ శాఖ నుంచి పటిష్టమైన భద్రతా చర్యలు లేకపోవటంతో ఇలాంటి సమస్యలు ఎదరవుతున్నాయని సాంకేతిక నిపుణులు అంటున్నారు.

గుజరాత్‌లో బోటు ప్రమాదం

- 9 మంది చిన్నారులతో సహా 16 మంది మృతి



అహ్మదాబాద్ : పశ్చిమ గుజరాత్‌లోని వదోదరలో ఒక సరస్సులో గురువారం జరిగిన ఒక బోటు ప్రమాదంలో 9మంది చిన్నారులతో సహా 16మంది మరణించారని అధికారులు తెలిపారు. స్కూలు యాజమాన్యం నిర్వహిస్తున్న పిక్నిక్‌కు పిల్లలు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మిగిలిన వారి కోసం తీవ్రంగా గాలింపు జరుగుతోంది. మరణించిన వారిలో ఒక టీచరు కూడా వున్నారు. ప్రమాదానికి గల కారణం వెంటనే తెలియరాలేదు. కానీ ఆ సమయంలో బోటులో 27మంది వున్నారని జిల్లా అధికారులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ప్రధాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. అవసరమైన సాయాన్ని స్థానిక యంత్రాంగం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వదోదర మున్సిపల్ కమిషనర్ దిలీప్ రాణా కూడా మృతుల సంఖ్యను నిర్ధారించారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రి పొన్నం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం ముందడుగు వేసిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆటో యూనియన్లతో ఆయన సమావేశమయ్యారు. రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో పాటు ఆటో డ్రైవర్ల జేఏసీ, వివిధ సంఘాల డ్రైవర్లు పాల్గొన్నారు. ప్రయాణికుల వద్దకు బస్సులు వెళ్ళవనీ, బస్సుల వద్దకే ప్రయాణికులు వస్తారని తెలిపారు. ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్ మాటలు నమ్మొద్దని సూచించారు. రవాణా శాఖ అధికారుల నుంచి సమస్యలేమైనా ఉంటే చెప్పాలని కోరారు. గతేడాది రాష్ట్రంలో 22 వేల ప్రమాదాలు జరిగాయనీ, 3 వేల మంది ప్రమాదంలో చనిపోయారనీ, రోడ్డు సేఫ్టీ విషయంలో అందరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికే తమ ప్రభుత్వం పెండింగ్‌లోని ట్రాఫిక్ చలాన్‌లపై 80 శాతం రాయితీ ఇచ్చిందని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణమనేది తమ విధానమనీ, అంతే తప్ప ఆటో కార్మికులకు తాము వ్యతిరేకం కాదని మంత్రి వివరించారు.

అభిమాన సంఘం అధ్యక్షుడిగా మహమ్మద్ గౌస్



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ సీఎం రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడిగా మహమ్మద్ గౌస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాస్ బుగుడాల, గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ రవికుమార్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజు, రామకృష్ణ, తమ్మగోండ రాజు, స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని గురువారం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అహ్మద్ బామ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేశారు. తర్వాత శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - బడంగ్ పేట్

తెలంగాణను సందర్శించిన జపాన్ బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జపాన్ సలహాదారు డాక్టర్ కజుషి హషిమోటో, ప్రొఫెషనల్ ఇంజినీర్ తకాషి సకాకిబారా, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్, సీనియర్ పరిశోధకుడు యూరీ షిరకావా, పరిశోధకుడు అయాకో సుజుకి, డైరెక్టర్ కట్సుయోషి సుడో, మేనేజర్, అంతర్జాతీయ వ్యవహారాలు డాక్టర్ పియర్ ఫ్లామండ్ జపాన్ బృందం తెలంగాణలో పర్యటించింది. జీహెచ్ఎంసీ పర్యటన సందర్భంగా వారు జీహెచ్ఎంసీ కమిషనర్, ఇన్‌చార్జి సీడీఎంఏ డి.రోనాల్డ్ రోస్‌తో సంభాషించారు.

తెలంగాణలో ఎఫ్ఎస్ఎస్ఎం కింద అమలు చేస్తున్న పథకాలు, సంస్కరణలను వారు ప్రశంసించారు. ఇంటరాక్షన్ సమయంలో వారు వ్యర్థ జలాల నిర్వహణ వ్యవస్థల గురించి కూడా వివరించారు. సీడీఎంఏకి వారి సందర్శన సమయంలో ప్రయివేటు డెస్లడ్జింగ్ ఆపరేటర్ల ఎంప్యానెల్‌మెంట్, పబ్లిక్ కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ, ఫేకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల స్థాపన వంటి స్థాలో అమలు చేయబడిన ఎఫ్ఎస్ఎస్ఎం సంస్కరణల గురించి వారికి వివరించారు.

వారు మున్సిపల్ నాలెడ్జ్ సెంటర్‌ని కూడా సందర్శించారు. ప్రభుత్వ ప్రయత్నాలను అంచనా వేశారు. ఈ సందర్శన ద్వారా పొందిన అభ్యాసాలను వారి సంబంధిత నగరాల్లో జపాన్‌లో పునరావతం చేస్తామని వారు చెప్పారు.

ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ-తుర్కయంజాల్

రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రవాణా శాఖలో మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలో ఆర్టీవో ఆఫీసు నూతన భవనాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రామోజీ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద రూ.2.15కోట్ల పైచిలుకు వ్యయంతో రవాణా శాఖకు భవనాన్ని నిర్మించి ఇచ్చిందన్నారు. ప్రజల జీవనశైలి, అవసరాలతో వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రజలకు ప్రయాణం ఎంత అవసరమో, భద్రతా అంతే అవసరమన్నారు. రవాణా శాఖ ద్వారా ప్రతి పౌరుడికి డ్రైవింగ్ లైసెన్, వాహన రిజిస్ట్రేషన్ వంటి సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేలా రవాణాశాఖలో మార్పులు తెస్తామన్నారు.

ఉచిత ప్రయాణ విషయంలో కుట్రలు..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. కానీ ఈ ఉచిత బస్సు ప్రయాణం విషయంలో కొందరు కుట్ర చేస్తున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో, రిక్షాల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. సమస్యలపై చర్చించేందుకు త్వరలో ఆటో యూనియన్ ప్రతినిధులతో సమావేశమవుతామన్నారు.

మున్సిపాలిటీకి త్వరలో నూతన భవనం..

మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మన్నెగూడలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి నూతన భవన నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, రామోజీ ఫౌండేషన్ ప్రతినిధి విజయేశ్వరి, జెడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, బోగారపు దయానంద్, రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్, జిల్లా రవాణా శాఖ అధికారి ప్రవీణ్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్టీవో రఘునందన్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, స్థానిక కౌన్సిలర్ మర్రి మాధవిమహేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నారని కవితాశేఖర్‌గౌడ్, రేవల్లె హరితాయాదగిరి, మేతరి అనురాధ దర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : వేముల సూర్యప్రకాష్



నవతెలంగాణ - చైతన్యపురి

వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎస్) రంగారెడ్డి జిల్లా ఇంచార్జి వేముల సూర్యప్రకాష్ అన్నారు. ఎల్బీనగర్ అధ్యక్షుడు పంతం ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య నాయకత్వంలో మాదిగ, మాదిగ ఉపకులాల ఐక్యత కోసం గత 30 సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని వర్గీకరణ కోసం కేంద్రానికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు.

మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన ఎమ్మెల్యేలకు సముచిత న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నరసింహ, మహిళా జాతీయ అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ, చిన్నగల యాదయ్య, హరిబాబు, రామస్వామి, నరసింహ, నర్సింగరావు, జగదీష్, సైదులు, సంజన, నరసింహ, ధనలక్ష్మి, యాదమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

వ్యక్తి అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాలాపూర్ పోలీస్ స్టేషన్ షాహిన్ నగర్ ఉస్మాన్ సాగర్ కాలనీలో నివాసముంటున్న హీనా బేగం భర్త మహమ్మద్ ఫరీద్ ఖురేషి. భార్య భర్తలు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం గడుపుతున్నారు. ఈ నెల 11న ఉదయం సమయంలో మహమ్మద్ ఫరీద్ ఖురేషి కోఠి చేవి, ముక్కు ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కానీ తిరిగి రాలేదు. దీంతో పరిసర ప్రాంతాల్లో, బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో వెతికారు. ఫలితం లేకపోవడంతో భార్య హీనా బేగం బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

నవతెలంగాణ - సంతోష్ నగర్

రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తున్న ఇద్దరిని మాదన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన చావణీ డివిజన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం అందుకున్న మాదన్నపేట పోలీసుల బృందం..చావణీలోని మౌలానా హోటల్ వద్ద సలీమ్ జాఫర్‌కు చెందిన ఒక గోడౌన్‌పై దాడి చేశారు. దాదాపు 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం దొరికాయి. సలీమ్ జాఫర్ తోపాటు మహ్మద్ ఇబ్రహీం అనే మరో వ్యాపారి పోలీసులకు అక్కడ పట్టుబడ్డా డు. బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని ఇరువురినీ అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

'వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని యాకుత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. పత్తర్ గట్టి డివిజన్ పరిధిలోని మౌలాక చిల్లా ప్రాంతంలో ఎంఐఎం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయడంతోపాటు మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ సోహెల్, స్థానిక నాయకులు, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ చెప్పిన ప్రాంతంలోనే వ్యర్థాలు వేయాలి

- జోనల్ కమిషనర్ పంకజం

నవతెలంగాణ - ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ చెప్పిన ప్రాంతంలోనే వ్యర్థాలను వేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజం సూచించారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాలకు యూజర్ ఛార్జీలు చెల్లించకుండా ఉండటానికి ప్రైవేట్ ట్రక్కుల వారు అక్రమంగా వివిధ ప్రదేశాలలో రోడ్ పక్కల డంపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. దీని వలన ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇలాంటి ఇబ్బందులను తొలగించడానికి జీహెచ్ఎంసీ కొన్ని ప్రదేశాలను గుర్తించిందని పేర్కొన్నారు.

ఎల్బీనగర్ జోన్‌లో వ్యర్థాలను డంపింగ్ చేయాల్సిన ప్రదేశాలు..

1. కాప్రా సర్కిల్‌లోని సాకేత్ డంపింగ్ పాయింట్
2. ఉప్పల్ సర్కిల్ లోని దేవేందర్ నగర్ డంపింగ్ పాయింట్
3. హయత్ నగర్ లోని జీఎస్ ఐ రోడ్ డంపింగ్ పాయింట్

ఈ ప్రదేశాలలోనే వ్యర్థాలను డంపింగ్ చేయాలని కోరారు. అలా చేయని వారికి జరిమానా విధించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

నూతన జలాశయం నిర్మించండి

- ఎమ్మెల్యే బలాల

నవతెలంగాణ - సంతోష్ నగర్

భవిష్యత్‌లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మలక్ పేట్ నియోజకవర్గంలో నూతన జలాశయం (రిజర్వాయర్) నిర్మించాలని ఎమ్మెల్యే బలాల కోరారు. పది మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన భూగర్భ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సత్యనారాయణను కలిసి ప్రతిపాదన పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే మూడు భూగర్భ రిజర్వాయర్ల ద్వారా తాగు నీటి సరఫరా జరుగుతోందన్నారు. వేసవి దృష్ట్యా ఇంటింటికీ మెరుగైన సరఫరాకు కొత్త రిజర్వాయర్ ఏర్పాటు అవసరం అని గుర్తుచేశారు. రంజాన్ మాసంలో రహదారులపై మురుగు పారకుండా భారీ ఎయిర్‌టెక్ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

పాతబస్తీలో పల్లకి మహోత్సవం



నవతెలంగాణ - ధూల్ పేట్

అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని పాతబస్తీలో బహదూర్ పురా దేవీ భాగ్ మందిరంలో సీతారాం కళ్యాణం నిర్వహణ, పల్లకి మహోత్సవాన్ని గురువారం లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు పార్లమెంటు పరిధిలో ఆరు రోజుల పాటు వివిధ ప్రాంతాలలో ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లతామా ఫౌండేషన్ స్థానిక కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్. సరితా అగర్వాల్, దేవీ భాగ్ ఆలయ నిర్వాహకులు శాంతి లాల్ వ్యాస్, కాంతిలాల్ వ్యాస్, సీతాంషు వ్యాస్, నిఖిల్ వ్యాస్, రేవంత్ వ్యాస్, గౌరిశంకర్, రేణు సోని, నిఖిల్, జ్యోతి వ్యాస్, సీతాంషు -మోనిక వ్యాస్, నవరతన్, లలితా ఇండోరియా, బాల ప్రసాద్, శ్వేత శర్మ నేపాల్ సింగ్, లతా కుంటల్, రాజేష్, అనురాగ్ ప్రసాద్, దేవేందర్, జ్యోతి, అశోక్, గాయత్రి రెడ్డి దంపతులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

నామినేషన్లు వేసిన వారిని కలిసిన చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు





నవతెలంగాణ- బడంగ్‌పేట్

ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరు వెంకట్‌లు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని చేనేత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మసున రవికుమార్ నేత తెలిపారు. ఈ మేరకు గురువారం రవి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలుగా నామినేషన్లు వేసిన మహేష్ కుమార్ గౌడ్, బల్మూర్ వెంకట్‌లను కలిశారు. ఈ సందర్భంగా వారిని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ నేత, మహిళా కాంగ్రెస్ గ్రేటర్ మాజీ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి నేత, తలాటి రమేష్ నేత, మసన అశోక్ నేత, ఆలే నరేందర్ నేత, సంగిశెట్టి సత్యసాయి బాబా నేత, సంగెపు రమేష్ నేత, మాచర్ల రాజు నేత, కర్నాటి లింగయ్య నేత తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ వర్ధంతి





నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో గురువారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రెండోవసారి రాజకీయ పునర్జన్మ ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్, లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, చిత్తలూరి వెంకటేశ్వర్లు ఆనంతుల రాజిరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, బొడ భిక్షపతి, మధు సాగర్, నర్రె శ్రీనివాస్, తిలక్, భాస్కర్, ఇంద్రజి, లక్ష్మి ప్రసన్న, సత్యనారాయణ, పార్వతి, టింకు, శ్రీధర్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అనురాధ, ఆశిష్, సరళ పాల్గొన్నారు.

నవతెలంగాణ -నాగోల్

నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం వనస్థలిపురం ఎన్.టీ.ఆర్. చౌరస్తా (పనామా) వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.



యువతి అదృశ్యం



నవతెలంగాణ- బడంగ్ పేట్

యువతి అదృశ్యమైన ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు సంవత్సరాల కిందట జీవనోపాధి కోసం ఖమ్మం జిల్లాలోని ఈనగల్లు గ్రామానికి చెందిన ఎస్.కే.మీరబి భర్త అనిల్ సాహెబ్‌లు తన ఇద్దరి కూతుళ్లతో వచ్చి తుక్కుగూడలో నివాసం ఉంటున్నారు. అనిల్ సాహెబ్ పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని పెద్ద కూతురు హసీనాకు పది రోజుల కిందట వివాహం చేయాలని మాట్లాడుకున్నారు. ఈ విషయమై హసీనాను అడిగితే ఇప్పుడు వద్దు తర్వాత పెండ్లి చేసుకుంటానని చెప్పింది. ఈ నెల 17న తన గదిలో నిద్రపోయిన హసీనా ఉదయం 5.30 నిమిషాలకు గదిలో కనిపించలేదు. వెంటనే ఆమె సెల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు.. ఆమె ఆచూకీ కోసం బంధువులు, స్నేహితులను సంప్రదించారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆమె తల్లి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అయితే అదే కాలనీలో నివాసముంటున్న బాబు సోహెబ్ తన కూతురును తీసుకుపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిర్లక్ష్యపు నీటి లీకేజీలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ పరిధి అష్టలక్ష్మి దేవాలయం సమీపంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న తాగునీటి వాల్ నుండి నీరు వదిలినప్పుడు నీరు లీకేజ్ అవుతుంది. అలాగే గ్రీనీ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ -3 లో కూడా తరుచూ వాల్ గుండా తాగు నీరు లీకవుతుంది. దీంతో తాగు నీరు వృధాగా రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లీకేజీల వలన నీరు కల్తీ అవుతుందని కాలనీవాసులు వాపోతున్నారు.



పేకాట రాయుళ్ల అరెస్టు



నవతెలంగాణ-చంద్రయాన్‌గుట్ట

పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం..పాతబస్తీ ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా నగర్ హిల్స్ ప్రాంతంలో వట్టేపల్లికి చెందిన అన్వర్ (అలియాస్ అన్ను)అనే వ్యక్తి పేకాట అడ్డా నిర్వహిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే క్రైం టీంతో ఆ స్థావరంపై దాడి చేశాం. ఈ దాడిలో సయ్యద్ అన్వర్, హసన్ నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ రియాజ్, షేక్ అహ్మద్, కిషంబాగ్‌కు చెందిన హాజిఉద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 26,170 రూపాయల నగదు, ప్లే కార్డ్స్, 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత వారిని రిమాండ్‌కు తరలించారు.

గోషామహల్ సర్కిల్‌లో ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జిహెచ్ఎంసి గోషామహల్ సర్కిల్ -14 పరిధిలో ప్రజాపాలనలో ప్రజల నుంచి అభయహస్తం పథకంలో మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాల దరఖా స్తుల కంప్యూటరీకరణ పూర్తయ్యిందని జీహెచ్ఎంసీ గోషా మహల్ సర్కిల్ -14 డీప్యూటీ కమిషనర్ డి.బాల య్య తెలిపారు. అబిడ్స్‌లోని ఆయన చాంబర్ లో మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన అభయ హస్తం దరఖాస్తులు 68976 దరఖాస్తుల సమాచారం కంప్యూటరీకరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

తార్నాక డివిజన్ అధ్యక్షుడిగా బ్రహ్మాజీ



నవతెలంగాణ-ఓయు

సికింద్రాబాద్ నియోజకవర్గ తార్నాక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా బ్రహ్మాజీ నియామకమయ్యారు. ఈ మేరకు డీసీసీ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్‌యాదవ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ ప్రెసిడెంట్ పదవి రావడానికి కారణమైన ఆదం, సంతోష్ కుమార్ (సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే) మరియు అనిల్ కుమార్ యాదవ్ కి, టీపీసీసీ సెక్రెటరీ అమర్నాథ్‌గౌడ్ లకు కృతజ్ఞతలు చెప్పారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, బూత్ సాయి కమిటీ మెంబర్స్ లను, కలుపుకొని పార్టీ పటిష్టత కోసం పని చేస్తానన్నారు.

'పెండింగ్ బిల్లులు చెల్లించి కాంట్రాక్టర్లను ఆదుకోవాలి'



జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ ల ధర్నా

నవతెలంగాణ - ముషీరాబాద్

జీహెచ్ఎంసీలో గత సంవత్సరం ఫిబ్రవరి 2023 నుండి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న మా బిల్లులను చెల్లించి కాంట్రాక్టర్లను ఆదుకోవాలని జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇంద్ర పార్కు ధర్నా చౌక్ వద్ద జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంట్రాక్టర్‌లు హనుమాన్ సాగర్, భాస్కర్, గండికోట శ్రీనివాస్, జనార్ధన్, వెంకట్ రావులు హాజరై మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్‌లకు గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోతున్నారన్నారు. డెవలప్మెంట్ వర్క్ కింద కాంట్రాక్టర్లకు 1200 కోట్ల పైచిలుకు బకాయి లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యే జనరల్ ఎలక్షన్స్ అప్పుడు ఉన్న డబ్బులను కూడా చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అనేక విభాగాలలో పేమెంట్స్ బిల్లులు ఇస్తున్నప్పటికీ సివిల్ కాంట్రాక్టర్లకు ఇవ్వకపోవడ మేంటని ప్రశ్నించారు. పైగా జీహెచ్ఎంసీలో 200 పైచిలుకు బ్యాంక్ అకౌంట్ లను ఎందుకు ఓపెన్ చేశారో తెలిపాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బకాయిలను విడుదల చేస్తే డెవలప్మెంట్ కార్యక్రమంలో పాల్గొంటామని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కాంట్రాక్టర్ లు శ్రావణ్, సాయి కిరణ్, భాస్కర్ ,కిషన్, తదితరులు పాల్గొన్నారు.

నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్





నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్వాన్ సర్కిల్‌లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేపట్టిన వివిధ రకాల పనులను వెంటనే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. గురువారం కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌తో కలిసి కమిషనర్ సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కార్వాన్ ఎమ్మెల్యే పలు సమస్యల గురించి కమిషనర్‌కు వివరించారు. నదీమ్ కాలనీ, షాహతీం కాలనీలలో ఎస్.ఎన్.డి.పి పనులను పరిశీలించారు. సాలార్ బ్రిడ్జి జంక్షన్ అభివృద్ధి, మిలిటరీ బౌండరీ సీవరేజ్ పైప్ లైన్ పూర్తి చేయాలని, సాలార్ జంగ్ కాలనీలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జియాగూడ స్లాటర్ హౌజ్‌ను పరిశీలించారు. కార్వాన్ సర్కిల్ పరిధిలో ఆదిత్య నగర్ పార్కు, హకీం పేట్, సాలార్ బ్రిడ్జి, టోలిచౌకి, సాలార్ జంగ్ కాలనీ బంజరు దర్వాజ, నానల్ నగర్, జియాగూడ కాలనీలలో పర్యటించి శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రయినేజీ నాలా పనులు పరిశీలించి సమస్యల పరిష్కరించాలని అధికారులను అక్కడిక్కడే ఆదేశించారు. రోడ్లు మెయింటెయిన్ వర్క్స్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఈ.ఎస్.సి జియాఉద్దీన్, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రె, ఎస్.ఎన్.డి.పి ఎస్.ఈ కిషన్, ఎస్.ఈలు రత్నాకర్, భాస్కర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ శశిరేఖ పాల్గొన్నారు.

విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వద్దు

- సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ సూచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీస్ సిబ్బంది సమస్యలపై నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి దృష్టిసారించారు. పోలీసులంటే ప్రజలకు విశ్వాసం పెరిగేలా పని చేయా లని సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగా విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తే సహించ మని, సిబ్బంది సమస్యలుంటే తనతో చెప్పుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించడంలో ప్రతి పోలీసు అధికారి ముందుండాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారని హైదరాబాద్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.శంకర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీపీ సిబ్బంది సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమంపై దష్టి పెడుతామని, అలాగే సిబ్బంది ఎక్కడ కూడా విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహించ వద్దని తమకు సూచించారని ఆయన వెల్లడిం చారు. దీంతో ఇటీవల నగర పోలీసులకు అత్యవసర సమయాలలో అందుబాటులో ఉండే విధంగా ఒక అంబులెన్స్ వాహనాన్ని కూడా సమకూర్చారని వివరించారు.

పోకిరికి జైలు శిక్ష

- విద్యార్థినీలను, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు : సీఐ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కళాశాలకు వెళ్లే విద్యార్థినీలను వెంబడిస్తూ వేధించే ఓ పోకిరిని అబిడ్స్ పోలీసులు జైలుకు పంపించారు. అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం అంబర్ పేట్ ప్రాంతంలో నివాసం ఉంటున్న రాకేష్ కుమార్ (37) చాపల రోడ్డు సుజాత కళాశాలకు వెళ్లే విద్యార్థినులను వేధిస్తూ వెంబడిస్తున్న సమాచారం తెలుసుకున్న అబిడ్స్ పోలీస్‌లు అతనిని పట్టుకొని అరెస్టు చేశారు. సీపీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. గురువారం నాంపల్లిలోని మెట్రోపాలిటన్ కోర్టులో హాజరుపరచామన్నారు. అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష, ఫైన్ ను కోర్టు విధించిందన్నారు. విద్యార్థినీల పట్ల, మహిళల పట్ల ఎవరైనా ఆకతాయిలు ఈవ్‌టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సాలూరి వాసూరావుకు దర్శక రాజ స్వర సార్వభౌమ బిరుదు ప్రదానం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సినీ సంగీత స్వర కర్త సాలూరి వాసూరావు దర్శక రాజ స్వర సార్వభౌమ బిరుదు ప్రదానసభ చంద్ర తేజాలయ మూజిక్ అకాడెమీ నిర్వహణ లో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జరిగింది. ముఖ్య అతిథిగా దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ పీ. మధుసూదన రావు పాల్గొని మాట్లాడుతూ విఖ్యాత సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు కుమారుని గా వాసూ రావు తండ్రికి తగ్గ తనయుడు గా స్వర రచనలో తనదైన ముద్ర తెలుగు సినీ పరిశ్రమలో వేశారని కొనియాడారు. అధ్యక్షత వహించిన యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ మాట్లడుతూ తెలుగు సినిమా పరిశ్రమలో సంగీతానికి ప్రాధాన్యత వుందనీ సాలూరి వంటి వారివల్ల ఆట్టి గుర్తింపు పొందిందన్నారు. విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకొని నటుడు మద్దెల శివ కుమార్ ను ఎన్.టీ.అర్. స్మారక పురస్కారం బహుకరించారు. వేదిక పై కళా పోషకుడు జమలాపురం రాధా కష్ణ, ఆరాధన లోకం కష్ణయ్య, కళ పత్రిక సంపాదకుడు రఫీ, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ తదితరులు తమ అభినందనలు తెలిపారు కార్యక్రమానికి తొలుత చంద్ర తేజ,పవన్ బిందు నయన తదితరులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

ఆయుష్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్‌గా డా.జె.రవికుమార్





నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రభుత్వ(ఆయుష్) ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్, ప్రభుత్వ యునాని మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రభుత్వ హొమియో మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్‌లు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్‌గా డాక్టర్ జె రవికుమార్, వైస్ చైర్మెన్ డాక్టర్ టి మోహన్, కన్వీనర్ డాక్టర్ మహ్మద్ అలీ హైదర్, కో -కన్వీనర్‌గా డాక్టర్ పృథ్వీ రాజ్, ఆర్గనైజ్ సెక్రెటరీ డాక్టర్ ఎండి ఆలీ సిద్దిక్, జాయింట్ సెక్రెటరీలు డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, ట్రెజరర్ డాక్టర్ సౌమ్యా, ఈసీ మెంబర్లు డాక్టర్ జి.మంజుల రెడ్డి, డాక్టర్ జి.గాయత్రి దేవి, డాక్టర్ పి.విమల కుమారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ డాక్టర్ జె.రవికుమార్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనం తరం ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి ఐఏఎస్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు అంద జేశారు. స్పందించిన ఆమె మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన యూనియన్‌లను అనుమతించాలి

- 2017, 21 పీఆర్సీలు అమలు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన యూనియన్ లను అనుమతించాలని, 2017, 21 పిఆర్సీలు అమలు చేయాలని తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకుడు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుల ఐక్యవేదిక పాశం యాదగిరి అధ్యక్షతన బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన సుమారు 50 మంది ఆర్టీసీ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యమ నాయకులు గతంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించిన ప్రొఫెసర్ కోదండరాం జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ జాక్ ఆర్టీసీ ఉద్యమకారులు పాల్గొని గతంలో నియంతగా పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఆర్టీసీ కార్మికులు ప్రయాస లోడ్చి ప్రజలతో మమేకమై ఓటు ద్వారా కూల్చుటకు ఆర్టీసీ కార్మికులు ఎంతో శ్రమ పడ్డారని తెలియజేశారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆర్టీసీ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్వాగతిస్తూ ఆర్టీసీ కార్మికులను పీల్చిపిప్పి చేసిన కెసిఆర్ ప్రభుత్వం నుండి విముక్తి చెందడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఆర్టీసీ కార్మికులను వారి ఆకాంక్షైన ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసి 2017-2021 పీఆర్సీలు అమలు చేసి యూనియన్లను అనుమతించాలని కోరారు. అనంతరం సమావేశంలో 13 మందితో ఆడ్ హక్ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీలో కన్వీనర్లుగా వి.లాలయ్య ఏ.జయ, చైర్మెన్‌గా జి. కుమారస్వామి, వైస్ చైర్మన్‌గా జీ.హేమలత, ప్రచార కార్యదర్శిగా ఎమ్మెస్ రావు, 8మంది కో కన్వీనర్లుగా కమిటీ వేయడం జరిగింది.

22న హిందువుల కల నెరవేరుతుంది

- బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అయోధ్యలో రామమందిరం ప్రారంభం కాబోతున్న నాటికి దేశంలోని ఆలయాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుకు విశేషమైన స్పందన లభిస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అంబర్ పేటలోని మహాకాళమ్మ దేవాలయాన్ని పరిశుభ్రం చేసి న అనంతరం గౌతమ్ రావు మాట్లాడారు. రామమందిరం కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని ఆయన వివరించారు. 22న హిందువుల కల సాకారం కాబోతుందని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు విజయ లక్ష్మి కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, అజయ్ రమేష్ యాదవ్, చుక్క జగన్ అచ్చిని రమేశ్. మధు సూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాలను సర్వనాశనం చేసిన కేటీఆర్'



- కేటీఆర్ సర్పంచులకు క్షమాపణలు చెప్పాలి
- 13 మంది సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైన కేటీఆర్
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి కేటీఆర్ గత 16 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు చెల్లించవలసిన రూ.5,424 కోట్ల అప్పులను చెల్లించకుండా గ్రామాలను సర్వనాశనం చేశారని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం ఆరోపించింది. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నప్పుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఏనాడూ సర్పంచుల సమస్యలు పట్టించుకోకుండా సర్పంచులను అప్పుల పాలు చేసి 13 మంది ఆత్మహత్యలకు కారణమైన వీరికి సర్పంచుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని వారు హెచ్చరించారు. 16 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు చెల్లించవలసిన రూ.5,424 కోట్ల అప్పులను చెల్లించకుండా గ్రామాలను సర్వనాశనం చేసిన కేటీఆర్ వెంటనే సర్పంచులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఓట్లు పొందడానికి సిగ్గు, శరం లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు.సిరిసిల్లలో జరిగిన సర్పంచుల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని, ప్రశ్నించే సర్పంచుల గొంతు నొక్కారని, ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, రాబోయే రోజుల్లో మీ గొంతు ప్రజలు నొక్కుతారని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులకు ఎంతో చేసిందని, ప్రస్తుతం చేయడానికి సిద్ధంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలన్నర మాత్రమే అయ్యిందని విమర్శించే హక్కు వారికి లేదన్నారు.కేటీఆర్ కు దమ్ముంటే సర్పంచులతో బహిరంగ సమావేశానికి రావాలని వారు సవాల్ విసిరారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, సంయుక్త కార్యదర్శి బీర్ల శంకర్, కార్యదర్శులు పి.రాజేష్ రెడ్డి, టి.పాండు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహారాజు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

అర్ధరాత్రి దాటాక తెరచి ఉండే వ్యాపార కార్యకలాపాలపై దృష్టి సారించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహారాజు అన్నారు. గురువారం అబిడ్స్ పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12 గంటల తరువాత కూడా వ్యాపారం చేసే హెూటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఛాయ్ దుకాణాలు, పాన్ షాప్ లు మూసివేయాల్సిందేనని లేనిపక్షంలో నిర్వాహకులపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరపరచడం జరుగుతుందని తెలిపారు. 2 రోజులుగా పలు హెూటళ్ల యాజమాన్యా లపై కేసులు నమోదు చేశామని తెలిపారు. నేర నియంత్రణలో భాగంగానే హెూటల్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, పాన్ షాపులు, చాయ్ దుకాణాల వద్ద అర్ధరాత్రి సమయంలో ఎక్కువగా జనాలు గుమికూడుతున్నారు. దీని వల్ల నేరాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో న్యూసెన్స్ క్రియేట్ అవుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసామని హెచ్చరించారు. ఆర్ కె టిఫిన్ సెంటర్, రాయల్ టిఫిన్ సెంటర్, కృపా టిఫిన్ సెంటర్, బాలాజీ జనతా రెస్టారెంట్ యజమాన్యాలపై కేసులు నమోదు చేశామన్నారు. వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్, హెూటల్ సంబంధించిన పత్రాలను పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. తదుపరి చర్యల నిమిత్తం జీహెచ్ఎంసీకి లేఖ రాస్తామన్నారు. వీరందరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

'అద్దంకి దయాకర్‌ను అవమానించడం సరైంది కాదు'

- అద్దంకికి న్యాయం చేయాలని రోడ్డు పై బైఠాయించి కార్యకర్తల ధర్నా
- పలువురు కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌ను కాంగ్రెస్ పార్టీ పదే పదే అవమానించడం సరైంది కాదని, ఈ చర్యలను వెంటనే మానుకుని మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాల మహానాడు, పలు ప్రజా సంఘాల కార్యకర్తలు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. అంతే కాకుండా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో పోలీసులు పలువురు కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి యు. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ధార సత్యం తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన అద్దంకి దయాకర్‌కు కాంగ్రెస్‌లో కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. దయాకర్‌ను ఎమ్మెల్సీ పదవికి నామినేషన్ వేసుకోమని చెప్పిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం చివరి నిమిషంలో పేరు మార్చి అవమానించడం సమంజసం కాదన్నారు. సిఎం ఎ.రేవంత్ రెడ్డి ఇంతకు ముందు దయాకర్‌కు ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు రాష్ట్రంపై దృష్టిని కేంద్రీకరించాలని, అద్దంకి అన్ని విధాల న్యాయం చేయాలని వారు కోరారు. అద్దంకి తగిన న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చంద్రశేఖర్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

- బాలగొని బాల్‌రాజ్‌గౌడ్
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆర్థిక సంక్షేమం కోసం చేయూత ఇవ్వాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగొని బాల్‌రాజ్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏలికట్టే విజయ్ కుమార్, రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేశులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి వినతి పత్రం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గౌడ కల్లుగీత వృత్తి దారులు ఎదుర్కుంటున్న సమస్యలు ఆర్థిక సంక్షేమము కోసం చేయూత ఇవ్వాలని వృత్తి ప్రమాదంలో మరణించిన అంగవైకల్యం చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని మ్యానిఫెస్టోలో 5 లక్షల నుండి 10 లక్షలు ఇస్తామని పెట్టిన దానిని వాటిని విడుదల చేయాలని కోరారు. గౌడ సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో బీసీలకు కుల వృత్తుల కు ప్రత్యేక ప్యాకేజీ 20 వేల కోట్లు కేటాయించి సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతిదానిని అమలు చేస్తామన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి.. పేదలకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-అంబర్‌పేట

బడుగు, బలహీన వరాలకు రాజకీయంగా అవకాశం కల్పించి చట్టసభలోకి పంపిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు ఎడెల్లి భాను ప్రకాష్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని బాగ్ అంబర్‌పేట డివిజన్ పరి ధిలోని రెడ్ బిల్డింగ్ చౌరస్తా దగ్గర బాగ్ అంబర్‌పేట డివిజన్ ఎడెల్లి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి అనంతరం పేదలకు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడెల్లి సత్య నారాయణ, కిరణ్ కుమార్, ఓ.వెంకటేష్ చౌదరి, బిక్షపతి, పరుశురాం, అశోక్ గౌడ్ శ్రీహరి, ధనరాజు, నరసింహ గౌడ్, సాయి, బాబు లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యం

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-అంబర్‌పేట:

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పార్లమెంట్ మాజీ సభ్యుడు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మెన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో 43వ రాజీవ్ గాంధీ అండర్ 19, 20-20 క్రికెట్ టోర్నమెంటును గురువారం ఆయన అంబర్‌పేట వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మెన్ వి.హనుమంతరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని లక్ష్యంతో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల జట్లతో పాటు మలేషియా శ్రీలంక దేశాలకు చెందిన జట్లు కూడా పాల్గొంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

'ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడదాం'



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్‌లో భాగంగా గాగిల్లాపూర్ వార్డ్‌లోని వి మాక్స్ కంటెనర్స్ కంపెనీ వారు రూ.5,30,880 గురువారం చెల్లించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అదేవిధంగా బిజినెస్ చేసేవారందరూ ట్రేడ్ లైసెన్స్ చెల్లించి మున్సిపల్ అభివృద్ధి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ సునంద, బిల్ కలెక్టర్ సుజాత, బిక్షపతి పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

బహదూర్ పల్లి 33/11 కె.వి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు లక్ష్మీ నగర్ కాలనీ, విశ్వకర్మ కాలనీ, సూరారం కాలనీ, మిలీనియం ఇండస్ట్రియల్ ఏరియా, జ్యోతి మిల్క్ సెంటర్, బహదూర్ పల్లి గ్రీన్ పార్క్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వెంకట ప్రణీత్ ఫ్లోరా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని బౌరంపేట ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు. అలాగే బౌరంపేట్ కోకా కోలా 33/11కె.వి ఫీడర్, డిపి పల్లి ఎస్ఎస్ వన్ 11కె.వి మెయింటెనెన్స్, ఎల్ సి విద్యుత్ వైర్లకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగింపు కారణంగా ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు బౌరంపేట విలేజ్, వజ్రా విల్లాస్, ల్యాండ్ మార్క్ 2, ప్రణీత్ బ్లూమ్స్, డీజే హెూం, సుకృతి హెూమ్స్, కీర్తి హెుమ్స్, అక్షయ డెవలపర్స్, షాంబిపూర్ కాలనీ, ఎస్బిఐ కాలనీ, మహేశ్వరం, ప్రణీత్ ప్రణవ్ విలాస్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట ఏఈ తెలిపారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి

ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఈ.ఉమామహేష్ కోరారు. ఐ.డి.పి.ఎల్ నుంచి గండిమైసమ్మ వైపు నడిపించే ఆటో డ్రైవర్ల సమావేశం గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్‌లోని (ఐడీపీఎల్) ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు వి. హరినాథ్ రావు అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు గతంతో పోలిస్తే ప్రయాణికులు తగ్గారన్నారు. దానితో ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని నెల వారిగా కట్టాల్సిన డబ్బులు, (ఈఎంఐ) ఇంటి అద్దెలు, కుటుంబాలు సరిగా గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో వారు సమస్యల్లో చిక్కుకుంటున్నారని దీంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుని ఆటో డ్రైవర్లకు ఒక ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులు చేకూరేలా పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. అదే విధంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైసెన్సు జారీ చెయ్యాలని, ట్రాఫిక్ వారి చాలన్లు తగ్గించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం, టాక్స్‌లను తగ్గించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లతో రానున్న రోజుల్లో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరమయ్యేలా చూస్తామని దానికి డ్రైవర్లు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ ఆటో యూనియన్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ఆకుబత్తిని ప్రవీణ్ మాట్లాడుతూ సీపీఐ, ఏఐటీయూసీ గతంలో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించామని ఇప్పుడు కూడా అదే తరహాలో పోరాటాలు సాగిస్తామన్నారు. కార్మిక రాజ్యం స్థాపించుకుందామని దానికి సీపీఐ, ఏఐటీయూసీ ఎల్లవేళలా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. జనవరి 26న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కుమార్, రాజు, గౌస్, ఎల్లస్వామి, శివ, బాలచందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- ఆయా శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లో ఈనెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను అధికారులందరూ సమన్వయంతో చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ పతాకా విష్కరణ, పోలీసు గౌరవ వందనం కార్యక్రమాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం నిర్వహణ విషయాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేదికను పుష్పాలంకరణతో అందంగా ఉండేలా చేయాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని అధికారులకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే కాపీ ఏర్పాట్లను సీపీవో ఆధ్వర్యంలో తయారు చేయాలని పేర్కొన్నారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారికి తెలిపారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం, ఆటంకం లేకుండా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి నుంచే మరమ్మతులు, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్తు శాఖ జిల్లా అధికారికి సూచించారు. ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించి వారికి ఆతిథ్యం అందించాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఇప్పటి నుంచే ముందస్తుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. కార్యక్రమం విజయవంత మయ్యేలా అందరి సహకారంతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీవోలు రాజేష్ కుమార్, శ్యామ్ ప్రకాశ్, జిల్లా కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, జిల్లా సంబంధిత అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కళ్లెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఆధ్వర్యంలో దాత మబ్బు పరశురాం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మబ్బు పరశురాం మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం బాధ్యతగా భావిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. విద్య ద్వారానే గౌరవం లభిస్తుందని, విద్యార్థులందరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మబ్బు కన్నయ్య, యువజన నాయకులు మబ్బు కరుణాకర్, నక్కీర్త మహేష్, క్రాంతి కుమార్, అశోక్, కరుణాకర్, నాగేష్, నవీన్, కన్నీ అనిల్, చందు, తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ వర్ధంతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ రాజు యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రవి కిరణ్, కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, విజయలక్ష్మి, సీనియర్ నాయకులు రవితో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శీను, సాంబశివ రెడ్డి, తల్లారి సాయి, దశరథ్, నాయుడు, అనిల్, నందమూరి తారక రామారావు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా, వివేకానంద నగర్, కూకట్‌పల్లి డివిజన్‌లోని, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టీడీపీ నాయకులు, అభిమానులు, తదుపరి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్ కాంటెస్టెంట్ శ్రీరామోజు శివ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పాతూరు వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేవెళ్ల పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎస్ రాజు, సింహాచలం, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శివ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షులు హేమాద్రి నాయుడు, కూకట్‌పల్లి డివి జన్ అధ్యక్షులు వెంకటయ్య, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు సాయి రమ్, వీరితో పాటుగా వివేకానంద నగర్ డివిజన్ సభ్యులు హరిబాబు, ప్రసాద్, వీరితో పాటుగా వివిధ కాలనీలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ అభిమానులు హాజరై ఘనంగా నివాళులర్పించారు.



కూకట్‌పల్లి: విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్, ఎల్లమ్మబండ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహానికి శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరేకపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, దొడ్ల రామకృష్ణ గౌడ్‌తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, జి.భాస్కర్, షౌకత్ అలీ, మున్నా, జగదీష్, రాందాస్, మల్లేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేని కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు మౌలిక వసతులపై వినతి పత్రం అందజేశారు. దీంతో ఆయన ప్రతి ఒక్కరి సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే, నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులు వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రజలంతా ఈ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్‌తో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

బయటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ కె.భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ మజర్, హుస్సెన్ చెల్లెలు జమీరాబేగం అలియాస్ సానియా ఇంట్లో నుంచి బయటకు వెళ్లి, తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతికినా, బంధువులను విచారించిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గురుమూర్తినగర్ ప్రాంతంలో గల కమ్యూనిటీ హాల్లో గురువారం గిరినగర్, గురుమూర్తి నగర్ ఆరోగ్య ఉప కేంద్రం (పల్లె దవాఖాన) ల ఆధ్వర్యంలో ఉచిత కంటి, సాధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాపూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రముఖ కంటి వైద్య నిపుణులు కే.రమేష్ నేతృత్వంలో సుమారు 62 మంది వరకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. దీంతోపాటు ఏఎన్ఎం వైద్యురాలు సత్యజ్యోతి, ఆశ వర్కర్లు 140 మంది వరకు బీపి, షుగర్‌తోపాటు సాధారణ పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసుకున్న వారికి ప్రతి సోమవారం, శుక్రవారం షాపూర్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు నస్రీనున్నిసా, వి.మీనా, అశ్విని, లావణ్య, మల్లిక, అనురాధ, ఆసియా, రహిమ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రానగర్‌లో జలమండలి మేనేజర్ పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రా నగర్‌లో గురువారం జలమండలి మేనేజర్ రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న డ్రయినేజీ సమస్యలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...యుజీడీ పైప్ లైన్ రీ మోడలింగ్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిశోర్ గౌడ్, మోసిన్, షరీఫ్, తాజుద్దీన్, సాబేర్, రఫిక్, ఫిరోజ్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. గురువారం సుభాష్ నగర్ డివిజన్, సూరారం రాజీవ్ గృహకల్పలో నెలకొన్న డ్రయినేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం రాజీవ్ గృహకల్పలో ఎమ్మెల్సీ శంభీపూర్ సహకారంతో మంజూరైన సుమారు రూ.42 లక్షలతో నిర్మిస్తున్న (యూజీడీ)అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను స్థానికులు, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులతో కలసి పరిశీలించారు. గృహకల్పలోని 100వ బ్లాక్ సముదాయంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సమస్య విపరీతంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్పలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. డ్రయినేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కాలనీలో యూజీడీ అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తున్నట్లు సురేష్ రెడ్డి తెలిపారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు



- కార్పొరేటర్ విజయ శాంతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తాగునీటి సమస్యలపై స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదు రావడంతో ఆమె స్పందించారు. గురువారం కార్పొరేటర్, జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్‌లతో కలిసి రంగధామనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నీటి సరఫరాలో తలెత్తుతున్న సమస్యలను పరిశీలించారు. నీటి సరఫరాలో లోపాలను సరి చేయాలని జలమండలి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, రాజు, శేర్నగిరి, పరమేష్, అరుణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు గురువారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్




రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేద్దాం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రతి ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్, చంద్రబోస్ నగర్,రోడామేస్త్రీ నగర్(బి),ఎన్టీఆర్ నగర్ (బి) బేకరి గడ్డ, శ్రీరామ్ నగర్ (ఏ,బి)ఎన్టీఆర్ నగర్(ఏ)దర్బార్ మైసమ్మ బస్తీ, ఎం.ఎఫ్.ఫంక్షన్ హాల్ (శ్రీ రామ్ నగర్), లెనిన్ నగర్ గడ్డ, ఉమాదేవి నగర్, అంబేద్కర్ నగర్,చంద్ర గిరి నగర్,పెంటయ్య బస్తీ, ఇంద్ర నగర్ (ఏ,బి,) ప్రకాశం పంతులు నగర్, భవాని నగర్, ప్రొఫెసర్ జయశంకర్ నగర్, చిత్తారమ్మ దేవినగర్, పీఎం రెడ్డి నగర్, సుందరయ్య నగర్ బస్తీలలో ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరితో కలిసి కృతజ్ఞత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపేందుకు ఈ కృతజ్ఞత యాత్రను చేపట్టినట్టు తెలిపారు. మీరు అందించిన ఈ విజయంతో మరింత బాధ్యతగా మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. డివిజన్ అధ్యక్షులు విజయ రాం రెడ్డితోపాటు వీధి ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, ఆయా ప్రాంతాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



హబ్సిగూడ డివిజన్‌లో ఎలక్ట్రికల్ వైర్ల పరిశీలన

నవతెలంగాణ-ఓయు



హబ్సిగూడ డివిజన్ జెఎస్ఎన్‌ఈస్ట్ కాలనీలో ఐసీఎస్ ఈ నూతన భవన ఎలక్ట్రిక్ కేబుల్ పనులను గురువారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, వాటర్ వర్క్స్ ఎఈ ఆసిఫ్ అలీ, జీహెచ్ఎంసీ ఎఈ సాయి కిరణ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ కేబుల్ లోతు, లోపల కాంక్రీట్, బెడ్ కేబుల్, కేబుల్ కవరింగ్ పనులు ఫ్యూచర్ పబ్లిక్ సేఫ్టీ గురించి 11కేవీ ఉండడం వల్ల ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ చేతన కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

10

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శుక్రవారం | జనవరి 19 2024 | www.navatelangana.com

విద్యార్థులకు ఎన్‌సీసీ పరికరాల బహూకరణ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



యూసుఫ్‌గూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును కోరుతూ, వారికి అండగా ఉండాలని యూసుఫ్ గూడా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎన్ సీసీ పరికరాలను తన సొంత నిధులతో గురువారం అందిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పరమేశ్వరమ్మ ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నవీన్ యాదవ్‌కు పాఠశాల తర ఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఏ విధమైన అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని, అన్నింటికీ ప్రభుత్వం పై ఆధార పడకూడదని, దాతల సహాయ సహకారాలు తీసుకోవాలని హెచ్ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్‌యాదవ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.

వీర శైవ లింగయత్ లింగ బలిజలను

జాతీయ ఓబీసీ జాబితాలో చేర్చండి

- రాష్ట్ర వీర శైవ లింగయత్ లింగ బలిజ సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయ ఓబీసీ జాబితాలో వీర శైవ లింగయత్ లింగ బలిజ కులస్తులనూ చేర్చాలని రాష్ట్ర వీరశైవ లింగయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు పటోళ్ల సంగమేశ్వర్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వ రప్ప, ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రావణి, లతాలతో కలిసి రాష్ట్ర వీర శైవ లింగయత్‌లింగ బలి జసంఘల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార, ఆంగ్ల సంవత్సర డెయిరీ, క్యాల ండర్ ఆవిష్కరణకు సం బంధించిన పోస్టర్లను ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వానికి ఒకేవిజ్ఞప్తి రాష్ట్ర వీరశైవ లింగయత్ లింగ బలిజ సంఘలలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల 20వ తేదీ ఉదయం రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, బీజేపీ ఎంపీ జాతీయ ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్,ఆర్ కృష్ణయ్య,ఎంపీ బీబీ పటేల్,శివరత్న, సురేష్ షెట్గర్, సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణలు హాజరవు తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లింగ,బలిజ,వీర సేవలను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతు బంధు తక్షణమే ప్రకటించాలి



- బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు

నవతెలంగాణ-ఓయు

రైతుబంధు కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కొంత మందికి రైతుబంధు వేసి వేసి కొంత మందికి ఆపిందని, రైతులు వాటి కోసం ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యాభై రోజులు అవు తున్న రైతుకిచ్చే రైతు భరోసాకు మాత్రం నిధులు మాత్రం మంజూరు చేయడం లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పథకాల పేర్లు మారిస్తే కాదు వాటిని అమలు చేస్తేనే ప్రజలు గుర్తిస్తారని, పథకాల ప్రయోజనాల పెంపు కాదని, కనీసం ఉన్న వాటిని కొనసాగింపు అయినా చేయాలన్నారు. రాష్ట్రం ఇవ్వడానికి ఆలస్యం, నేడు రైతు బంధు విడుదలకు ఆలస్యమైన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రైతు బంధు పడుతుందో. లేదోనని అనే ప్రకటనలే తప్ప పైసలు రావట్లేదని రైతులు గోస పడుతున్నారన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రైతు బంధు నిధులు విడుదల చేయాలని, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వీధివీధిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సెగ తాకేలా గ్రావ ంగ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టి, కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వరని హెచ్చరిం చారు. లేకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మిగిలేది శూన్య హస్తమేనని ఆయన అన్నారు.

ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలి

నవతెలంగాణ-ఓయు

ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకు రావటం ద్వారా ఆధునిక విద్యావిధానాలు అందుబాటులోకి వచ్చాయని భవిష్యత్తులో డిజిటల్ విద్యకు మరింత ప్రాధాన్యం ఉంటుందని ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అభిప్రాయపడ్డారు. ఇందు కోసం అవసర మైన మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఆయన టెక్నాలజీ, ట్రెడిషన్స్, టాలెంట్‌లో తెలంగాణ ముందుందని చెప్పారు. గురువారం ఓయూ దూర విద్యాకేంద్రంలో డిజిటల్ విద్య మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ మూక్స్ అనే అంశంపై సీఈసీ, ఈఎమ్మార్సీ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశవ్యాప్త డిజటల్ విద్యా అవసరాల్లో నాలుగోవంతు తెలంగాణ తీర్చనుందని చెప్పారు. డిజిటల్ విద్య కేవలం ఉపాధికి సంబంధించింది మాత్రమే కాదని వయ స్సుతో సంబంధం లేకుండా కొత్త అంశాల్లో డిజిటల్ విద్య ద్వారా నాపుణ్యాలు సాధించవచ్చని చెప్పారు.ఓయూ ఈఎమ్మార్సీ ద్వారా డిజిటల్ విద్యావిధానానికి ప్రాధాన్యత ఇస్తున్న సీఈసీ డైరెక్టర్ ప్రొ. జగత్ భూషణ్ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్లు ఆందోళన కలిగిస్తున్నాయని డిజిటల్ విద్య డ్రాపౌట్లకు ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని సీఈసీ డైరెక్టర్ ప్రొ.జగత్ భూషణ్ నడ్డా అభిప్రాయపడ్డారు. 2035 నాటికి విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి ని 50శాతానికి పెంచాలంటే డిజిటల్ విద్య మాత్రమే పరిష్కారమని చెప్పారు. స్వయం, స్వయం ప్రభ డీటీహెచ్ ఛానళ్ల ద్వారా ఉచితంగా ఆయా విభాగాల్లో డిజిటల్ పాఠాలు అందిస్తు న్నామని తెలిపారు. సీఈసీ



రెండు దశాబ్దాల ప్రయాణం మరియు సహకారాన్ని సంగ్రహించే వీడియోను ఆయన ప్రదర్శించారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ మాట్లా డుతూ అధ్యాపకులు నూతన సాంకేతితను అందిపుచ్చుకుని డిజిటల్ టీచింగ్ అండ్ లెర్నింగ్‌కి మారాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అంతకు ముందు ఓయూ ఈఎమ్మార్సీ(ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్) డైరెక్టర్ పి. రఘుపతి స్వాగతోపన్యాసం చేశారు. విద్యార్థులకు అందించే పాఠ్యాంశాలను డిజిటలైజ్ చేసేందుకు ఈఎమ్మాఆర్సీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని విద్యార్థులకు అధ్యాపకులకు మధ్య ఈఎమ్మార్సీ అనుసంధానంగా ఉంటుందన్నారు.ఈఎమ్మార్సీ ద్వారా చేపట్టిన డిజిటల్ విద్యా ప్రాజెక్టుల వివరాలు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి 220 మంది అధ్యాపకులు నమోదు చేసు కున్నారు. ఈ కార్యక్రమానికి ఓయూ పిఆర్వో ప్రొ.ప్యాట్రిక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం, ప్రొ.రాములు, ప్రొ.రాజేంద్ర నాయక్, ప్రొ. శ్రీనగేశ్ సహా పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, ఆయా కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

అభయ హస్తం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్

నవతెలంగాణ-ఓయు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వం పదేళ్లలో ఏ సంక్షేమ ఫలాలను నిజమైన పేద వర్గాలకు అందించలేదని, కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,పైరవీకారులకు మాత్రమే అందాయని కావున సంక్షేమ పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించకుండా లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాల ఎంపిక జరపాలని నిజమైన పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ అడ్డగుట్ట కార్యదర్శి పాకాల యాదగిరి, సహాయ కార్యదర్శి రషీద్, ఖదీర్, పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ సర్కిల్-19లో అన్ని పార్టీల నాయకులతో సమావేశం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఈనెల 20, 21వ తేదీన జరిగే ప్రత్యేక సమావేశాలను ఉద్దేశించి, గురువారం జీహెచ్ ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కమల్, టౌన్ ప్లానింగ్ అధికారి రాణి, తదితర అధికారులతో కలిసి స్థానిక అన్ని పార్టీల రాజ కీయ నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎంపీ ఎలక్షన్ లకు తీసుకో వలసిన చర్యలపై, అదే విధంగా ఎమ్మెల్యే ఎలక్షన్ అనం తరం తిరిగి నూతన ఓటర్ల చేరికలు, ఓటర్ల జాబితాలో సవరణలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని విషయాలపై అన్ని పార్టీల నాయకులతో చర్చించినట్లు తెలిపారు. బీఎల్‌ఓలు సూపర్‌వైజర్లు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమి వేసే నిలయంగా

'బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి'







- ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి

నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాన్సర్ మహమ్మారితో ఏ కుటుంబం బాధపడొద్దనే సదుద్దేశంతో క్యాన్సర్ ఆస్పత్రి రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో క్యాన్సర్ మహమ్మారిని తరిమేయటానికి బసవతారకం ఇండో అమెరికన్ ఆస్పత్రిని నిలయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి తెలిపారు. గురువారం బంజారాహిల్స్ ఆస్పత్రి ఆసుపత్రి ఆవరణలో బసవతారకం దంపతుల విగ్రహాలకు ఆసుపత్రి వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు 28 వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సం దర్భంగా ఆమెతో పాటు సంస్థ యాజమాన్యం, సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులు అర్పి ంచారు. అనంతరం నారా బ్రాహ్మణి క్యా న్సర్ మహమ్మారితో పోరాడుతున్న చిన్నారులతో వార్డు లో పర్య టించి వారికి అందిస్తున్న వైద్య వాసతులను అడిగి తెలుసుకుని వారిలో ఉత్తేజాన్ని నింపారు. అలానే వారి తల్లితండ్రులతో పిల్లల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్గీయ నందమూరి తా రక రామారావు ఆశయాల కనుగుణంగా పిల్లల బాగోగుల కోసం వారు చేస్తున్న పోరాటంలో అండగా నిలుస్తామనే భరోసాను ఇచ్చా రు. ఈ కార్యక్రమాలలో ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మ ణి, ట్రస్టు బోర్డు సభ్యులు జేఎస్ఆర్ ప్రసాద్, సీఈఓ డా.కూరపాటి కృష్ణయ్య, ఎండి, డా.టి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఎస్, డా.ఫణి కోటే శ్వం రావు, అసోసియేట్ డైరెక్టర్యాడ్ లైఫ్ అకడమిక్స్ డా.కల్పనా రఘునాథ్లతో పాటూ పలువురు వైద్యులు, నర్సింగ్ పారా మెడికల్ సిబ్బంది,రోగులు వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయు

ఎన్టీఆర్ సుపరిపాలనధ్యక్షుడు, నూతన సంస్కరణలకు అధ్యులని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింతగణేష్, ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్ ప్రొ.అర్జున్‌రావు కుతాడిలు అన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబునాయుడు ఫ్యాన్స్ అసోసియే షన్ జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థక అధ్యక్షుడు ఎన్టీఆర్ 28వ, వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీబీఎన్ ఫ్యాన్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు తలారి.శ్రీనివాసరావు, నేతలు మంద వెంకట స్వామి, పీవీ.విజయ్ కుమార్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా, ఫిల్మ్ నగర్‌లో నందమూరి తారక రామారావు విగ్రహానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నందమూర్తి తారాక రామారావు కీర్తిని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ కుమార్తె సుహాసిని, మాజీ కార్పొరేటర్ సూర్య నారాయణ, నాయకులు కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

అంతర్జాతీయ రేసింగ్‌కు సిద్ధం

- కంకణాల స్పోర్ట్స్ గ్రూప్

నవతెలంగాణ-బంజారాహిల్స్



మొట్టమొదటి ఎఫ్ఐఎం-లైసెన్స్ కలిగి అంతర్జాతీయ పోటీలో పాల్గొనే మొదటి భారతీయ జట్టుగా రేసింగ్‌లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని, భారతదేశ మొట్టమొదటి గ్లోబల్ ఇండి "పెండెంట్ మోటార్‌స్పోర్ట్ టీమ్ అయిన (ఐఎన్‌డీఈ) రేసింగ్‌ను కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ఐఎన్‌డీఈ రేసింగ్ వ్యవస్థాపకుడు అభిషేక్ రెడ్డి కంకణాల అన్నారు. గురువారం బంజారా హిల్స్ తాజ్ డెక్కన్ హెూటల్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు రేసింగ్ వ్యవస్థాపకుడు అబి. షేక్‌రెడ్డి కంకణాల, మహిళా అథ్లెట్ ఐశ్వర్య పిఎస్ఎ, ఎంఈ ఎక్స్‌ప్లోర్ సహ వ్యవస్థాపకరాలు కరీనా ముంట్లు భాగ స్వామ్యతో పోస్టర్‌ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయులను గర్వించేలా చేయాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఒక ప్రత్యేకమైన అవకాశమని, ఫిబ్రవరి నుండి నవంబర్ వరకు జరిగే సీజన్-2 ప్రతిరౌండ్‌లో పాల్గొనేందుకు జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌లలోని జరిగే ఈ రేసింగ్ సవాల్‌తో కూడిన ట్రాక్‌లను అధిగమించి,భారతదేశానికి చేరుకోవడంతో ముగుస్తుందన్నారు. టీమ్ లైనప్‌లో టూ వీల్ మోటార్ స్పోర్ట్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలిచిన ఆసియాలో మొదటి మహిళా అథ్లెట్ అయిన ఐశ్వర్య పిఎస్ఏ గత సీజన్‌లో గెలవడం చాలా అద్భుతంగా ఉందని, ఇప్పుడు ఈ పోటీలో ఈ కొత్త జట్టుతో దానిని పునరావృతం చేసే అవకాశాన్ని పొందడంతో పాటు ఒక ప్రాజె క్ట్‌లో, భారతదేశంలో లింగ సమానత్వాన్ని చాటిచెబుతున్న జట్టులో భాగమైనందుకు సంతో షంగా ఉందని, ఈ అసమానమైన సామర్థ్యం ఉన్న దేశంలో మోటార్‌స్పోర్ట్స్‌కు ప్రాచుర్యం పెంచ డానికి ప్రయత్నిస్తున్నానని వారు తెలిపారు. భారతదేశానికి చెందిన అగ్రగామి మోటా ర్‌స్పోర్ట్ జట్టు మాతో ఉండడం ఇ-మొబిలిటీ, ఎలక్ట్రిక్ మోటార్ స్పోర్ట్ ల ప్రచారానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందన్నారు. డిమాండ్‌తో కూడిన కోర్సులను నేర్చుకోవడానికి, తమ పనితీరును మెరుగుప ్రచడానికి ఇది ఎంతో సహాయపడుతుందని ఈ సందర్భంగా వారు వివరించారు.

రామమందిరం అంశాన్ని రాజకీయం చేయడం సరికాదు

- అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జి దేవదాసి మున్షీ



నవతెలంగాణ-బేగంపేట

అయోధ్య రామ మందిర విషయంలో ఎవరి విశ్వాసాలు వాళ్లకు ఉంటాయని, అయోధ్య రామ మం దిరం అంశాన్ని రాజకీయం చేయడం సరికాదని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జి దేవదాసి మున్షీ స్పష్టం చేశారు. రామ మందిరం దర్శించుకోవడానికి ప్రత్యేకమైన రోజు ఏమీ ఉండదని ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు రామ మందిరాన్ని దర్శించుకున్నారని ఆమె వెల్లడించారు..భాజపా పాలనలో భారతదేశం ప్రమాదపు అం చున ఉందని, ముఖ్యమైన ఈ ప్రమాదం నుండి బయటపడేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని మైనార్టీలు నమ్ముతున్నట్లు ఆమె వెల్లడించారు.. సికింద్రాబాద్‌లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ నాయకుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. క్రైస్తవ నాయకులు బిషప్ లు కాంగ్రెస్ పార్టీ పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తెలంగాణలో 17 స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి

- పలుప్రాంతాలల్లో అన్నదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని వాడవాడలో ఘనంగా నిర్వహించారు. గురువారం హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మున్సిపల్ డివిజన్లో నాయకులు, కార్యకర్తలు పతాకావిష్కరణ, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్లు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా పూలమాల వేసి నివాళు లర్పించారు. జోహార్ ఎన్టీఆర్, ఎన్టీఆర్ అమర్ హై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నాయకులు నల్లెల్ల కిషోర్, వంశీ కష్ణ, ఎం.నర్సింహులు ఆధ్వర్యంలో ఫిల్మ్ నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా సేవా దక్పథంతో పనిచేస్తోందన్నారు. సేవా భావంతో ఉండడమే తెలుగుదేశం పార్టీ ఆదర్శమని తెలి పారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ఉండడమే తెలుగుదేశం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్యునికి రాజకీయ భవిష్యత్తును కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే నని గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేసిన ఏకైక నాయకుడు ఎన్టీ రామారావే అని కొనియాడారు. ఎన్టీఆర్ హయాంలోనే దేశంలో అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాయని, సంక్షేమ పథకాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రెండు రూపాయలు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, సగం ధరకే కరెంటు, ఆడబిడ్డకు ఆస్తిలో సగభాగం, దున్నే వాడిదే భూమి ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ ప్రారంభించినవేనన్నారు. పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆదర్శాల కోసం అందరూ కషి చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, జి.యాదగిరి రావు, భవాని శ్రీనివాస్, పుప్పాల బాలకష్ణ, శ్రీనివాస్ గౌడ్, ఎస్.ప్రకాష్, ఓ.వెంకటేష్, యువత శ్యామ్ సుందర్, వంశీకష్ణ, ప్రదీప్ గౌడ్, సత్య నారాయణ, భాను ప్రకాష్, కిరణ్, సాయి, రాజు, సుధాకర్, శ్రీనివాస్ నాయి, యాదగిరి, మాసారం ప్రవీణ్, ఆటో సలీం, గోవింద్, బి.మల్లేష్, షేక్ సలీం, శ్రీనివాసులు, బాలయ్య, ఎం. సాయి కుమార్, పి.బీరప్ప, సాయి చరణ్, పాల్గొన్నారు.

29 నుంచి ఉచిత ఇంగ్లీష్ గ్రామర్ క్లాసులు : డా.కొండ

నవతెలంగాణ-ఓయు

సివిల్ సర్వీస్ అకాడమీ ఓయూ ఆధ్వర్యంలో ఉచిత ఇంగ్లీష్ గ్రామర్ క్లాసులు 29 నుంచి ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్, సివిల్ సర్వీస్ అకాడమీ, ఓయూ డా.కొండా. నాగేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీస్ అకాడమీ అడ్వైజరీ కమిటీ నిర్ణయం మేరకు ఓయులో చదు వుతున్న అందరి విద్యార్థుల ఉపయోగం కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఇంగ్లీష్ గ్రామర్, వెకాబులరీ ,కమ్యూనికేటు స్కిల్స్ తరగతులను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ తెలి పారు. 29 ప్రతిరోజు ఉ.6:30 నుండి 8:00 వరకు సివిల్ సర్వీస్ అకాడమీ బిల్డింగ్ లో తరగ తులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన అప్లికేషన్ను ఓయూ వెబ్‌సైట్‌లో డైన్‌లోడ్ చేసుకొని కార్యాలయంలో 24న సాయంత్రం 5గం.లోపు సమర్పించాలని కోరా రు. విద్యార్థిని,విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని, రానున్న నోటిఫికేషన్‌లలో విజయం సాధించాలని డాక్టర్ కొండా ఆకాంక్షించారు.

20 న అమెరికా అడ్మిషన్ డే

యూని ఎక్స్‌ఫర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్



యుఎస్ఏ దేశాలలో ఉన్నత విద్యను అభ్య సించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్‌ఫర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో 20న సోమాజిగూడలో యుఎస్ఏ అడ్మిషన్ డేను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యుఎస్ఏ, కెన డా, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒకసువర్ణ అవకాశం అని అన్నా రు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్‌మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్‌మెంట్స్, స్కాలర్‌సిప్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతి నిధులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలి పారు. మరిన్నివివరాల కోసం9912328645 నెం.ను సంప్రదించాలని కోరారు.

ఎగ్జిబిషన్లతో చేనేత కారులకు ప్రోత్సాహం



నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరంలో కొలువుదీరుతున్న ఎగ్జిబిషన్లతో చేనేతకారులకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రము ఖ గాయకురాలు సరేగమపా లక్ష్మీ గాయత్రి వేదాంతం అన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను నిర్వాహకులు జయేష్తోతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెం దిన హస్త కళాకారుల రూపొందించిన చేనేత వస్త్రాలు కళాఖండాలను ఇందులో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. కళాకారులు రూపొందించిన వస్త్రాలను నేరుగా విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. వారు ఆర్థికంగా బలపడ తారన్నారు. 24వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నవతెలంగాణ-హయత్ నగర్

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. రాబోవు వేసవి ఏర్పడిని తట్టుకుని నిరంతరం, నాణ్యమైన విద్యుత్ అందిచ్చుటలో భాగముగా విద్యుత్ మారమ్మత్తులు, చెట్టు కొమ్మల తొలగింపు కార్యక్రమం ఉన్నందున ఈ కింది కాలనీ లలో విద్యుత్ అంతరాయం కలుగునని చెప్పారు. సమయం 2:30 నుంచి 5:30 వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

11కేవీ వీ-గార్డ్ ఫీడర్.. ప్రాంతాలు : వంబేయ్ కాలనీ,ఏకలవ్య నగర్ ,డబల్ బెడ్ రూమ్ హౌస్ , మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్ ,సాయి సప్తగిరి కాలనీ ,సాయినగర్ కాలనీ ,ప్రశాంత్ నగర్

11 కేవీ శ్రీనివాస కాలనీ ఫీడర్.. ప్రాంతాలు : విశాలాంధ్ర కాలనీ ,లక్ష్మి నగర్ ,సాయి భవాని నగర్, బాలాజీ నగర్, నాగార్జున కాలనీ,

11 కేవీ రాక్ హిల్స్ ఫీడర్..ప్రాంతాలు : రాక్ హిల్స్ కాలనీ ఇంద్ర ప్రస్థ కాలనీ ,జానప్రియ ఎంక్లవే ,రాకటౌన్, నాగార్జున కాలనీ, సాయి సప్తగిరి, వెంకటరమణ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

క్రీడలు దృఢత్వాన్ని ,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లో కుత్బుల్లాపూర్ ముస్లిం మేనేజ్ మెంట్ స్కూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 3వ మౌలానా ఆజాద్ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్‌ను స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఈ ప్రాంత, రాష్ట్ర, దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ ఎస్. కమలాకర్, మూసా ఖాన్, చిన్నా చౌదరి, వహీద్, అధ్యక్షుడు అల్తాఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముంతాజ్ అలీ, కోశాధికారి సయ్యద్ జాహెద్ అలీ, ఎండీ.ముబాషీర్, అన్వరుద్దీన్, బిలాల్, అలీమ్‌ఖాన్, సులేమాన్ పాల్గొన్నారు.

భార్యను చంపిన భర్తకు ఉరిశిక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఇమ్రాన్

నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. భార్యను చంపిన కేసులో నిందితుడికి మరణశిక్ష విధించింది. గురువారం డీసీపీ సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం.. భవాని నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఇమ్రాన్ కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతని భార్య నాషిమ్‌పై అనుమానం పెంచుకున్న నిందితుడు అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. అడిగినంత కట్నం ఇవ్వకుంటే మరో పెండ్లి చేసుకుంటానని ప్రతీరోజు చితకబాడేవాడు. 6- 1 - 2019న కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి వెళ్లిన విషయాన్ని గమనించిన నిందితుడు సుత్తి, స్క్రూల్ డ్రైవర్‌తో భార్య కండ్లల్లో , మెడ, తలపై దారుణంగా దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవాని నగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు. అన్ని కోణాల్లో విచారించిన నాంపల్లి కోర్టు తాజాగా నిందితుడికి మరణశిక్షతోపాటు రూ. 10,000 జరిమానా విధించింది.

డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు టీఆర్‌సీపీటీయూ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ (టీఆర్‌సీపీటీయూ) విజ్ఞప్తి చేసింది. గురువారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను టీఆర్‌సీపీ టీయూ రాష్ట్ర అధ్యక్షులు కె. సతీష్ కుమార్, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి హరికృష్ణ, కమిటీ సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రవాణా రంగ సమస్యలతో పాటు డ్రైవర్ల ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరిం చారు. గ్రీన్ టాక్స్, బార్డర్ టాక్స్‌లను తగ్గించాలని, రిసిప్రోకల్ ఒప్పందాన్ని పునరుద్ధరించాలని కోరారు. బ్యాడ్జ్ కలిగిన ప్రతీ డ్రైవర్ కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని, రద్దు అయిన తెల్లరేషన్ కార్డులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. పరివాహన్‌లో తెలంగాణ వాహనాల వివరాలు పొందు పర్చాలని, బ్యాడ్జ్ రెన్యూవల్, కొత్త బ్యాడ్జ్‌లను ఇవ్వడానికి నామమాత్రపు రుసు ముతో క్యాంపుల ద్వారా ఇవ్వాలన్నారు. బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. న్యాయం చేస్తానని హామీచ్చినట్టు వారు తెలిపారు.

ద్విచక్రవాహనాల దొంగలు అరెస్ట్

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు ద్విచక్ర వాహన దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ ఏసీపీ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చాంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు మైనర్లు కాగా మిగతా ముగ్గురు మహమ్మద్ అజీజ్ గోల్కొండ నివాసి, మహమ్మద్ షరీఫ్ చంద్రయాణగుట్ట నివాసి. ఇండ్ల ముందు పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను ముగ్గురు లక్ష్యంగా చేసుకొని వాహనదారులు లేని సమయంలో మహమ్మద్ అజీజ్ రెక్కీ నిర్వహించి మమ్మద్ షరీఫ్ కు సమాచారం అందించేవాడు. ఈ మేరకు జానీ పాషా వాటిని చాకచక్యంగా దొంగిలించేవాడు. వాహనాలను అమ్మి వచ్చిన వస్తు డబ్బుతో జల్సాలు చేసుకుంటున్నారు. మొత్తం వీరి దగ్గర నుంచి ఆరు బైక్లను స్వాధీనం చేసుకున్నారు. చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు, గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి కాగా వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. ఈ కార్యక్రమంలో చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్ ఏసీపీ మనోజ్ కుమార్‌తో పాటు ఎస్ఐలు, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-హయత్ నగర్

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 5 రోజుల జైల్ శిక్ష విధించినట్టు ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు వెల్లడించారు. ఎల్బీ నగర్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో భాగంగా అలకాపురికి చెందిన గోన అబ్రహం మద్యం సేవించి వాహనం నడుపుతూ 5వ సారి పట్టుబడ్డాడు. గురువారం ఎల్బీ నగర్ 6వ స్పెషల్ ఎంఎం కోర్ట్ జడ్జి మంజుల ఆదేశాల మేరకు నిందితుడికి 5రోజుల జైలు శిక్ష విధించారు.

INTHE COURT OF THE HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL METROPOLITAN MAGISTRATE AT MEDCHAL O.S.NO 324 OF 2020.

Between:
NCL BUILDTEK LIMITED
Rep by its authorised person
Office at 10-3-162, NCL Pearl, 5th Floor, Opp. Hyderabad Bhawan (Near Rail Nilayam), Sarojini Devi Road, East Marredpally, Secunderabad- 500026. Plaintiff
AND
Ashok Kumar Boppana S/o. B. Rama Mohan Rao M/s. Nidhi Constructions, Office at Flat No. 302, Plot No.100 and 101, Hari Hara Heavens, KTR Colony, Road No. 5, Balaji Nagar, Nizampet Village,Kukatpally, Quthbullapur Mandal, Medchal - Malkajgiri District – 500090. Defendant
To,
Ashok Kumar Boppana S/o. B. Rama Mohan Rao M/s. Nidhi Constructions, Office at Flat No. 302, Plot No.100 and 101, Hari Hara Heavens, KTR Colony, Road No. 5, Balaji Nagar, Nizampet Village, Kukatpally, Quthbullapur, Mandal, Medchal-Malkajgiri District – 500090.

WHEREAS the above mentioned plaintiff i.e NCL BUILDTEK LIMITED has filed a suit against you for recovery of money and you are hereby required to appear before this court on 06-02-2024 at 10:30 A.M in person or through an Advocate duly instructed by you and your are required to produce on that day all the documents upon which you intent to rely in support of your defence, failing which the matter will be determined in your absence.

By order of the Court.

S. Ajay Kumar - Advocate
Office at:
1-1-700/B/9, Gandhi Nagar, Hyderabad.
9849184616.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN:MACT (III ADDL.DISTRICT JUDGE) AT : NALGONDA O.P.No.647 Of 2018

Between: M.Mallaiah --Petitioner/Claimant
AND
T.Satti Babu & others --Respondents/Respondents
To
R-1. Taladi Satti Babu, S/o.Subba Rao, age:43 Years, R/o.H.No.8-3-228/1280/242, Jawahar Nagar, Yousufguda, Ameerpet, Hyderabad- 500045 (occ:Driver of Car Bearing No.TS-07-EU-9339)

NOTICE

Take notice the petitioner in the above O.P. filed claim petition for compensation on account of injuries sustained by the petitioner in a motor accident, and your name has cited as Respondent No.1 and the said matter stands posted on 25-01-2024.

Hence you are hereby called upon to appear before the above Hon'ble Court on 25-01-2024 by 10:30.a.m, either in person or through a pleader, in case of failing which the matter will be determined in your absence.

(BY ORDER OF THE COURT)
PAJJURI SWAMY GOUD
PAJJURI INDIRA
ADVOCATES-NALGONDA
Cell : 9290960960.

IN THE COURT OF THE HON'BLE V Addl Junior Civil Judge Cum- V Addl Metropolitan Magistrate, AT : LB Nagar O. S. No: 351 of 2020

Between :
State Bank of India ...Plaintiff
AND
Lingala Sumanth Kumar Goud & another ...Defendant
To
1) Lingala Sumanth Kumar Goud, S/o L. Sasi Kumar Goud, Aged: Major, Occ: student, R/o H.No. 10-71/2, New Gaddiannaram, Hyderabad-500050.
2) L. Sasi Kumar Goud S/o. Aged: Major, Occ: R/o H.No. 10-71/2, New Gaddiannaram, Hyderabad-500050.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 02.02.2024. Hence your are hereby directed to appear before the said court on 02.02.2024 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22,
Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-500068.

IN THE COURT OF THE HON'BLE IInd JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT AT : HYDERABAD O. S. No: 1014 of 2020

Between :
State Bank of India ...Plaintiff
AND
Bhimavarapu Padma ...Defendant
To
Bhimavarapu Padma W/o
Plot.No.04, Street No.188, 190, 1, Mallampet, Bhachupally
PVR MSMI Ranga Reddy District.

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 31.01.2024. Hence your are hereby directed to appear before the said court on 31.01.2024 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //
B. Sriram Kartik,
S Kishore,
Advocates,
Plot No.22,
Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-500068.

IN THE COURT OF THE HON'BLE III ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD EP NO. 41 OF 2023

Between:
HDFC Bank, Rep. by its Authorized Officer, Hyderabad. ...Decree Holder
And
Sakesh Kumar M ...Judgement Debtor
To,
Sakesh Kumar M, R/o. Flat No. 305, Gayatri Vihar Apartments, Margadarsi Colony, Road No. 3, Kothapet, Hyderabad. ...Judgement Debtor

Please take notice that the Decree Holder has filed the above suit for recovery and the same is coming for your appearance on **30-01-2024.** You are hereby directed to appear before the Hon'ble III Addl Chief Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **30-01-2024** at 10.30 AM, failing which the matter will be decided in your absence.

"By order of the Court"
M.V. Kini & Co.,
Advocates & Solicitors,
Office at H. No. 1-8-308/5/1,
No. 301 & 302, 3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad - 500016.

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE - CUM - ASSISTANT SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL O.S.NO. 261 OF 2018

BETWEEN:
M/S. Victory Avenue Pvt.Ltd., ... Plaintiff
AND
Suresh Narayan Mathur & another ....Defendants
To
1. Suresh Naraayan Mathur, S/o. Late. Sai Sadguru Narayan Aged about 79 Years, Occ: Scientist, R/o. H.No.32, Lic Colony, Lower Tank Bund, Hyderabad.
2. Rukhya Fatima, W/o. Late. Diyant Hussain, Aged about Major, Occ: House wife, R/o. Flot No.401, West Park, AC Guards, Hyderabad.

Please take notice that the Plaintiff have filed above present suit against you for Declaration. The case is stands posted for your appearance on 25-01-2024 at 10.30 A.M. before the Hon'ble Court. As such you are hereby required to appear either in person or through Advocate, failing which the matter will be decided as per law.

//BY ORDER//
Sd/- Mungi Jayapal Reddy
Advocate
O/o. 1-29/2/1, Narsingi Village
Near P.S. narsingi, Machirevul X Road,
Beside Govt. Hospital,
Gandipet Mandal,
Rangareddy District.
Cell : 8297011882

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో ఐ.పి.నెం.9/2019

1.కొండబోలు శివరంజని, భర్త రవిశంకర శ్రీనివాసరావు, హిందువు, వయస్సు 43 సం॥లు, వ్యాపారం, సాకిన్: డోర్ నెం.3-50,చింతలపూడి గ్రామము, పొన్నూరు మండలం,గుంటూరు జిల్లా.
2.కొండబోలు శివరామయ్య, S/o.వీరయ్య, హిందువు, వయస్సు 73 సం॥లు, వ్యవసాయం, సాకిన్: చింతలపూడి గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
3.మన్నే రవీంద్రబాబు, S/o. సత్యన్నారాయణ, హిందువు, వయస్సు 67 సం॥లు, బియ్యం వ్యాపారం,సాకిన్: చింతలపూడి గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
...పిటీషనర్లు.

ఎదిరి

1.కంఠమనేని వెంకటరమణ,S/o. గోపాలరావు, హిందువు, వయస్సు 50 సం॥లు, ప్రప్రయిటర్, శ్రీ హేమంత్ బాయిస్ హాస్టల్, లక్ష్మీ పిల్లల ఆసుపత్రి వద్ద, హనుమాన్ నగర్, చైతన్యపురి, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాదు, తెలంగాణా రాష్ట్రం.
2.రామినేని శ్రీధర్, S/o. సుబ్బారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, వ్యవసాయం & వ్యాపారము, సాకిన్: చింతలపూడి గ్రామము, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
...రెస్పాండెంట్లు.

1వ రెస్పాండెంట్, శ్రీ కంఠమనేని వెంకటరమణ, S/o.గోపాలరావు, హిందువు, వయస్సు 50 సం॥లు, ప్రప్రయిటర్, శ్రీ హేమంత్ బాయిస్ హాస్టల్, లక్ష్మీ పిల్లల ఆసుపత్రివద్ద, హనుమాన్ నగర్, చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు, తెలంగాణా రాష్ట్రం.

పై నంబరుగల పిటీషన్ ఐ.పి.9/2019ని పిటీషనరు 1వ రెస్పాండెంట్ అయిన మిమ్ములను దివాలాదారునిగా ప్రకటించమని కోరుతూపై పిటిషన్ ను దాఖలుచేసి యున్నారు. పై పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన కంఠమనేని వెంకటరమణ అనే మీరు శ్రీ కోర్టువారి ద్వారా మరియు పోస్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకొనక అలక్ష్యము చేయుచున్నందున శ్రీకోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీచేయు నిమిత్తము పై పిటిషనును ది.06.02.2024కి వాయిదావేసినారు. కావున మీరు ది.06.02.2024న ఉదయం 10.30 గం॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల శ్రీ కోర్టువారు విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ పరచడమైనది.

వాయిదా తేది : 06.02.2024.
బాపట్ల,
తేది .01.2024.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఇట్లు
పట్టికూటి లీలాప్రసాద్, అడ్వకేట్,
పొన్నూరు, సెల్: 9177443303

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR I.A.No. 1548 OF 2018 IN O.S.No. 1544 of 2015

Between:
K.Srinivasa Rao ...Petitioner/ Plaintiff
AND
T.Pradeep & another ...Respondents/Defendants
To
T. Himabindu D/o. Karthike Sharma Aged about 40 years, occ: House wife, R/o. District Cooperative Audit Office, Old Bus Stand Opp, Janatha Bazar, Chittor District, A.P. Presently residing at Hyderabad (Not known) ...Respondent/Defendant No.2

NOTICE

Please take Notice, that the above case is filed by the petitioner/plaintiff against the Respondents /Defendants and the suit for Recovery of money in I.A.No. 1549/2018 in O.S.No. 1544/ 2015 and the same stands posted to 25.01.2024 for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble IV Addl. Senior Civil Judge R.R.District, at L.B.Nagar and otherwise the case will be decided as per law. Hence this Notice.

[By Order of the Court]
T. RANI YADAV
ADVOCATES
#D6-3-778/37/10, E.R.P. Towers
Ameerpet, Hdyerabad
Mobile No. 9177719143

IN THE COURT OF THE HON'BLE ADDL.JUNIOR CIVIL JUDGE, R.R.DIST, AT: HAYATHNAGAR. O.S.NO. 296 OF 2023

Between:-
1. Ramineni Venkata Rama Rao S/o Seetaramaiah, Aged about 62 Years, Occ. Business, R/o. H.No.27/30/2, Nazarpeta, Tenali, Guntur District, A.P.
2. Budamagunta Bhoopaiah Chary S/o. Pedda Bhoopaiah Chary aged about 66 Years, Occ. Business, R/o. H.No.9-254, Afghan Street, Suloorupeta, Nellore District.A.P. .....Plaintiffs
AND
Potluru Krishna Kumari W/o late Brahmaiah Aged about 84 Years, Occ. Household, R/o. Flat No.307, Vijayashree Apartments, Ameerpet, Hyderabad-500073. .....Defendant
To,
Potluru Krishna Kumari W/o late Brahmaiah Aged about 84 Years, Occ. Household, R/o. Flat No.307, Vijayashree Apartments, Ameerpet, Hyderabad-500073. ....Defendant

NOTICE

Please take notice that, the above named Plaintiffs have filed the above suit for Specific Performance of Agreement of Sale dt. 08-02-2022 in respect of suit schedule property i.e., undivided half share i.e., land admeasuring Ac.02-00 Gts in Sy.No.150/A situated at Abdullapur Village, Abdullapurmet Mandal, the then Hayathnagar Mandal, Ranga Reddy District., against you for your appearance and make it convenient to appear before the Hon'ble Court through a person or through an Advocate on **29-02-2024 at 10:30 A.M.,** failing which the matter will be decided on merits.

(By Order of the Court)
M/s. P.Sreeram Reddy
Advocate
8-7-94/9, 1st Floor, Dwaraka Nagar Colony, Z.P.Road, beside Smart, Hasthinapuram, R.R.Dist-79. Ph.No.9848996117
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT: L.B.NAGAR O.S.No. 633 of 2023

Between:
Punit Patel and Others .....PLAINTIFFS
AND
1.The Tahsildar, Sarornagar Revenue Mandal, Ranga Reddy District.
2.All Concerned ....DEFENDANTS
To
All concerned

NOTICE

Whereas the above named plaintiffs have filed above suit for Declaration to declare the plaintiff as Legal Heirs of Late.Smt.Jagruti Patel who expired intestate **on 23.08.2023**, the matter is posted for any claims or objections from any concerned. Hence if any person is/are any having claims or objections they may be appear before the above Hon'ble Court **on 02.02.2024 at 10.30 A.M**, either in person are through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in your absence.

//By Order of the court//
P.R.B.Chary
Advocate
Flat No.402,Sri Rama Enclave,
Kachiguda, Hyderabad.
Cell: 9849502859

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE (MACT), CITY CIVIL COURT : AT: HYDERABAD. M.V.O.P.No. 1456 of 2023

Between:-
Salima Sultana and others. ...Claimants
AND
Athinarapu Ganesh and others. ...Respondents

NOTICE

To,
Athinarapu Ganesh S/o Athinarapu Laxman, aged: Major, Occ: Owner of Tipper bearing No. TS 07 UB 8105, R/o H.No.1-5-88, Chethana Housing Colony, Old Alwal, Medchal/Malkajgiri District-500 010, T.S. ...Respondent No.1

Whereas, the petitioners filed the above petition for grant of compensation on the account of death of Abida Banu W/o Late Mohd. Yousuf in an accident occurred on 13-01-2023, near Rasoolpura Metro Station, Begumpet, Hyderabad, T.S., in the limits of P.S. Begumpet, against you and others and the said case is now stands posted on 30-01-2024 for your appearance.Hence, you are hereby informed to appear before this Hon'ble Court on 30-01-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will de decided ex-parte as per law.

(By order of the Court)
(M.S.KHAN)
Advocate.
#H.No.11-6-618, Criminal Court Road,Nampally, Hyderabad.
Cell: 98495 90550.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERBAD O.S.No. 907 OF 2023

BETWEEN:
1.Smt.P Kamalamma W/o.Late Pinzarla Venkatesh Yadav Aged 62 years, Occ: Housewife
2.Sri P.Dayakar Yadav. S/o Late Pinzarla Venkatesh Yadav Aged 38 years,
3.P.Bhagya Laxmi D/o Late Pinzarla Venkatesh Yadav Aged 36 years
4.P.Mahender Yadav S/o. Late Pinzarla Venkatesh Yadav Aged 35 years.
5.P.Naresh Yadav S/o Late Pinzarla Venkatesh Yadav Aged 33 years. All R/o.H.No.1422, Pioneer Bazar, Bolarum, Secunderabad, Telangana State
6.Smt.G Pushpa Latha D/o Late Pinzarla Venkatesh Yadav & W/o G.Raju, Aged 34 years, R/o.H.No. 17-7-349. Brahmanwadi, Yakut pura, Charminar, Hyderabad.
...Plaintiffs No.1 to 6
AND
1.The Tahsildar Trimulgherry Mandal Secunderabad, Hyderabad (D)
2.All concerned ...Defendants

NOTICE/SUMMONS

Please take notice that the Plaintiffs above named have filed suit for declaration of Legal Heirs by seeking declaration that they are the only Legal Heirs of Late Pinzarla Venkatesh Yadav who expired **on 01-11-2020.** It is hereby summoned that General Public, or any person/s or institution/s that if they have any objections, claims, demands or whatsoever they are directed to appear before The Hon'ble XI Junior Civil Judge, CCC at Secunderabad **on 19-01-2024, at 10:30 AM** and submit their objections either in person or through Advocate by producing evidence/documents in respect of their claim or else the matter will be proceeded exparte

//By The Order of Hon'ble Court//
Sd/ -
B.Ramesh
Advocate
H.No.1-31-348, Indira Nagar
Kanajiguda, Secunderabad
Cell No. 9391379566

IN THE COURT OF THE DISTRICT JUDGE AT NIZAMABAD. O.S.No. 15 of 2023

Between:
Gajawada Agamaiah ..**Plaintiff**
and
Madam Ramchander Reddy ...**Defendant**
To,
Madam Ramchander Reddy S/o. M.Samada Reddy, aged about 63years, Occupation: Retired LIC Employee Pres ently residing at Plot No.16, D-Block, 6-76/D/16, Dollar Hills, Puppalaguda, Hyderabad.

Whereas the above named Plaintiff filed the above suit FOR RECOVERYOF AMOUNT BY SALE OF THE MORTGAGED PROPERTY against you. The case is posted to **29-01-2024** for your appearance. You are hereby required to appear either in person or through an advocate before the said court on **29-01-2024 at 10.30 A.M** failing which the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
K. KISHORE REDDY,
ADVOCATE, NIZAMABAD.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR I.A.No. 1549 OF 2018 IN O.S.No. 1544 of 2015

Between:
K.Srinivasa Rao ...Petitioner/ Plaintiff
AND
T.Pradeep & another ...Respondents/Defendants
To
T. Himabindu D/o. Karthike Sharma Aged about 40 years, occ: House wife, R/o. District Cooperative Audit Office, Old Bus Stand Opp, Janatha Bazar, Chittor District, A.P. Presently residing at Hyderabad (Not known) ...Respondent/Defendant No.2

NOTICE

Please take Notice, that the above case is filed by the petitioner/plaintiff against the Respondents /Defendants and the suit for Recovery of money in I.A.No. 1549/2018 in O.S.No. 1544/ 2015 and the same stands posted to 25.01.2024 for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble IV Addl. Senior Civil Judge R.R.District, at L.B.Nagar and otherwise the case will be decided as per law. Hence this Notice.

[By Order of the Court]
T. RANI YADAV
ADVOCATES
#D6-3-778/37/10, E.R.P. Towers
Ameerpet, Hdyerabad
Mobile No. 9177719143

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ బరోడా, కె.పి.హెచ్.బి.కాలనీ బ్రాంచ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ బ్యాంక్ వారు ఈ క్రింది ఆస్తిని అంగీకరించాలని భావిస్తున్నారు. మెస్సర్స్ సి.హెచ్.గౌరీ శంకర్ ఇన్‌ఫ్రా బిల్డ్ (ఇండియా) ప్రైవేట్ లి., శ్రీ సి.హెచ్. గౌరీ శంకర్ తండ్రి సి.హెచ్. భాస్కర్ రావు గారు ప్రాతినిధ్యము వహిస్తున్నారు మరియు ఋణం మరియు క్రెడిట్ సదుపాయానికి సెక్యూరిటీగా ఉన్నారు.

కింద పేర్కొన్న ఆస్తిపై ఎవరైనా ఏదైనా హక్కు/ టైటిల్ / వడ్డీ క్లెయిమ్‌లు పొందినట్లయితే, వారు తమ దావాను ధృవీకరించడానికి అవసరమైన రుజువుతో పాటు 7 రోజుల్లోగా బ్యాంక్‌ని సంప్రదించాలని సూచిస్తున్నారు.

7 రోజుల్లోగా ఎలాంటి స్పందన రాకపోతే, ఆస్తి ఎలాంటి ఛార్జీ / క్లెయిమ్ / భారం లేకుండా ఉంటుందని భావించబడుతుంది మరియు బ్యాంక్ తనఖా కొనసాగుతుంది.

ఆస్తి వివరాలు

మొత్తం 2149.50 చ.కి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, జీడిమెట్ల గ్రామం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలంలో ఉన్న సర్వే నెం. 258/1 మరియు 259 లో ఉన్న ప్లాట్ నెం. 42 పార్ట్‌లో

ఉత్తరం : ప్లాట్ నెం. 42/భాగం మెస్సర్ నీరజ్ స్టీల్ కార్పోరేషన్ వారిది.
దక్షణం : గ్లోబర్ ఇన్‌ఫ్రా టెక్ ప్లాట్ నెం. 42/ భాగం
తూర్పు : ప్లాట్ నెం. 42/భాగం మెస్సర్స్ సి.హెచ్.గౌరీ శంకర్ ఇన్‌ఫ్రా బిల్డ్ (ఇండియా) ప్రైవేట్ లి., వారిది
పడమర : 200-0" వెడల్పు హైదరాబాద్ నుండి నర్సాపూర్ రోడు.

పీవీఎస్. సాయి కుమార్
పీవీఎస్. సుధాకర్ రావు
పి. సుభద్ర
న్యాయవాదులు
ఫ్లాట్ నెం. 102 బ్లాక్ నెం. 'A', దత్తసాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
హైదరాబాద్ - 500020. తెలంగాణ
మొబైల్ : 9849038433
ఆఫీసు : 040-27627607
గురాజా ప్రవీణ్ కుమార్ బ్రాంచ్ మేనేజర్,
కె.పి.హెచ్.బి.కాలనీ బ్రాంచ్,
బ్యాంక్ ఆఫ్ బరోడా,
HIG-215, గ్రౌండ్ ఫ్లోర్
ఫేజ్ I & II,
హైదరాబాద్ - 500085. తెలంగాణ.
ఫోన్ : 040-23151355
మొబైల్ : 8367788257

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: SECUNDERABAD AT CITY CIVIL COURTS O.S. No. 16 of 2024

Between:-
Smt. Ahmed Unnisa & 3 others ......Plaintiffs
AND
1. The Tahsildar
Tirmulgherry Mandal,
Secunderabad, Hyderabad District.
2. To All Concerns ......Defendants

NOTICE TO DEFENDANT Nos. 1 & 2

it is hereby informed that our clients **Smt. Ahmedunnissa, Mohammed Ashfaq Ahmed, Mohammed Mushtaq Ahmed and Malika Tabassum** has filed a suit in **O.S. 16 of 2024** on the file of **Junior Civil Judge, Secunderabad** against you and others concerns for declaration of legal heirs and to issue legal heir certificate of Late Mohammed Moinuddin and the same is posted to **05/02/2024** for your appearance and for any objections/claims. So make it convenient to appear before the Hon'ble court at about 10:30 A.M. at the above date without fail, either by person or by advocate.

(ISSUED BY ORDER OF THE COURT)
S.N. ASSOCIATES
SYED SHAKIR HUSSAIN
Advocates and Legal Consultants
Off: 9-4-134/5/A/62, 1st Floor,
Grammar Colony, Tolichowki.
Cell: 9885789079

PUBLIC NOTICE

The public is here by informed that Smt. GUMMADI PADMA, W/O G.SATYANARAYANA, has lost the property documents on 12-01-2024 at 12.30 pm while travelling from Gandipet to Narsingi, whereas, the lost original sale deed document whose schedule of property shows that Open Plot bearing No.277 admeasuring 240 Square yards or equivalent to 200.66 square meters of Survey No.95/2 Situated at Injapur Village, Hayathnagar Mandal, Ranga Reddy District, Telangana State. The Registered Sale Deed Document No.7876/ 1992, Dated: 15/07/1992, Registered at S.R.O Hayathnagar. Which was purchased from its absolute owners. If any person or person(s) who found the Original Sale Deed Documents please to be hand-over to the undersigned or to my client.

sd-
MOHAMMED ZAHEER AHMED
ADVOCATE
Flat No: 20 Soni Commercial Complex, Kukatpally,
Hyderabad -500072.
Mobile no : 8019268553

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT: HAYATHANAGAR O.S. NO. 216 OF 2023

Between:
Sri. Padmala Ashok .....Plaintiff
And
Smt. Prem Kour Kakar & another .....Defendants
To:
Smt. Prem Kour Kakar, W/o: Sri. Manohar Singh Kakar, Aged about 88 years, Occ: Housewife
R/o: H. No. 15-5-314, Osman Shahi, Hyderabad - 500012.

SUMMONS

Take notice that the above named Plaintiff has filed the above suit for Suit for Declaration of title, Perpetual Injunction and consequently to declare the Registered Sale Deed Document No. 2372/2018, dated 02-03-2018, as null and void and not binding on the Plaintiff in respect of Suit Schedule of Property against your and another. The above said case stands posted to **09-02-2024 at 10.30 a.m.** before the above said Hon'ble Court for your appearance. If anybody having any objections if any and if they fail to appear on the date and time mentioned above either in person or though pleader, the matter will be heard and decided in their absence in accordance with law.

Schedule of Property

All that part and parcel of open Plot No. 12 (North Part) admeasuring 150 Square Yards in Survey Nos. 93 and 94, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District bounded by:
North : Neighbour's Land East: Plot no. 14
South : Plot no. 12 (Middle Part)
West: 30 ft. wide road

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
M/s. S. SHEKHAR REDDY,
D. UDAYASREE,
Advocates
D.No. 3-9-419/1, Saraswathinagar Colony, Mansoorabad,
Hyderabad-500074. Mobile No. 7989026886 & 9848092440.
Counsel for the Plaintiffs.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: SIDDIPET
H.M.O.P: 212 OF 2019

BETWEEN:
CHINTHALA ALIES KASA MADHAVI ....PETITIONER
AND
CHINTHALA RANJITH REDDY ...RESPONDENT

NOTICE

Please take notice that the above said Hon'ble court as directed to issue notice to you to appear before said Hon'ble court H.M.O.P: 212 of 2019.Hence be presented before the said Hon'ble court on 22-01-2024, in person or to your counsel/advocate by 10.30 a.m without fail.

(By order of the hon''ble court)
DEVUNOORI RAVINDER
ADVOCATE,
H:NO: 9-3-132/2,
MOHINPURA
SIDDIPET, PINCODE:502103,
9849153868

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri.Uppala Sai Kumar S/o.Late Uppala Ashok Kumar aged about 31 years, Occ: Business, R/o.H.No: 5-13-5, Indra Nagar , Meerpet Village,Uppal Mandal, Medchal Malkajgiri District** approached my client M/s. Shriram Finance Ltd., **Mehidipatnam Branch**, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed **No:6810/2023, dated 25.04.2023, regd., by S.R.O., Uppal** in his favour with my client towards secure the loan amount.

If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the part of House No.5-13-5/NR (PTIN No:1010505115) admeasuring 13.33 sq., yards or equivalent to 11.14 sq. mtrs., With a plinth area of 120 Sft., Situated at Ward No.5,Block No.13, Indra Nagar, Meerpet Village,Under G H MC ,kapra Cirlce,Uppal Mandal, Medchal Malkajgiri District, Telangana state, Under SRO . uppal, & bounded by:
North :- PART OF H.No.5-13-5/N R, **South:-**NEIGHBOURS HOUSE
East :- PART OF H.No.5-13-5/2
West :- 60'WIDE ROAD

(N.V.RAMANA MURTHY)
Advocate
1-2-215/15/2,DOMALGUDA,
HYDERABAD.Cell:9440142424

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT MALKAJGIRI. S.O.P. No. 46 OF 2023

Between :-
1. Smt. A. Madhuravani, W/o. Late A. Yadagiri, Aged: 63 Years, Occ. Household,
2. A. Vamshi Vardhan, S/o. Late A. Yadagiri, Aged: 43 Years, Occ.: Pvt. Employee,
3. A. Harsha Vardhan, S/o. Late A. Yadagiri, Aged: 41 Years, Occ.: Pvt. Employee, R/o. 1 to 3 - H.No. 9-63/1/K, Brindavan Colony, Boddupal, Back side of Grace Mission School, Boduppal, Ghatkesar Mandal, Ranga Reddy District.(Nos. 2 to 3 represented by their SPA Holder Smt. A. Madhuravani i.e. Petitioner No. 1)
4. Smt. Chinta Keerthi Varshini, W/o. Chinta Chandra Shekar, D/o. Late A. Yadagiri, Aged: 40 Years, Occ. Household, R/o.H.No. 2-1-83/1, Gollkeri, Sadashivpet, Sangareddy District.
5. Smt. Amrutha Varshini Samba, W/o. Samba Anil D/o. Late A. Yadagiri, Aged: 39 Years, Occ. Household, R/o. H.No. 4-6-18, Vasudeva Reddy Nagar, Mushk Mahal, Pillar No. 137, Rajendr Nagar, Attapur, Ranga Reddy District. .....Petitioners
AND
1. M/s. LKP Securities Limited, Regd. Office at: 203, Embassy Centre, Nariman Point, 2nd Floor, Gala Impecca, Andheri Kurla Road, Near Hotel Courtyard Marriott, Chakala, Adheri (E), Mumbai - 400 059.
2. The All Concerned. .....Respondents
To
All Concerned

General Public is hereby informed that the above named petitioners are filed the above S.O.P. for obtaining succession certificate in respect of the estate left by the Deceased AIRPULA YADAGIRI. The S.O.P. is directed to be posted for objections if any to **05-02-2024** in obedience to the directions, the present court notice is being published to enable the objections if any, to file the objections if any by the said date either in person or through a counsel.

// BY ORDER OF THE COURT//
Sd/-
M. SRINIVAS,
D. RAJA BABU
Advocates
S.R.T.-270, Jawahar Nagar,
Chikkadpally,
Hyderabad - 500 020.
Cell: 9866698870

నవతెలంగాణ

మేడ్చల్-ఉప్పల్

శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

మల్లాపూర్ వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి , ప్రెసిడెంట్ చౌదరి, వైస్ ప్రెసెడెంట్ రాములు, సూర్య ప్రకాష్ , షరీఫ్, రమేష్ ,రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గురువారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.
నవతెలంగాణ-కాప్రా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ భగాయత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ అధికారి ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పల్ భగాయత్ సెక్షన్ లో చెట్ల కొమ్మలు నరికివేత నిర్వహణ పనుల కోసం 11కేవీ విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, సాయిరామ్ కాలనీ, నాగిరెడ్డి కాలనీ వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అలాగే 11 కేవీ మెట్రో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఐడీఏ ఉప్పల్ ప్రాంతంలో భాగమైన డీఎస్ఎల్ మాల్ బ్యాక్‌సైడ్ లేన్ కవర్ చేయబడిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. నాచా రం డివిజన్‌లో కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న సిమెంటు రోడ్లు ఎన్నికల సమ యంలో మంజూరైన కూడా ఎన్నికల కోడ్ వల్ల టెండర్ కాలేదన్నారు. అలాంటి పనులన్నింటికీ నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో టీడీపీ అధ్యక్షుడు కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ గౌడ్, నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు అన్నం రాజు శ్రీనివాస్, అన్నం రాజు సురేష్, నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా శంకర్ గౌడ్ ,ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, రంగారావు, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో జరుగుతున్న 750మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక

- మూడుచింతలపల్లి సర్పంచ్ జాము రవి

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి గ్రామ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నామని స్థానిక సర్పంచ్ జాము రవి అన్నారు. మండల కేంద్రమైన మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్థానిక సర్పంచ్ అధ్యక్షతన గ్రామాభివృద్ధి ప్రణాళిక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ఏర్పాటు చేసి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మండల హెల్త్ ఆఫీసర్ దమయంతి, సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్ రావు, వెంకటేష్, యాదగిరి, మదార్ కో ఆప్షన్ సభ్యులు బాలమల్లేశ్, నర్సింహ, మహిళా సంఘాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

నవతెలంగాణ - కూకట్ పల్లి

మహిళ మెడలో రెండున్నర గ్రాముల బంగారు గొలుసు తెంపుకుని పారిపోయిన 25 ఏండ్ల వయసు గల ప్రభాకర్ అనే దొంగను ఒక్క రోజులో కూకట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు పంపించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన డి.ప్రభాకర్ వివేకానంద నగర్‌లో హాస్టల్‌లో ఉంటూ జోమాటో, స్విగ్గిలో డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా కూకట్ పల్లిలో వివేకానంద నగర్‌లో ఇండ్లలో పని చేసుకునే లక్ష్మి అనే మహిళ, తన పనులు ముగించుకొని, వివేకానంద నగర్‌కాలనీలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ప్రభాకర్ ద్విచక్ర వాహనం పై వచ్చి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసును తెంపుకుని పారిపోయాడు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న కూకట్ పల్లి పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా చైన్ స్నాచర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

అడుగడుగునా అక్రమాలే

- బోడుప్పల్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలు
- పట్టని అధికార ఘనం..!
- తూ తూ మంత్రంగా చర్యలే తప్ప శాశ్వత చర్యలు శూన్యం
- ప్రజాప్రతినిధుల ఒత్తిడే కారణమా ?







నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో అడుగడుగునా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జోరుగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ అక్రమనిర్మాణాలతో కార్పొరేషన్‌కు రావాల్సి న ఆదాయానికి భారీగా గండి పడుతున్నా చర్యలు తీసుకో వాల్సిన కార్పొరేషన్ అధికారులు మౌనం వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని అనేక డివిజన్లలో అనుమతులకు మించిన నిర్మాణాలతో పాటు అక్రమ నిర్మాణాలు అనేకం చేపడుతున్నా కనీసం వాటిపై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని పలువురు బాహటంగానే విమర్శిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల ఒత్తిడిలే కారణమా?

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల మౌనం వెనుక అయా డివిజన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధుల ఒత్తిడిలే కారణంగా కనిపిస్తోంది. భాద్యత కలిగిన ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ కు ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాల్సింది పోయి ఇలా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి స్వంత లాభాం చూసుకోవడం ఎంత వరకు సమంజసమో ప్రజాప్రతి నిధులుగా బోడుప్పల్ ప్రజలకు వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

పర్యవేక్షణ లోపించిన టౌన్ ప్లానింగ్ విభాగం...

నగరంలో జరిగే నిర్మాణాల విషయంలో నిరంతరం పర్యవేక్షణ చెయ్యాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలో స్థిరమైన అధికార యంత్రంగం లేకపోవడంతో పాటు ఉన్న అధికారులు అక్రమ నిర్మాణ దారులతో కుమ్మక్కయారన్న విమర్శలు ఉన్నాయి. అందువల్లే అడుగడుగునా అక్రమాలు పెరిగి పోవడానికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. అనుమతికి మించిన నిర్మాణాలతో పాటు అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై వివరణ అడిగేందుకు టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నం చేసినా రోజుల తరబడి అందుబాటులోకి రాకపోవడం చూస్తుంటే అక్రమాలలో అధికారులకు వాటా ఉందా అనే అనుమానాలు ఇంకా బలపడుతున్నాయి.

కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండీ

నిర్మాణపు అనుమతుల ద్వారా కార్పొరేషన్‌కు కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అలా వచ్చిన ఆదాయంతో కార్పొరేషన్‌లోని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించడం జరుగుతుంది. కానీ ఇలా అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా చేపడుతుండడంతో కార్పొరేషన్ కు రావాల్సిన ఆదాయం భారీగా గండీ పడడంతో కార్పొరేషన్‌లో నిధుల సమస్య కూడా ఏర్పడినట్టు సమాచారం.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం



కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో వక్ఫ్ బోర్డు భూమిలో రాత్రికి రాత్రే భారీ షెడ్ నిర్మాణం జరుగుతున్న విషయాన్ని బోడుప్పల్ నగర కమిషనర్ దృష్టికి పది రోజుల క్రితం తీసుకువెళ్ళడం జరిగింది. ఇప్పటి వరకు కనీసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు పైగా అక్రమ నిర్మాణ దారులకు అధికారులు వత్తాసు పలికారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– ఫకీర్ హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, బోడుప్పల్ కార్పొరేషన్..

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమాజంలోని అందరికీ అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ నందు స్వయం సహాయక సంఘాలు, ఆర్పీల కు ఏర్పాటు చేసిన అవగా హన కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పీర్జాది గూడ నగర కమిషనర్ ఇస్లావత్ నమ్మ పాల్గొని పోస్టర్, వీడియో స్క్రీన్, ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రధాన లక్ష్యం ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పీఎం సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్, ముద్ర యోజన వంటి అనేక కేంద్ర పథకాల అమలుపై అవగాహన కల్పించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పథకాలు, సంక్షేమ ప్రయోజనాలను సులభతరం చేయడానికి రాష్ట్ర-కేంద్రీకత చొరవ, తద్వారా పౌరులకు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తుందన్నారు. తద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రారంభించిన అన్ని ఫ్లాగ్‌షిప్ సంక్షేమ పథకాల ఇంకా పొందని ప్రతీ వ్యక్తికి చేరువవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనే జర్ ఐ. శ్రీనివాసులు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమా ర్,సెట్విన్ ఇన్‌చార్జ్ వనజ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్లు ఉమ మహేశ్వర్ రావు, సోమరాజు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయండి

- నాగారం మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ పరిధిలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని నాగారం మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్ అన్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు బిల్ కలెక్టర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ 100 శాతం వసూలు చేయాలని బిల్ కలెక్టర్లకు ,లైసెన్స్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ , సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఎన్టీఆర్ నిలిచిపోతారు

- నందమూరి సుహాసిని



నవతెలంగాణ-ఉప్పల్

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని నందమూరి సుహాసిని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం చిలకానగర్ చౌరస్తాలో గూడపాటి ఫౌండేషన్ చైర్మెన్ గూడపాటి శరత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆమె హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌమిడిగా, ప్రజా నాయకుడిగా, తెలుగు జాతికి, తెలుగు భాషకు గుర్తింపు తెచ్చిన కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.

ఎన్టీఆర్ ఎన్నో కష్టనష్టాలకోర్చి, క్రమశిక్షణ, పట్టుదల ఆయనని ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు. గుడిపాటి ఫౌండేషన్ చైర్మెన్ శరత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసినిని పిలవగానే వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేస్తానని తెలిపారు. వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, అన్న దానం, చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. డాక్టర్ కార్తీక్ దేశారాజ్ , పబ్బతి శేఖర్ రెడ్డి, హిమాం, హేమంత్ కుమార్, మౌలాలి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ ఆర్టీవో ఆఫీస్‌లో రోడ్డు భద్రతపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సౌత్ జోన్ ఆర్టీవో జి.సదానందం ఆధ్వర్యంలో గురువారం సలార్-ఇ-మిలత్ గ్రౌండ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు అన్ని నియమ నిబంధనలు పాటించాలన్నారు. మన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని, ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని కోరారు. శక్తికి మించిన లోడుతో వాహనాలపై ప్రయాణం చేయకూడదని ఆర్టీవో సదానందం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు, ఏఎంవీఐలు, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ స్థలంలో సాఫ్ట్‌వేర్ సిటీని ఏర్పాటు చేయాలి

- సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

హిందూస్థాన్ కేబుల్స్ లిమిటెడ్(హెచ్‌సీఎల్) స్థలంలో సాఫ్ట్ వేర్ సిటీని ఏర్పాటు చేయాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప్పల్ మండలం మల్లాపూర్ డివిజన్ పరిధిలో గల అశోక్ నగర్‌లో హెచ్‌సీఎల్ పరిశ్రమ ఎన్నో సంవత్సరాలుగా ఉపాధికి ఊతం ఇచ్చి ఉద్యోగులకు ఉపయోగపడ్డదన్నారు. అయితే దశాబ్ద కాలంలో ఈ పరిశ్రమను మూసివేశారని తెలిపారు. ఈ 327 ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం సాఫ్ట్ వేర్ కంపెనీలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, తద్వారా ఆర్థికంగా ఈ ప్రాంత అభివద్ధి సాధ్యమని సీపీఐ భావిస్తున్నదన్నారు. హిందూస్థాన్ కేబుల్స్ లిమిటెడ్ పరిశ్రమ నేడు కంపెనీ మూసివేతతో నిర్మానుష్యంగా ఉన్నదన్నారు. ఎన్నో వేలమందికి ప్రత్యక్షంగా, అనేక మందికి పరోక్షంగా ఉద్యోగాలు ఇచ్చిన హెచ్‌సీఎల్ మూతపడటంతో ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయిందన్నారు. ఉప్పల్, నాచారం, మల్లాపూర్ , చర్లపల్లి ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలు మూసివేయడం కారణంగా లేక వ్యాపార సంస్థలుగా మారటం మూలంగా ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాఫ్ట్ వేర్ కంపెనీలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమంది యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. తద్వారా ఆర్థికంగా ఈ ప్రాంత అభివద్ధి సాధ్యమని సీపీఐ భావిస్తున్నదన్నారు.

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అనేక ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని, ప్రతీ ఏడాది వేలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం పూర్తి చేసుకుని సాఫ్ట్‌వేర్ కొలువులు పొందాలని వేచి చూస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో చర్లపల్లి రైల్వే కారిడార్, టెర్మినల్ ఏర్పాటు కానున్న నేపథ్యంలో సాఫ్ట్ వేర్ సిటీని స్థాపించాలన్నారు. ఈ అంశంపట్ల త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలవనున్నట్టు చెప్పారు. అదేవిధంగా హెచ్‌సీఎల్ పూర్వ ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించాలని, 90 శాతం స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

- మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజ



నవతెలంగాణ-కాప్రా

సమాజ శ్రేయస్సు, సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యమని.. రాచకొండ పోలీసులు అందుకోసం నిరంతరం పాటుపడతారని మల్కాజిగిరి జోన్ డీసీపీ పీవీ పద్మజ పేర్కొన్నారు. గురువారం ఏఎస్ రావునగర్‌లోని అణుపురం సామాజిక భవనంలో మల్కాజిగిరి జోన్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని పీస్ కమిటీ సభ్యుల సమావేశానికి డీసీపీ హాజరై ప్రసంగించారు. గత ఏడాది ప్రజల సహకారంలో శాసనసభ ఎన్నికలు, పండగలను ప్రశాం తంగా నిర్వహించామన్నారు. సూచనలు పాటిస్తూ రాచకొండ పోలీసులకు సహకరించిన ప్రజలకు, శాంతి కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం కమిషనరేట్ కృషి చేస్తున్న వివిధ విభాగాల పనితీరు, ఫిర్యాదులు, పరిష్కారాల విధివిధానాలను వివరించారు. సైబర్ నేరాల యేడల ప్రజలు అప్రమతంగా ఉండాలని సూచించారు. అనవసరమైన మెయిల్స్ లింకులు టచ్ చేయడం, అన్ నోన్ కాల్స్‌కు వివరాలను వెల్లడించడం.. లాంటివి చేయొద్దన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం, రక్షణకు కృషి చేస్తున్న షీటీమ్స్ పని తీరును వివరించారు. ప్రజలు చైతన్యవంతులై మాదక ద్రవ్యాల నియంత్రణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. తరుచూ ప్రజలతో సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలకు మరింత చెరువయ్యేందుకు మరింత కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటీ డీసీపీ గిరిధర్, అడిషనల్ డీసీపీ ఎన్.వెంకటరమణ, ఏసీపీ ఎస్.రవీందర్, ఎస్‌ఓటీ ఏసీపీ ఎన్.వాసు, ఇన్‌స్పెక్టర్లు సాయిప్రకాష్ గౌడ్, ఎ.వెంకటయ్య, సీతారాం, జె.శ్రీనివాస్, ఎ.రాములు, ఎస్ఐలు పాల్గొన్నారు.



ఎన్‌పీఆర్‌డీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాప్రా

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) 2024 క్యాలండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి గురువారం క్యాంప్ ఆఫీస్ లో ఆవిష్కరించారు. ఈ సంధ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అన్నారు. ఎన్‌పీఆర్‌డీ క్యాలండర్‌ను ముద్రించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, మహిళ కో కన్వీనర్ కె నాగలక్ష్మి, నాయకులు బాలయ్య, షైన్ బేగం, రమేష్, బాలాజీ, భాను, బ్రమ్మయ్య, నాగరాజు, ఐలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణలో ఇండ్లు, భూములు కోల్పోతున్న భూ యజమానులు, భవన యజమానులకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులతో చర్చించి తప్పకుండా న్యాయం చేస్తానని చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డి. నాదం హామీనిచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ మహిళా కోకన్వీనర్ నాగమణి, చర్లపల్లి డివిజన్ యువర్ మోర్చా అధ్యక్షులు వి. రాంబాబు, మహాలక్ష్మి నగర్ వాసులు శ్రీమన్నారాయణ, జాన్, మురళీధర్, శాస్త్రి, ఫణి స్వామి అశోక్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



ఉల్లి చేసే మేలు

వంటల్లో ఉల్లిగడ్డలను, ఉల్లికాడలను విరివిగా ఉపయోగిస్తారు. ఎందుకంటే ఉల్లిచేసే మేలు అలాంటిది మరి. కాలాలతో సంబంధం లేకుండా దీని వాడకం విరివిగానే ఉంటుంది. వంటల్లోనే కాక విడిగా పచ్చి ఉల్లిగడ్డ ముక్కలను కూడా ఎక్కువగానే తీసుకుంటారు. అలాగే చిన్నపిల్లల్లో, పెద్దవారిలో నిద్రలేమిని ఇట్టే మాయం చేసే ఉల్లి.. ఆరోగ్యానికే కాదు సౌందర్య సాధనంగా కూడా ఉపయోగపడుతుంది.

- ముక్కులో నుండి రక్తం కారుతుంటే ఉల్లి గడ్డను మధ్యలోకి కోసి కాసేపు వాసన చూస్తే సరి.
- మూర్ఛతో బాధపడుతున్నప్పుడు ఉల్లి రసాన్ని రెండు మూడు చుక్కలు ముక్కులో వేస్తే వెంటనే తేరుకుంటారు.
- మొటిమలు, వాటి తాలూకు మచ్చలకు ఉల్లిపాయరసం, ఆలివ్ ఆయిల్ సమపాళ్లలో కలుపుకున్న మిశ్రమం చక్కని ఔషధం.
- చుండ్రు సమస్య వేధిస్తుంటే ఉల్లి రసం తలకు బాగా పట్టించాలి. ఇది చుండ్రు మాయం అవడంతో పాటు జుట్టు పెరగడానికి దోహదం చేస్తుంది.
- విషకీటకాలు, కుక్కకాటుకు ఉల్లి రసం తీసుకోవడం లేదా ఉల్లిగడ్డను దంచి గాయంపై పూసినా వెంటనే మంట తగ్గుతుంది. విషాన్ని హరిస్తుంది.
- ఎంతగా బాధించే నొప్పులకైనా ఉల్లిరసం, ఆవనూనె సమంగా కలిపి మర్దన చేస్తే చాలు వెంటనే ఉపశమనం దొరుకుతుంది.

పురుషాధిక్యతను తిప్పకొట్టడం అమ్మ నుండి నేర్చుకున్నా..



ఊర్వశి బుటాలియా... ప్రచురణ కర్త, ప్రముఖ స్త్రీవాద రచయిత్రి. మీ టూ ఉద్యమంతో పాటు అనేక మహిళా స్వరాలను డాక్యుమెంట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బలమైన పితృస్వామ్య భావజాలంలో పుట్టి పెరిగిన పంజాబీ అమ్మమ్మ తిరుగులేని పురుషాధిక్యతను ఎలా తిప్పికొట్టాలో తన కుమార్తెలకు నేర్పింది 72 ఏండ్ల ఈ స్త్రీవాది. ఇటీవల కోజికోడ్‌లో జరిగిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్లో పాల్గొన్న ఆమె ఎన్నో విషయాలు గుర్తు చేసుకున్నారు. వాటిని మనతో ఇలా పంచుకున్నారు.

'మా అమ్మమ్మ సాంప్రదాయ పంజాబీ మహిళ. ఆమె ఎప్పుడూ తన కొడుక్కే మొదటి ప్రాధాన్యం ఇచ్చేది. తర్వాత నా ఇద్దరు సోదరులు, నా సోదరి, నేను. మా అమ్మను చివరి స్థానంలో ఉంచేది. ఉపాధ్యాయురాలిగా ఉన్న మా అమ్మ, మా అమ్మమ్మను బహిరంగంగా వ్యతిరేకించే సాహసం చేయలేదు. కానీ ఇంట్లో జరిగే యుద్ధాలను గెలవడానికి నాకు మాత్రం చిన్న చిన్న చిట్కాలను నేర్పింది' అని ఆమె గుర్తుచేసుకుంది. ఆమె అమ్మమ్మ తిండి విషయంలో మగవాళ్లకే ప్రాధాన్యం ఇచ్చేది. చాలా మంది పంజాబీ స్త్రీలు ఇలాగే వ్యవహరించేవారు. ఆహారాన్ని మగవాళ్ళ కోసం ట్రంక్ పెట్టెలో దాచి పెట్టేది. దాని తాళం చెవిని తన సల్వార్ డ్రెస్‌కు కట్టి ఉంచుకునేది. 'మధ్యాహ్నాలు మా అమ్మమ్మ నిద్రపోతున్నప్పుడు దొంగతనంగా తాళం తీయడం, మేము తినాలనుకున్నది తీసుకోవడం వంటికి మా అమ్మ మాకు నేర్పింది' అని ఊర్వశీ నవ్వుతూ చెప్పారు. ఆ యువతి ఇప్పుడు ప్రముఖ స్త్రీవాదిగా మారారు. 1960లో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుకునేటపుడు రాజకీయ స్పృహ పెంచుకుంది.

ఉద్యమానికి నాయకత్వం

1960లో విశ్వవిద్యాలయాల హాస్టళ్లలో ప్రతికూల పరిస్థితులు ఉండేవి. అయినా మహిళలు ఎదుర్కొంటున్న రవాణాతో పాటు అనేక సమస్యలపై చర్చలకు కేంద్రంగా మారాయి. మహిళలు యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్‌లో భాగం కావాలని, అలాగే భారతదేశ వ్యాప్తంగా పని చేస్తున్న మహిళా సంఘాలతో కలిసి పని చేయాలనే చర్చ తీవ్రంగా జరిగేది. అలాంటి పరిస్థితుల్లో ఆమె తన సన్నిహితులతో కలిసి వరకట్న వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేశారు. లైంగిక దాడులకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి నాయకత్వం వహించారు. స్త్రీవాద సాహిత్యాన్ని అధ్యయనం చేస్తున్న ఊర్వశి అప్పట్లో స్త్రీల సమస్యలకు అంకితమైన మానుషి అనే పత్రికను ప్రారంభించిన బృందంలో భాగమయ్యారు.

రెండు అభిరుచులు

'ఆ నాటి సాహిత్యం చాలా వరకు వాస్తవాలకు చాలా దూరంగా ఉండేది. అందుకే నేనే సాహిత్యాన్ని సృష్టించాలనుకున్నాను. కాబట్టే ప్రచురణా రంగంలో అవకాశం వచ్చినపుడు ఆనందంగా దానిని స్వీకరించాను. క్రమంగా నా రెండు అభిరుచులు కలిసి వచ్చాయి. రెండింటినీ కలపడం నాకు దక్కిన మంచి అవకాశం' ఆమె చెప్పారు. నలభై ఏండ్ల కిందట ఊర్వశి రీతూ మీనన్‌తో కలిసి కాళీ ఫర్ ఉమెన్‌ని స్థాపించారు. ఇది మహిళల కోసం భారతదేశంలో ఏర్పడిన మొదటి ప్రచురణ సంస్థ. ఇది అనేక గొప్ప గొప్ప శీర్షికలను ప్రచురించింది. 2003లో ఆమె వివాద అధ్యయనాలు, ఆరోగ్యం, మానవ హక్కులు, లింగ న్యాయం, స్త్రీవాద, క్వీర్ సిద్ధాంతం వంటి విషయాలపై దృష్టి సారించారు. తర్వాతర ఫిక్షన్, నాన్-ఫిక్షన్ రెండింటినీ ప్రచురించే స్వతంత్ర స్త్రీవాద ప్రచురణ సంస్థ అయిన జుబాన్ బుక్స్‌ను స్థాపించారు.



మహిళల ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయి

నాలుగు దశాబ్దాలుగా మహిళా ఉద్యమాలకు బలమైన స్త్రీవాద గొంతుగా ఉన్న ఆమె భారతదేశంలో స్త్రీవాద పరిణామానికి సాక్షి. దేశంలో సామాజిక ఉద్యమ సుదీర్ఘ చరిత్రలో #MeToo దాని వేగాన్ని కొనసాగించడంలో విఫలమైందని చాలా మంది భావిస్తున్నారు. కానీ దీంతో ఆమె ఏకీభవించలేదు. దేశంలో #MeToo ఉద్యమం 2008కి చాలా ముందే ప్రారంభమైందని చెప్పారు. ఆమె ప్రకారం రూపన్ డియోల్ బజాజ్1988 కేసు, POSH చట్టానికి దారితీసిన విశాఖ మార్గదర్శకాలను అమలులోకి తెచ్చిన భన్వరీ దేవి కేసు, మిస్ X Vs అపెరల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ కేసు... ఈ మూడు ముఖ్యమైన కేసులు మహిళల ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయి. అప్పటి నుండి మహిళలు తమపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. 'ఉద్యమం విఫలమైందని నేను అనుకోను. చట్టాలు ఎన్నో ఉన్నప్పటికీ ఇప్పటికీ సమాజంలో బలంగా పాతుకు పోయిన పితృస్వామ్య భావాలను ఇది మనకు చూపింది. చట్టంలో కొన్ని లోపాలు ఉన్నాయి. కానీ ఉన్న చట్టాలను మహిళలు ఉపయోగించుకోవాలి. న్యాయం కోరడం మన హక్కు' ఆమె చెప్పారు.

మిశ్రమ స్పందన

సమాజంలో ప్రస్తుతం సోషల్ మీడియా ఒక మిశ్రమ స్పందన వంటిదని ఆమె నమ్ముతున్నారు. ఇంతకు ముందెన్నడూ చేయలేని విధంగా సోషల్ మీడియా ద్వారా విషయాలను వ్యక్తీకరించే అవకాశం వచ్చింది. అదే సమయంలో ట్రోలింగ్ వంటి విషపూరితమైన ప్రదేశానికి కూడా ఇది వేదికగా మారింది. 'సోషల్ మీడియా ఒత్తిడికి గురికాకుండా మనం స్పృహతో ఉండాలి. దానితో ప్రతిస్పందించాలనే ఒత్తిడి అందరిపై ఉంటుంది. తొందరపడితే మాత్రం తర్వాత పశ్చాత్తాప పడాల్సిందే. ఇటీవల డిజిటల్ మీడియాలో ప్రభావితమైన స్త్రీవాదం గురించి మాట్లాడిన మీనా పిళ్లైతో కూడిన ప్యానెల్‌లో నేను భాగమయ్యాను. అంతర్జాతీయ స్థాయిల్లో తమ బృందాలను నిర్మించుకునేందుకు ఇది సహాయపడింది. సోషల్ మీడియా ఇచ్చిన సానుకూల ప్రయోజనాల్లో ఇది కచ్చితంగా ఉంటుంది' ఆమె వివరించారు. అలాగే మన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం వల్ల ఒంటరితనాన్ని దూరం చేస్తుందని కూడా ఆమె అంగీకరించారు.

వనరులు లేకపోవడంతో...

ది అదర్ సైడ్ ఆఫ్ సైలెన్స్: వాయిస్స్ ఫ్రమ్ అండ్ ది పార్టిషన్ ఆఫ్ ఇండియా అండ్ స్పీకింగ్ పీస్: విమెన్స్ వాయిస్ ఫ్రమ్ వంటి కాశ్మీర్ రచనలు, మౌఖిక చరిత్రలు మహిళల గొంతులను తెలుసుకునేందుకు, ముందుకు సాగడానికి చాలా అవసరమని ఆమె చెప్పారు. 'మేము దీన్ని చేయడానికి కొన్నేండ్లుగా ప్రయత్నిస్తున్నాం. కానీ ఇంత భారీ ప్రాజెక్ట్‌ను చేపట్టడానికి మాకు ఎలాంటి వనరులు లేవు. నేను పదవీ విరమణ చేసే ముందు మహిళల స్వరాల ఆర్కైవ్‌ను రూపొందించి వాటిని విశ్వవిద్యాలయాలు, విద్యార్థి సంఘాలు, ఇతర సంస్థలకు అందుబాటులో ఉంచడం నా కల' అంటూ ఆమె తన మాటలు ముగించారు.

- సలీమ

చితికిన చిన్న తరహా పరిశ్రమలు

(మొదటిపేజి తరువాయి)

అభివృద్ధి పథంలో దూసుకెళుతుందనే భావనతో ప్రభుత్వం వీటికి అనేక రాయితీలు అందిస్తోంది. సరళతర వ్యాపార నిర్వహణ, స్థానికంగా ఏర్పాటు ప్రాతిపదికన వీటికి రాయితీలను వర్తింప జేస్తారు. కొత్తగా పరిశ్రమ ఏర్పాటు చేసేటప్పుడు స్టాంప్‌డ్యూటీ రిఫండ్ 20 నుంచి 25 శాతం వరకు చెల్లిస్తారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు సాధారణ రాయితీతో పాటు అదనంగా 10 శాతం ఇస్తారు. షెడ్యూల్ కులాలు, తెగల వారికి ప్రత్యేక రాయితీలను అందిస్తారు. దీర్ఘకాల రాయితీ అయిన విద్యుత్ వాడకంపై యూనిట్‌కు రూ.1 అన్ని కేటగిరీలకు వర్తింపజేస్తారు. ఇవి కాకుండా జిల్లా, మండల స్థాయిలో పరిశ్రమల వారీగా, ప్రాంతాల వారీగా కొన్ని అదనపు రాయితీలను కూడా అందిస్తారు. అయితే గత ప్రభుత్వం ఆరేండ్లుగా ఈ రంగానికి చెల్లింపులు ఆపేసింది. 2017 నుంచి ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంపిక చేసిన కొన్ని పరిశ్రమలకు మాత్రం రూ.300 కోట్ల వరకు మాత్రమే చెల్లించారు. మిగతా రూ.3,500 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చెల్లించాల్సిన రాయితీలు అందకపోవడంతో ఆరేండ్లలో దాదాపు 10 వేలకు పైగా మూతపడ్డాయి. ఇందులో ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 4వేలు, మిగతా జిల్లాల్లో 6 వేలు ఉన్నాయి. కొత్త పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ పరుస్తామని చెప్పిన గత సర్కార్ ఆచరణలో విఫలమైంది. మార్కెటింగ్, నైపుణ్యలేమి, ప్రభుత్వ నిర్ణయాలు స్థిరంగా లేకపోవడం, పథకాల అమలు పరిచే అధికార యంత్రాంగం వైఫల్యం మూలంగా ఈ రంగం తీవ్ర ఇబ్బందుల్లో కూరుకు పోయింది. ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా అప్పులు తెచ్చి స్వీయ ఉపాధితో పాటు నలుగురికి అండగా ఉంటామని భావించిన వేలాది మంది చిన్న, చితక పారిశ్రామిక వేత్తలు అప్పుల పాలుకాగా, లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు.

నామ మాత్రంగా తయారైన హెల్త్ క్లినిక్

రాష్ట్రంలో మూత పడ్డ పరిశ్రమలను తెరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2018లో తెలంగాణ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. పరిశ్రమల శాఖ కమిషనర్, టీఎస్ఐఐసీ ఎమ్‌డీలతో పాటు బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన నిపుణుల సారథ్యంలో ఈ క్లినిక్ పనిచేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మూతపడ్డ పరిశ్రమలకు రుణాలు, మార్కెటింగ్ నైపుణ్యం, ఉత్పత్తిలో ఆధునిక మెళకువలను అందిస్తుంది. సరైన ప్రచారం లేకపోవడంతో మూతపడ్డ పరిశ్రమలను తెరిచేందుకు సహాయం కావాలంటూ ఎవరూ హెల్త్ క్లినిక్‌ను సంప్రదించడం లేదు. 2017 నుంచి దాదాపు 10 వేలకు పైగా పరిశ్రమలు మూత పడితే ఈ సంస్థ ఎంపిక చేసిన 300 పరిశ్రమలకు మాత్రమే సహాయం అందించటం గమనార్హం.

ప్రజలపై భారం మోపొద్దు

(మొదటిపేజి తరువాయి)

ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. 1969 తెలంగాణ పోరాటం నుంచి మొదలుకుని జరిగిన అనేక పోరాటాలు భూమి కోసమే జరిగాయనీ, వాటి ఫలితంగా గత ప్రభుత్వాలు చట్టాలు తెచ్చి భూ సంస్కరణల చట్టం ద్వారా రైతులకు హక్కులు కల్పించారని చెప్పారు. ఈ హక్కులను ధరణి పేరిట కాలరాయడం సరికాదన్నారు. కోనేరు రంగారావు కమిటీ ద్వారా చట్టాలు చేసి భూ సమస్యల పరిష్కారం కోసం సీసీఎల్ఏ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక అధికారులు నియమించినట్టు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఆపద్బంధు, పిడుగుపాటుతో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయంపై చర్చించారు.. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లలో రాష్ట్రానికి 1.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి మాత్రమే నిధులు ఇచ్చిందనీ, వాటిని కేంద్రం తాత్కలిక బ్రేకులు వేసిందని అధికారులు చెప్పారు. వచ్చే వార్షిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తయారు చేసిన ప్రతిపాదనలను డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2లక్షల ఇండ్ల నిర్మాణానికి గాను 67 వేల ఇండ్ల నిర్మాణం పూర్తి చేశామని, మిగతా వాటి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

నకిలీ విత్తనాలు అరికట్టాలి

నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా సంపూర్ణంగా అరికట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 2024-25 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌళి, ఉద్యానవన శాఖలపై సమీక్ష జరిపారు. రైతు బీమా, పంటల బీమా, రైతుబంధు, ఆయిల్ ఫామ్ పంటల సాగు, ధాన్యం కొనుగోలు, డ్రిప్ సాగుకు కేటాయించిన నిధుల ఖర్చులపై చర్చించారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

నవతెలంగాణ- ముషీరాబాద్/ మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెల కూల్చివేతలు ఆపాలని, వారిపైనా, సీపీఐ(ఎం) నాయకులపైనా పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాద్ ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద ధర్నా, సంగారెడ్డిలో నిరసన చేపట్టారు. జైల్లో ఉన్న పేదలు, నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి, సీఐటీయూ హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడారు. రాష్ట్రంలో పేదలు కనీసం ఇంటి స్థలం కూడా లేకుండా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ జాగాల్లో గుడిసెలు వేసుకొని ఆరు నెలలుగా నివాసం ఉంటున్నారన్నారు. ఇటీవల జగిత్యాల పట్టణ శివారులో రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం దౌర్జన్యంగా గుడిసెలను కూల్చేసి.. పేదలపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా నిలిచిన సీపీఐ(ఎం) నాయకులపైనా కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోరుట్ల, మహబూబాబాద్, పెద్దపల్లి, వరంగల్‌లోనూ ఇదేవిధంగా దౌర్జన్యంగా పేదల గుడిసెలను కూల్చేశారన్నారు. పేదల పక్షమని చెప్తే ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉండకుండా కబ్జాదారుల పక్షాన నిలుస్తున్నట్టు అనిపిస్తుందన్నారు. ఇంటి జాగా కూడా లేని పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే పట్టాలు ఇచ్చేది పోయి గుడిసెలను కూల్చేయడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, గుడిసెలను కూల్చేయడం ఆపాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలందరినీ కలుపుకొని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వృత్తి సంఘాల నగర కన్వీనర్ నరేష్, ఆవాజ్ నగర కార్యదర్శి పాషా, డీవైఎఫ్ఐ నగర అధ్యక్షులు హష్మీ ఐద్వా నగర కార్యదర్శి నాగలక్ష్మి సీఐటీయూ నగర అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు వరలక్ష్మి, సి.మల్లేష్, జి.రాములు, ఎం.సత్యనారాయణ, అజయ్ బాబు, మల్లేష్ శ్యామలీల, రమేష్, కామేష్ బాబు, కృష్ణ స్వామి పాల్గొన్నారు.



సంగారెడ్డి

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ దగ్గర ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కేంద్రం శివారులో వందలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని చెప్పారు. సంక్రాంతి పండుగ పూట అర్ధరాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు దౌర్జన్యంగా జేసీబీలతో గుడిసెలను కూల్చేసి నిప్పు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అడ్డుకున్న భూ పోరాట నాయకులు, పేదలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం అప్రజాస్వామికమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు ఇండ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తుందని భావించిన పేదలపై దౌర్జన్యం, దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. తక్షణమే కేసులను ఎత్తివేసి, నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాలతో పాటు 15 లక్షల ఆర్థిక సహాయం చేసి ఇండ్ల నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు యాదగిరి, యాదవరెడ్డి, నర్సింలు, అశోక్, రమేష్‌గౌడ్, శివ, కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఐఐటీ, నీట్‌పై ఉచిత అవగాహన తరగతులు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఐఐటీ, నీట్‌పై ఉచిత అవగాహన తరగతులను ప్రముఖ ఐఐటీయన్లు, మెడికోలతో మెటామైండ్ అకాడమి నిర్వహించడం అభినందనీయమని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో మెటామైండ్ అకాడమి చైర్మెన్ మనోజ్ కుమార్, డైరెక్టర్ గోపాల్‌తో కలిసి ఆయన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఐఐటీ, నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు, పోటీ పరీక్షలను ఎదుర్కొని మొదటి ప్రయత్నంలోనే వాటిని సాధించడం ఎలా?అనే అంశాలపై ప్రతి ఆదివారం దోమల్‌గూడలోని మెటామైండ్ అకాడమిలో అవగాహన తరగతులుంటాయని మనోకుమార్ తెలిపారు. ఇతర వివరాలకు 9090898902, 9090898928 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎన్నిక లాంఛనమే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీస్థానాలకు అభ్యర్థులుగా టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కార్యాలయంలో శాసనసభ డిప్యూటీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డికి వాటిని అందజేశారు. కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు జి వివేక్, బీర్ల ఐలయ్య తదితరులు హాజరయ్యారు. అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో వారు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉప ఎన్నిక అనివార్యమైంది. దీనికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాత్రమే పోటీ ఉన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థుల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్లు వేర్వేరుగా ప్రకటించడంతో ఎన్నికలు కూడా వేర్వేరుగా జరనున్నాయి. ఒక్కొక్క అభ్యర్థికి వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సీపీఐ కూడా మద్దతు ప్రకటించింది. దీంతో హస్తం పార్టీ అభ్యర్థుల ఎన్నికల లాంచనమే కానుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నది. ఈనెల 25 లోపు దరఖాస్తుల పరిశీలన జరగనుంది. 29న ఎన్నిక, అనంతరం ఫలితాలను ప్రకటించనుంది.

పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు: మంత్రి ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు దక్కుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మహేశ్‌గౌడ్, బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అవకాశం రావడమే ఒక ఉదాహరణ అని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. సర్పంచుల బిల్లులు ఆపిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. ఇప్పుడు వారి తరపున పోరాడుతామని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఇంటర్, టెన్త్ ఇన్విజిలేటర్ విధులు ఉపాధ్యాయులకు వేయొద్దు

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ మండల పరిషత్, గిరిజన సంక్షేమ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్విజిలేటర్ విధులను వేయొద్దని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశానికి గురువారం ఆయన లేఖ రాశారు. ఇంటర్‌లో దాదాపు 25 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్నారని తెలిపారు. 75 శాతం విద్యార్థులు ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్య దామాషాలోనే 25 శాతం ఇన్విజిలేటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులు, 75 శాతం ఇన్విజిలేటర్లను ప్రయివేటు జూనియర్ కాలేజీ అధ్యాపకులను తీసుకుని పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చదువు చెప్పినవారే పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా పనిచేయాలని కోరారు. సబ్జెక్టు మార్పుతో ఇన్విజిలేటర్లకు విధులు వేయొచ్చని తెలిపారు. ఈ పద్ధతినే పదో తరగతి పరీక్షల నిర్వహణకూ పాటించొచ్చని వివరించారు. పదో తరగతి విద్యార్థులు 54 శాతం ప్రభుత్వ, 46 శాతం ప్రయివేటు బడుల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. ఈ సంఖ్య దామాషా ప్రకారమే ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల ఐదు రకాల గురుకులాల నుంచి 54 శాతం ఇన్విజిలేటర్లను, ప్రయివేటు బడుల నుంచి 46 శాతం ఇన్విజిలేటర్లను తీసుకుని పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఇక్కడా భాషా పరీక్షల విధులకు భాషేతర ఉపాధ్యాయులు, భాషేతర పరీక్షల విధులకు భాషా ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించొచ్చని కోరారు. ఈ పద్ధతి ఇప్పటికే పాటిస్తున్నారని తెలిపారు. చదువు చెప్పేవారే పరీక్షలను నిర్వహించాలనేది ఇక్కడా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మనుగడకు వాటిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇంటర్, పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ విధులు వేయకుండా ఉండేలా పాఠశాల విద్యాశాఖ కమిషనర్, ఇంటర్ బోర్డు కార్యదర్శికి తగిన ఆదేశాలను జారీ చేయాలని కోరారు.

సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికులకు పనికల్పించాలి : మంత్రి తుమ్మలకు చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్‌తో మాట్లాడి పనుల బంద్ నిర్ణయాన్ని ఉపసంహరింపజేసి పనులు పున:ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్క్ టు ఓనర్ పథకాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన గురువారం లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న 2022-23 యారన్ సబ్సిడీని కార్మికుల ఖాతాలో వేయాలని కోరారు. సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్స్‌పైన బతుకుతూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. బతుకమ్మ తదితర ప్రభుత్వ పథకాలకు కావాల్సిన వస్త్రాలను సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల ద్వారానే తయారవుతున్నదని పేర్కొన్నారు.

ఆ భూమిపై సమగ్ర వివరాలివ్వండి-హైకోర్టు

నవతెలంగాణ -హైదరాబాద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో వివాదాస్పద భూమికి సంబంధించిన వివరాలను అందజేయాలని ఆ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. వివాదస్పద 14 ఎకరాలకు సంబంధించిన వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. ఇందుకోసం 1959 నుంచి రికార్డులు పరిశీలించాలని కోరింది. సదరు భూమికి సంబంధించిన తప్పుడు పత్రాలను సృష్టించి, వాటిపై హక్కులున్నట్టుగా చెప్పి నిర్మాణాలు చేస్తున్నారనీ, వాటిని ప్రజలు కొనుగోలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఆ భూమి వద్ద నోటీస్ బోర్డ్ పెట్టాలని చెప్పింది. అక్రమాలకు సహకరించిన అధికారుల వివరాలు కూడా అందజేయాలని సూచించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.



టైటిల్ నిలుపుకుంటారా?

- ఫేవరేట్‌గా డిఫెండింగ్ చాంప్ భారత్
- నేటి నుంచి అండర్-19 ప్రపంచకప్

జొహనెస్‌బర్గ్ : ఐసీసీ 15వ అండర్-19 మెన్స్ ప్రపంచకప్ నేటి నుంచి ఆరంభం కానుంది. శ్రీలంకలో జరగాల్సిన ఈ జూనియర్ వరల్డ్‌కప్.. ఇటీవల ఆ దేశ క్రికెట్ బోర్డుపై ఐసీసీ సస్పెన్షన్ వేటు విధించటంతో దక్షిణాఫ్రికాకు మారింది. 16 జట్లు పోటీపడతున్న మెగా ఈవెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ యువ భారత్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఐదుసార్లు (2000, 2008, 2012, 2018, 2022) అండర్-19 ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత్.. ఈ టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది. నేడు ఐర్లాండ్, అమెరికా పోరుతో వరల్డ్‌కప్ షురూ కానుండగా.. మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ తలపడనున్నాయి. ఫిబ్రవరి 11న ఫైనల్ షెడ్యూల్ చేశారు. 16 జట్లు గ్రూప్ దశలో నాలుగేసి జట్లతో నాలుగు గ్రూపులుగా ఆడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-3 జట్లు సూపర్‌సిక్స్‌కు చేరుకుంటాయి. ఇక్కడ 12 జట్లు ఆరేసి జట్లుగా రెండు గ్రూపుల్లో పోటీపడతాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. శనివారం బంగ్లాదేశ్‌తో పోరుతో టీమ్ ఇండియా టైటిల్ డిఫెన్స్ మొదలుపెట్టనుంది.

స్వైటెక్ దూకుడు

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

- మూడో రౌండ్లో టాప్ సీడ్
- రెండో రౌండ్లో నాగల్ ఓటమి

వరల్డ్ నం.1, టాప్ సీడ్ ఇగా స్వైటెక్ దూకుడు పెంచింది. మహిళల సింగిల్స్‌లో వరుసగా రెండో విజయంతో మూడో రౌండ్లో అడుగుపెట్టింది. భారత సంచలనం సుమిత్ నాగల్ జోరుకు రెండో రౌండ్‌లోనే బ్రేక్ పడింది. చైనా ఆటగాడితో ఉత్కంఠ పోరులో సుమిత్ నాగల్ పోరాడి ఓడాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సీడెడ్ ఆటగాడిపై విజయంతో పాటు రూ.1 కోటి నగదు బహుమానంతో స్వదేశానికి రానున్నాడు.

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)

మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, టైటిల్ ఫేవరేట్ ఇగా స్వైటెక్ (పోలాండ్) దూసుకుపోతుంది. గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పోలాండ్ భామ మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. అమెరికా అమ్మాయి డానిలీ కొలిన్స్‌పై 6-4, 3-6, 6-4తో గెలుపొందింది. ఓ ఏస్ కొట్టిన స్వైటెక్.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. కొలిన్స్ ఆరు సార్లు స్వైటెక్ సర్వ్‌ను బ్రేక్ చేసి భయపెట్టగా.. స్వైటెక్ ఏడు సార్లు సర్వ్‌ను బ్రేక్ చేసి పైచేయి సాధించింది. పాయింట్ల పరంగా 104-100తో స్వైటెక్‌కు కొలిన్స్ గట్టి పోటీ ఇచ్చింది. టైటిల్ ఫేవరేట్లలో ఒకరైన ఎలెనా రిబకినా కఠిన పోరులో పరాజయం పాలైంది. కజకిస్థాన్ స్టార్ రెండో రౌండ్లో 4-6తో తొలి సెట్‌ను చేజార్చుకున్నప్పటికీ.. 6-4తో రెండో సెట్‌లో పుంజుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్ సూపర్ టైబ్రేకర్‌కు దారితీసింది. 6-6తో రిబకినా, అనా బ్లింకోవా సమవుజ్జీలుగా నిలిచారు. ఈ దశలో 22-20తో సూపర్ టైబ్రేకర్‌లో బ్లింకోవా పైచేయి సాధించింది. రిబకినాను ఇంటిముఖం పట్టించింది. ఇంగ్లాండ్ స్టార్ ఎమ్మా రాడుకాను సైతం నిష్క్రమించింది. చైనా అమ్మాయి వాంగ్ యఫాన్ 6-4, 4-6, 6-4తో ఎమ్మాపై అదిరే విజయం నమోదు చేసింది. అమెరికా క్రీడాకారిణి స్లోనె స్టీఫెన్స్ 4-6, 6-3, 6-3తో రెండో రౌండ్లో గెలుపొందింది. దరియ కసట్కినాపై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. 11వ సీడ్ జెలెనా ఒస్టాపెంకో 6-0, 3-6, 6-4తో లోకల్ స్టార్ అజ్లాను ఓడించి మూడోరౌండ్‌కు చేరుకుంది. విక్టోరియ అజరెంక 6-4, 3-6, 6-2తో క్లారాపై గెలుపొందింది. ఎలిని స్విట్లోవా 6-1, 6-3తో వరుస సెట్లలో విక్టోరియ తోమోవపై అలవోక విజయం సాధించింది.



నాగల్ ఓటమి

మెన్స్ సింగిల్స్‌లో భారత స్టార్ సుమిత్ నాగల్ జోరుకు తెరపడింది. గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో చైనా ఆటగాడు షాంగ్ చేతిలో నాలుగు సెట్ల పోరులో నిరాశపరిచాడు. 6-2తో తొలి సెట్‌ను గెల్చుకున్న నాగల్.. విజయంపై ఆశలు రేకెత్తించాడు. కానీ వరుసగా మూడు సెట్లలో 3-6, 5-7, 4-6తో నిరాశపరిచి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుమిత్ నాగల్ రెండో రౌండ్‌కు చేరుకుని కనీసం సుమారు రూ.1 కోటి ప్రైజ్‌మనీ దక్కించుకున్నాడు. ఆరో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) మారథాన్ మ్యాచ్‌లో గట్టెక్కాడు. 7-5, 3-6, 4-6, 7-6(7-5), 7-6(10-7)తో లుకాస్ క్లెన్ (క్రొయేషియా)పై పైచేయి సాధించాడు. రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ సైతం మూడో రౌండ్లో అడుగుపెట్టాడు. 6-4, 6-7(3-7), 6-3, 7-6(7-3)తో లోరెంజో సోనెగొపై గెలుపొందాడు. 11వ సీడ్ ఆటగాడు కాస్పర్ రూడ్ 6-3, 6-7(5-7), 6-3, 3-6, 7-6(10-7) ఐదు సెట్ల సమరంలో మాక్స్ పర్సెల్‌ను ఓడించాడు. రష్యా స్టార్,3వ సీడ్ డానిల్ మెద్వదేవ్ సైతం ఐదు సెట్ల పోరాటం చేశాడు. 3-6, 6-7(1-7), 6-4, 7-6(7-1), 6-0తో ఎమిల్‌పై గెలుపొందాడు. తొలి రెండు సెట్లు కోల్పోయి ఓటమి ప్రమాదంలో పడినా.. వరుసగా మూడు సెట్లలో పైచేయి సాధించి మూడో రౌండ్‌కు చేరుకున్నాడు.



ఈ రేసులో ఇండీ రేసింగ్ అడుగు

ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్‌లో తొలిసారి మన జట్టు
సీజన్2 ఫైనల్స్‌కు వేదిక కానున్న భారత్

నవతెలంగాణ - హైదరాబాద్

ఫార్ములా ఈ రేసుతో అంతర్జాతీయ ఎఫ్1 స్థాయి రేసింగ్ అనుభూతిని ఆస్వాదించిన భారత అభిమానులు.. ఇప్పుడు మోటార్‌సైకిల్ రేసింగ్‌లోనూ సరికొత్త అనుభూతిని పొందనున్నారు. ఈ ఏడాది నుంచి అంతర్జాతీయ మోటార్‌సైకిల్ సమాఖ్య (ఎఫ్ఐఎం) ఈ- ఎక్స్‌ప్లోరర్‌లో తొలిసారి భారత జట్టు పోటీపడనుంది. ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు చెందిన కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ ఓ జట్టును సొంతం చేసుకుంది. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ సీజన్2లో కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ నుంచి ఇండీ రేసింగ్ జట్టు బరిలోకి దిగనుంది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ వ్యవస్థాపకులు అభిషేక్ రెడ్డి కంకణాల ప్రకటించారు. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ సహ వ్యవస్థాపకురాలు కేరిన్ ముంటెతో కలిసి ఇండీ రేసింగ్ జట్టును ఆవిష్కరించారు. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్‌లో ఇండీ రేసింగ్ పదో జట్టుగా నిలువనుంది. ఈ ఏడాది రేసింగ్ సీజన్ ఫిబ్రవరి నుంచి ఆరంభం కానుంది. జపాన్, నార్వే, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌లు తొలి నాలుగు రేసులకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. సీజన్ ఫైనల్స్‌కు ఏడాది చివర్లో భారత్ వేదికగా నిలువనుంది.

హైదరాబాద్‌లో ఫైనల్స్! :

'ఎఫ్ఐఎంతో తొమ్మిదేండ్లకు కాంట్రాక్టు ఒప్పందం చేసుకున్నాం. భారత్ నుంచి తొలి రేసింగ్ జట్టుగా ఇండీ రేసింగ్ నిలువనుంది. మన దగ్గర ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ రేసింగ్‌తో పర్యావరణహిత వాహనాలను సైతం ప్రోత్సహించేందుకు అడుగు పడుతుంది. ఈ నవంబర్, డిసెంబర్‌లో హైదరాబాద్ వేదికగా ఈ ఎక్స్‌ప్లోరర్ రేసింగ్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బ్యాడ్మింటన్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, గోల్ఫ్ లీగ్‌లో మా భాగస్వామ్యం ఆ క్రీడలకు గొప్ప దన్నుగా నిలిచింది. రేసింగ్‌లోనూ అదే తరహా ఆదరణ ఆశిస్తున్నాం. భారత రేసింగ్ అభిమానులు ఇండీ రేసింగ్ జట్టుకు మద్దతు ఇస్తారనే విశ్వాసం ఉంది' అని కంకణాల అభిషేక్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ వరల్డ్ చాంపియన్లు ఐశ్వర్య, శాంద్ర గోమెజ్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్‌పై కన్నేసి..

- సిక్కింతో హైదరాబాద్ ఢీ
- నేటి నుంచి రంజీ మ్యాచ్

హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో అదరగొడుతున్న హైదరాబాద్.. ముచ్చటగా మూడో విజయంపై కన్నేసింది. తొలి రెండు మ్యాచుల్లో మేఘాలయ, నాగాలాండ్‌పై బోనస్ పాయింట్లతో గెలుపొందిన హైదరాబాద్ ప్లేట్ డివిజన్‌లో అగ్రస్థానంలో నిలిచింది. నేడు హైదరాబాద్ వేదికగా జరుగున్న మ్యాచ్‌లో సిక్కింతో తలపడనుంది. టీ20 సిరీస్ ముగియటంతో రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ నేడు హైదరాబాద్ తరఫున బరిలోకి దిగుతాడా లేదంటే విశ్రాంతి తీసుకుంటాడా అనేది తెలియాలి. తొలి మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించిన రాహుల్ సింగ్ సహా తన్మయ్ అగర్వాల్, చందన్ సహాని, రోహిత్ రాయుడు మంచి ఫామ్‌లో ఉన్నారు. రవితేజ, చామ మిలింద్, తనయ్ త్యాగరాజన్‌లు బంతితో రాణిస్తున్నారు. సిక్కిం సైతం తొలి రెండు మ్యాచుల్లో విజయాలు సాధించింది. ఇటు హైదరాబాద్, అటు సిక్కిం హ్యాట్రిక్ విజయంపై గురి పెట్టాయి. బలమైన హైదరాబాద్‌కు ఎదురొడ్డి.. సిక్కిం నాలుగు రోజుల పాటు పోరాడగలదా? ఆసక్తికరం. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్‌కు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. హైదరాబాద్, సిక్కిం రంజీ మ్యాచ్ ఉదయం 9.30 గంటలకు ఆరంభం.

ఇక కబడ్డీ కబడ్డీ

- నేటి నుంచి హైదరాబాద్‌లో ప్రో కబడ్డీ



హైదరాబాద్ : తెలంగాణలో సంక్రాతి సందడి తర్వాత క్రీడా హంగామా మొదలైంది. హైదరాబాద్ వేదికగా వరుసగా రెండు వారాలు మెగా స్పోర్ట్స్ ఈవెంట్లు జరుగనున్నాయి. ఓ వైపు జనవరి 25 నుంచి ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టుకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతుండగా, మరోవైపు నేటి నుంచి గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రో కబడ్డీ లీగ్ మ్యాచులు ఆరంభం కానున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల జట్టుగా తెలుగు టైటాన్స్ ప్రో కబడ్డీలో పోటీపడుతుంది. నేడు బెంగళూర్ బుల్స్, తెలుగు టైటాన్స్ మ్యాచ్‌తో హైదరాబాద్ అంచె పోటీలు షురూ కానున్నాయి. జనవరి 24న తెలుగు టైటాన్స్, తమిళ తలైవాస్ మ్యాచ్‌తో ఇక్కడ ప్రో కబడ్డీ లీగ్ అంచె ముగియనుంది. హైదరాబాద్ అంచె పోటీల ప్రారంభం సందర్భంగా సినీ నటుడు నందమూరి బాలకృష్ణ గురువారం తన నివాసంలో తెలుగు టైటాన్స్ జెర్సీని ఆవిష్కరించారు. ఇక 12 జట్లు పోటీపడుతున్న ప్రో కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు 12 మ్యాచులు ఆడిన టైటాన్స్.. ఒక్క మ్యాచ్‌లోనే గెలుపొందింది. 11 మ్యాచుల్లో పరాజయాలు చవిచూసింది. సొంతగడ్డపై నాలుగు మ్యాచులు ఆడనున్న తెలుగు టైటాన్స్ ఇక్కడైనా గెలుపు బాట పడుతుందేమో చూడాలి.

క్వార్టర్స్‌లో ప్రణయ్

- సాత్విక్, చిరాగ్ జోడీ సైతం
- ఇండియా ఓపెన్ సూపర్ 750



న్యూఢిల్లీ : ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నీలో భారత అగ్రశ్రేణి షట్లర్లు సత్తా చాటుతున్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్.ఎస్ ప్రణయ్ క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకోగా.. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ సైతం క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. గురువారం జరిగిన మెన్స్ డబుల్స్ ప్రీ క్వార్టర్స్‌లో సాత్విక్, చిరాగ్‌లు 21-14, 21-15తో వరుస గేముల్లో గెలుపొందారు. రెండో సీడ్ సాత్విక్, చిరాగ్‌లు చైనీస్ తైపీ జోడీని చిత్తు చేశారు. రెండు గేముల్లోనూ చైనీస్ తైపీ జోడీ చింగ్, యాంగ్ నుంచి మనోళ్లకు ప్రతిఘటన ఎదురుకాలేదు. నేడు క్వార్టర్‌ఫైనల్లో ఐదో సీడ్, డెన్మార్క్ జోడీ కిమ్, ఆండర్స్‌తో సాత్విక్, చిరాగ్‌లు అమీతుమీ తేల్చుకోనున్నారు. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో సహచర షట్లర్ ప్రియాన్షు రజావత్‌పై హెచ్.ఎస్ ప్రణయ్ పైచేయి సాధించాడు. మూడు గేముల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో 20-22, 21-14, 21-14తో ప్రణయ్ సాధికారిక విజయం నమోదు చేశాడు. నేడు సెమీస్ బెర్త్ కోసం చైనీస్ తైపీ షట్లర్ వాంగ్ జువీతో ప్రణయ్‌తో పోటీపడనున్నాడు.

ఎన్టీఆర్.. చిరకాలం గుర్తుంటారు

ఘనంగా 'మనదేశం' 75 సంవత్సరాల విజయోత్సవ వేడుక



ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల విజయోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఆధ్వర్యంలో 'మనదేశం' చిత్ర నిర్మాత కృష్ణవేణి, ఆ చిత్ర దర్శకుడు ఎల్.వి.ప్రసాద్ తనయుడు రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ అధినేత విశ్వనాథ్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ ఛైర్మన్ జనార్థన్ మాట్లాడుతూ, 'ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం రోజున ఆయన నటించిన 'మనదేశం' సినిమా 75 సంవత్సరాల వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉంది. ఎందరో నాయకులు వస్తారు వెళ్తారు, కానీ ప్రజలకు సేవ చేసిన వారే చిరకాలం గుర్తుంటారు. అలాంటి గొప్ప నాయకుడు ఎన్టీఆర్' అని చెప్పారు. 'తెలుగు సినిమా రంగంపై ఎన్టీఆర్ వేసిన ముద్ర చెరగనిది. నటుడిగా, నిర్మాతగా, స్టూడియో ఓనర్‌గా, దర్శకుడిగా తెలుగు సినిమా అభివృద్ధికి బాటలు వేశారు. ఎన్టీఆర్ రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ చేశారు. ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆ తర్వాతి ముఖ్యమంత్రులు కొనసాగించారు' అని నిర్మాత ఆదిశేషగిరిరావు చెప్పారు. నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ, 'వజ్రాన్ని కూడా సానపట్టాలి. అలా 'మనదేశం' సినిమాలో అవకాశం ఇచ్చి ఎన్టీఆర్‌ను నటుడిగా మెరుగులు దిద్దింది ఎల్వీ ప్రసాద్, కృష్ణవేణి అమ్మకి మా కుటుంబం ఎంతో రుణపడి ఉంటుంది' అని తెలిపారు. శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ, మేము నిర్మించిన 'మనదేశం' చిత్రం 75 సంవత్సరాల వేడుక జరగటం, ఆ సినిమా ద్వారా రామారావుని మేము పరిచయం చేయటం మాకు ఎంతో ఆనందంగా ఉంది' అని చెప్పారు. ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, పూర్ణా పిక్చర్స్ విశ్వనాథ్, నిర్మాతల మండలి తుమ్మల ప్రసన్నకుమార్, సీనియర్ జర్నలిస్ట్ భగీరథ, దొప్పలపూడి రామమోహనరావు, అట్లూరి నారాయణరావు, విక్రమ్ పూల, మండవ సతీష్, శ్రీపతి సతీష్ అతిథులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

వాస్తవ ఘటనలతో గోట్ లైఫ్



పృథ్వీరాజ్ సుకుమారన్

మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' నవల ఆధారంగా ఈ సినిమాను డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.

విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా, భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఏప్రిల్ 10న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో గురువారం ఈ సినిమా నుంచి సెకండ్ పోస్టర్‌ను బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు.

'ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా..' అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సందర్భంగా క్యాప్షన్ రాశారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ ఎమోషనల్‌గా ఉంది. ఒక ఆశతో సుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్న కథానాయకుడి భావోద్వేగం అంతా ఆయన మొహంలో కనిపిస్తోంది. నజీర్ క్యారెక్టర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్ ఎంతగా ఒదిగిపోయారో ఈ పోస్టర్ చూపిస్తోంది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఇందులో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావడం విశేషం. ఈ చిత్రానికి ఎడిటర్ - శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రఫీ - సునీల్ కేఎస్, సౌండ్ డిజైన్ - రసూల్ పూకుట్టి, మ్యూజిక్ - ఏఆర్ రెహమాన్, నిర్మాణం - విజువల్ రొమాన్స్, దర్శకత్వం - బ్లెస్సీ.

నవచిత్రం

యూనిక్ కాన్సెప్ట్‌తో భారీ మల్టీస్టారర్ సినిమా



పుస్కూర్ రామ్మోహన్‌రావు, ధనుష్, శేఖర్ కమ్ముల

ధనుష్, నాగార్జున అక్కినేని నటిస్తున్న క్రేజీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌కి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి (ఏషియన్ గ్రూప్ యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తునారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ఈ సినిమా గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. పూజా కార్యక్రమానికి సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు, భరత్ నారంగ్, జాన్వీ నారంగ్ తదితరులు హాజరయ్యారు. ధనుష్‌తో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించడంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది.

సంక్రాంతికి వచ్చిన ధనుష్, నాగార్జున చిత్రాలు కెప్టెన్ మిల్లర్ (తమిళం), నా సామిరంగ బ్లాక్‌బస్టర్‌లను అందించడంతో ఈ మల్టీ-స్టారర్ ప్రాజెక్ట్ పై ఉన్న ఎగ్జైట్‌మెంట్ రెట్టింపు అయ్యింది. ఇద్దరు స్టార్స్‌ని బిగ్ స్క్రీన్స్ పై కలసి చూడటాని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది.

రెండు బ్యాక్-టు-బ్యాక్ బ్లాక్‌బస్టర్స్ ఫిదా, లవ్ స్టోరీని రూపొందించిన తర్వాత శేఖర్ కమ్ముల బిగ్ కాన్వాస్‌పై యూనిక్ కథతో ఈ మల్టీస్టారర్‌ని రూపొందిస్తున్నారు. టెక్నికల్ పరంగానూ సినిమా సాలిడ్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైన్: రామకృష్ణ సబ్బని, మోనికా నిగోత్రే.

25న తెలుగులో కెప్టెన్ మిల్లర్ రిలీజ్

ధనుష్ నటించిన మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 25న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఈనెల 12న సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది. ఇదిలా ఉంటే, లేటెస్ట్‌గా హీరోలు నాగార్జున, వెంకటేష్ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ఈ చిత్ర తెలుగు థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ఫిబ్రవరి 9న రిలీజ్



పృథ్వీరాజ్ సుకుమారన్

సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ కాంబోలో రూపొందిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా నిర్వహించిన ఈవెంట్‌లో ట్రైలర్‌ని లాంచ్ చేసింది.

హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, 'తెలుగు సినిమా ముద్దు బిడ్డ, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు వర్ధంతి నేడు. ఆయన్ని స్మరిస్తూ మా ట్రైలర్‌ని లాంచ్ చేశాం. దర్శకుడు విఐ ఆనంద్ అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని దాదాపు రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. ఇందులో 'నిజమేనే చెబుతున్నా..' పాట చాలా పెద్ద హిట్ అయ్యింది. దీనికి పూర్తి కారణం ప్రేక్షకుల ఆదరణ. చాలా గొప్పగా ఆదరించారు. ఫిబ్రవరి 9న దెయ్యాలు, భూతాలు, మ్యాజిక్కు, మంచి హ్యూమర్, పాటలు, బోల్డెంత యాక్షన్ ఉన్న చిత్రాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. ఊరు పేరు భైరవకోన కమర్షియల్లీ ప్యాకేజ్డ్ ఎంటర్ టైనర్' అని తెలిపారు.

దర్శకుడు విఐ ఆనంద్ మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో ఇది ఛాలెంజింగ్ ప్రాజెక్ట్. ప్రతి సినిమాతో ప్రేక్షకులు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని కోరుకుంటాను. ఈ సినిమా ఆడియెన్స్‌కి కొత్త అనుభూతిని, ఎగ్జైట్‌మెంట్‌ని ఇస్తుంది. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ అద్భుతంగా నటించారు. వీరితో పాటు చాలా మంచి స్టార్ కాస్ట్ ఉంది. ఈ చిత్రం ఖచ్చితంగా ఆడియన్స్‌కి సరికొత్త అనుభూతినిస్తుంది' అని అన్నారు.

'ఈ చిత్రం ప్రేక్షకులందరినీ అలరిస్తుంది. మంచి ప్రేమకథ, కామెడీ, ఫాంటసీ, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం' అని నిర్మాత రాజేష్ దండా అన్నారు.

హీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ, 'ఈ చిత్రంలో మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు విఐ ఆనంద్‌కి ధన్యవాదాలు. సందీప్ కిషన్ అమెజింగ్ కోస్టార్. గ్రేట్ ప్రొడ్యూసర్స్ ఎక్కడా రాజీపడకుండా సినిమాని చాలా గొప్పగా నిర్మించారు. శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. 'నిజమేనే చెబుతున్న..' పాటకు చాలా అద్భుతమైన రీచ్ వచ్చింది' అని తెలిపారు. 'ఈ చిత్రంలోని రెండు పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు విడుదలైన ట్రైలర్ ఇంకా అద్భుతంగా అనిపించింది. ఈ చిత్రం ప్రేక్షకులకు రోలర్ కోస్టర్ రైడ్‌లాంటి అనుభూతిని అందిస్తుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్‌ని ఇస్తుంది' అని మరో హీరోయిన్ కావ్య థాపర్ చెప్పారు.

దేశంలోనే ఎవ్వరికీ దక్కని గౌరవం ఎన్టీఆర్ సొంతం



నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు నందమూరి మోహన్ కృష్ణ, నందమూరి మోహన రూపా, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రెటరీ టి.ప్రసన్న కుమార్, ఎఫ్ ఎన్ సి సి సెక్రటరీ మోహన్ ముళ్ళపూడి, ఎక్స్ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.

ఈ సందర్భంగా నందమూరి మోహన కృష్ణ మాట్లాడుతూ, 'మరణం లేని తెలుగు జాతి గౌరవం మా నాన్న నందమూరి తారక రామారావు. భౌతికంగా మా నుండి దూరమై 28 ఏళ్ళ గడిచిన మనసా - ఆలోచనల్లోనూ, వాచా - మా మాటల్లోనూ, కర్మణా - మా చేతల్లోనూ మాతోనే ఉండి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు పెను సంచలనం. సినిమాల్లో, రాజకీయాల్లో ఎన్టీఆర్ అనే పేరు చెరగని ముద్ర వేసుకుంది' అని అన్నారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ, 'మరణం లేని మహా నాయకుడు నందమూరి తారక రామారావు. సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది అలాగే రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి. భారతదేశంలోనే ఎవరికీ దక్కని గౌరవం ఆయన సొంతం. ఫిలింనగర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టాలి అని గవర్నమెంట్‌కి విన్నవించు కుంటున్నాం' అని తెలిపారు. 'రాముడుగా చేసినా, రావణాసురుడిగా చేసినా, నాయకుడిగా, ప్రతినాయకుడిగా చేసినా అది ఒక్క ఎన్టీఆర్‌కే చెల్లింది. ఫిలింనగర్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఉంది అని మనం గర్వంగా కాలర్ ఎగరేసుకొని చెప్పేలాగా ఈ రోజు ఈ కార్యక్రమం జరగడం తెలుగు వాళ్ళు గర్వించదగ్గ విషయం. ఎన్టీఆర్ ఒక చరిత్ర.. ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

ప్రతీ జిల్లాకు హెలిప్యాడ్ ఏర్పాటు లక్ష్యం

ఆరేండ్లలో విమానయానం రెట్టింపు

- వచ్చే ఐదేండ్లలో 200 విమానాశ్రయాలకు విస్తరణ
- మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి
- వేడుకగా వింగ్స్ ఇండియా 2024 ప్రారంభం



నవతెలంగాణ - బిజినెస్ బ్యూరో

ప్రతీ జిల్లాలో ఒక హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సిందియా అన్నారు. వచ్చే ఆరేండ్లలో విమానయాన ప్రయాణికుల రెట్టింపు కానుందని ఆయన అంచనా వేశారు. విమానాల కొనుగోళ్లలో అమెరికా, చైనా తర్వాత భారత్ అతిపెద్ద దేశంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శనను గురువారం మంత్రి జ్యోతిరాధిత్య లాంచనంగా ప్రారంభించారు. ఎయిరిండియా ఎయిర్‌బస్ ఎ350ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వికె సింగ్, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జ్యోతిరాధిత్య మాట్లాడుతూ.. ముంబయి, ఢిల్లీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. దేశంలో మరిన్ని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు నిర్మించాల్సి ఉందన్నారు. దేశంలో 15 శాతం మహిళలు పైలట్లు, కెప్టెన్లుగా ఉన్నారని.. ఇది ప్రపంచంలోనే అధికమన్నారు. ఇటీవల డ్రోన్లకు ఎంతో డిమాండ్ పెరిగిందన్నారు. ఈ రంగంలోనూ డ్రోన్ మహిళ పైలట్లను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇటీవల ఇండిగో, ఎయిర్‌ఇండియా, ఆకాశ ఎయిర్‌లైన్స్ పెద్ద మొత్తంలో బోయింగ్, ఎయిర్‌బస్ కంపెనీలకు విమానాలను ఆర్డర్ ఇచ్చాయన్నారు.

గతేడాది 2023లో 15.3 కోట్లుగా నమోదయిన దేశీయ విమానయాన ప్రయాణికుల సంఖ్య.. 2030 నాటికి 30 కోట్లకు చేరుకుంటుందని మంత్రి జ్యోతిరాధిత్య అంచనా వేశారు. విమాన ప్రయాణికుల పరంగా ప్రపంచంలోనే భారత్ మూడో స్థానంలో ఉందన్నారు.

సాధారణ పౌరుడికి కూడా విమాన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందన్నారు. ఆ దిశగా సరలీకరిస్తున్నామని చెప్పారు. పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రయాణికుల పెరుగుదలకు తగినట్లుగా తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ రంగంలో గడిచిన పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. 2047 నాటికి ఈ రంగాన్ని 20 లక్షల డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత పదేళ్లలో కొత్తగా 75 విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చామని.. ప్రస్తుతం 149గా ఉన్న ఈ సంఖ్యను వచ్చే 2030 నాటికి 200కు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. 2023లో 1,622 వాణిజ్య పైలట్ లైసెన్సులు జారీ చేశామన్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల సంఖ్య 2,700 నుంచి దాదాపు 4,000కి పెరిగిందన్నారు. ఈ ఏడాది అదనంగా 500 మంది ఉద్యోగులు చేరనున్నట్టు తెలిపారు.

106 దేశాల నుంచి రాక..

పౌర విమానయాన శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరుగనున్న ఈ ప్రదర్శనకు ప్రపంచ దేశాల నుంచి ఆ రంగం ప్రతినిధులు హాజరవుతున్నారు. 106 దేశాల నుంచి 1500 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 విమానంతో పాటు భారీ విమానాలు, చార్టెడ్ ఫ్లైట్లు, హెలికాప్టర్లు, డ్రోన్లను ప్రదర్శించారు. చివరి రెండు రోజులు 20, 21 తేదీల్లో సందర్శకులను అనుమతిస్తారు. టికెట్ ధర రూ.750గా నిర్ణయించారు. బుక్‌మై షో యాప్ ద్వారా ఈ టికెట్లను కొనుగోలు చేసుకోవడానికి వీలుంది. భారత వాయుసేనకు చెందిన సారంగ్ బృందం నిర్వహించిన ప్రత్యేక విన్యాసాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి.

బోయింగ్‌కు ఆకాశ ఎయిర్ భారీ ఆర్డర్

విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ గురువారం బోయింగ్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది. బోయింగ్ '737 మ్యాక్స్' మోడల్‌కు చెందిన 150 విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చింది. తన సేవల విస్తరణలో భాగంగా ఈ ఒప్పందం కుదుర్చుకుంది. దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మార్గాల్లో సర్వీసులను ప్రారంభించేందుకు వీటిని వినియోగించనున్నట్లు తెలిపింది. తాజా ఆర్డర్‌తో కలిపి మొత్తం విమానాల సంఖ్య 226కు చేరనుంది. ఇప్పటి వరకు దేశీయంగానే సేవలందిస్తున్న ఆకాశ ఎయిర్ త్వరలోనే అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించనుంది. ఇందుకు గతేడాదే అనుమతులు పొందింది.

2,840 కొత్త విమానాలు అవసరం : ఎయిర్‌బస్

వచ్చే 20 ఏళ్లలో భారత్‌కు 2,840 కొత్త విమానాలు, 41,000 మంది పైలట్‌లతో పాటు 47,000 మంది సాంకేతిక సిబ్బంది అవసరమవుతుందని ఎయిర్‌బస్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ రెమి మైలార్డ్ అన్నారు. వింగ్స్ ఇండియా ప్రదర్శన వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెమి మాట్లాడుతూ.. ఎయిర్‌బస్ ప్రస్తుతం భారత్ నుంచి 750 మిలియన్ డాలర్ల వ్యాపారాన్ని కలిగి ఉండగా.. దశాబ్దం చివరి నాటికి భారతదేశం నుండి 1.5 బిలియన్ డాలర్లకు రెట్టింపు అవుతుందని ఆయన అంచనా వేశారు. గతేడాది ఎయిర్‌బస్ 750 విమానాల కోసం ఆర్డర్‌లను పొందిందని.. ఇందులో 75 యూనిట్లను డెలివరీ చేసిందన్నారు. గతేడాది ఇండిగో నుంచి 41, ఎయిర్ ఇండియా నుంచి 19, విస్తారా నుంచి 14, గో ఫస్ట్ నుంచి ఒక్కటి చొప్పున ఆర్డర్లను సంపాదించిందన్నారు. భారత్ నుంచి అంతర్జాతీయ విమానయాన సేవల్లో ఎ350 విప్లవాన్ని సృష్టించనుందన్నారు. ఇప్పటికే వాటిలో ఆరు విమానాలను గత సంవత్సరం ఎయిర్ ఇండియాకు డెలివరీ చేశామని రెమీ వెల్లడించారు. వచ్చే 20 ఏళ్లలో భారతదేశం ఏటా 6.2 శాతం వృద్ధితో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉండొచ్చన్నారు.

ఆపదలో వున్న మరో వాణిజ్య నౌకని కాపాడిన ఐఎన్ఎస్ విశాఖపట్నం

న్యూఢిల్లీ : ఎర్ర సముద్రంలో, అడెన్ జలసంధిలో హౌతి రెబెల్స్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజాగా మార్షల్ ఐల్యాండ్ పతాకంతో వున్న వాణిజ్య నౌక ఎం.వి.జెన్‌కో పికార్డిని భారత నావికాదళం కాపాడింది. బుధవారం రాత్రి 11.11గంటలకు పికార్డి నౌకపై డ్రోన్ దాడి జరగడంతో కాపాడాలంటూ పంపిన సందేశానికి స్పందించిన భారత నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ విశాఖపట్నం నౌక రంగంలోకి దిగింది. అడెన్ జలసంధిలో గస్తీ చర్యలు చేపట్టింది. బుధవారం అర్ధరాత్రి దాటిన అరగంటకే ఆ నౌకలోని సభ్యులతో మాట్లాడింది. వారికి అవసరమైన సాయం అందించిందని భారత నావికాదళం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా మరణాలు సంభవించినట్లు వార్తలందలేదని, నౌక కూడా తన ప్రయాణాన్ని సాగిస్తోందని తెలిపింది. జనవరి 11న ఈజిప్ట్‌లోని సఫగా ఓడరేవు నుండి బయలుదేరిన పికార్డి నౌక 24న తమిళనాడులోని తూత్తుకుడికి రావాల్సి వుంది. సముద్ర జలాల్లో సముద్ర చౌర్యాన్ని నిరోధించేందుకు, భద్రతా విధుల్లో పాల్గొనేందుకు అరేబియా సముద్ర జలాల్లో 12 యుద్ధ నౌకలను భారత నావికాదళం మోహరించింది. యుద్ధనౌకలోని పేలుడు పదార్థాల నిర్వీర్య నిపుణులు గురువారం తెల్లవారు జామున బాధిత నౌకలో దెబ్బతిన్న ప్రాంతంలో సోదాలు చేపట్టారని నేవీ తెలిపింది. కూలంకషంగా తనిఖీలు జరిగిన అనంతరం ఆ నౌక ముందుకు సాగడానికి అనుమతినిచ్చారని తెలిపింది.

అయోధ్యపై స్మారక స్టాంపులు విడుదల చేసిన ప్రధాని

న్యూఢిల్లీ : అయోధ్యలోని రామాలయంపై ప్రధాని నరేంద్ర మోడీ గురువారం స్మారక స్టాంపులు విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా దేశాలు జారీ చేసిన స్టాంపుల పుస్తకాన్ని రాముడికి అంకితం చేశారు. స్టాంపుల డిజైన్లలో రామాలయం, 'మంగళ్ భవన్ అమంగళ్ హరి' అని రాసిన వాక్యాలు, సూర్యుడు, సరయూ నది, ఆలయంలో, చుట్టుపక్కల గల శిల్పాలు వున్నాయి. గురువారం విడుదల చేసిన ఆరు స్టాంపుల్లో అయోధ్యలోని రామాలయం, వినాయకుడు, హనుమంతుడు, జటాయువు, కేవట్‌రాజ్, మా శబరిలు వున్నాయి. ఇవన్నీ రాముడితో ముడిపడినవే. వీటిల్లోని ఐదు భౌతికాంశాలు పంచభూతాలైన ఆకాశం, గాలి, నీరు, నిప్పు, భూమిలకు ప్రతీకగా వున్నాయి. వివిధ సమాజాల్లో శ్రీరాముడి పట్ల ఆకర్షణను ప్రదర్శించే ప్రయత్నంగా ఈ స్టాంపులపై పుస్తకాన్ని తీసుకువచ్చారు. 48పేజీల ఈ పుస్తకంలో అమెరికా, న్యూజీలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్‌లతో సహా 20 దేశాలు, కొన్ని ఐక్యరాజ్య సమితి సంస్థలు జారీ చేసిన స్టాంపులు వున్నాయి.

కేంద్ర కార్యాలయాలకు 22న ఒక పూట సెలవు

న్యూఢిల్లీ : అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ ఈ నెల 22న ఒక పూట సెలవు ప్రకటించినట్టు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయోధ్యలో జరిగే రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, కేంద్ర పారిశ్రామిక సంస్థల కార్యాలయాలన్నీ మధ్యాహ్నం 2.30 గంటల వరకు మూతపడి వుంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ జారీ చేసిన ఆదేశాలు పేర్కొన్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సహా 7వేల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వివిధ దేశాల నుంచి వందమందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు.

లౌకిక విలువలు ప్రమాదంలో పడుతున్నాయంటూ సీపీఐ(ఎం) విమర్శ

ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట శలవు ప్రకటించడం, అలాగే ఈ కార్యక్రమానికి మొత్తంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడం చూస్తుంటే మతపరమైన అంశాన్ని ప్రభుత్వం రాజకీయం చేయడం ఎక్కువైందని స్పష్టమవుతోందని సీపీఐ(ఎం) విమర్శించింది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలతో లౌకిక సూత్రాలకు, విలువలకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని పేర్కొంది. వీటిని తక్షణమే రద్దు చేయడం అత్యవసరమని సీపీఐ(ఎం) ఒక ప్రకటనలో పేర్కొంది.

2047 నాటికి అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా భారత్

- కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింథియా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచంలో 2047 నాటికి భారతదేశం అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఎదుగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింథియా ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2047 నాటికి దేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశం తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాక భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. చెప్పులు ధరించే వ్యక్తి విమానంలో ప్రయాణించడమే మోడీ కల అని చెప్పారు. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్య ప్రజలకు విమాన సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆ పథకం కింద 517 మార్గాలు ప్రారంభమయ్యాయనీ, 2 వాటర్ ఏరోడ్రోమ్, 9 హెలిపోర్ట్‌లతో సహా 76 విమానాశ్రయాలను కలుపుతూ సేవలను విస్తరించామని వివరించారు. విమనాశ్రయాలను పునరుద్ధరిస్తున్నామన్నారు. దేశంలో 500 కొత్త ఇండిగో విమానాల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చామని చెప్పారు. డిమాండ్‌కు అనుగుణంగా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ కోర్సులను బోధించగలిగేటువంటి ఏవియేషన్ స్కూల్(జీఎంఆర్ స్కూల్ ఆఫ్ ఏవియేషన్)ను హైదరాబాద్‌లో ప్రారంభించామన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం మీడియా వర్క్ షాప్ నిర్వహించారు. దాన్ని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ సయ్యద్ ఇస్లాం ప్రారంభించారు.



ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణంపై పిల్

నవతెలంగాణ -హైదరాబాద్

టీఎస్ఆర్‌టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వివక్ష కిందకే వస్తుందనీ, అయినా ఆర్టీసీ వ్యవహారాలపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని పిల్‌లో పేర్కొన్నారు. ఉచిత ప్రయాణానికి వీలు కల్పిస్తూ ప్రభుత్వం గత నెల 8న జారీ చేసిన జీవో 47ను సస్పెండ్ చేయాలంటూ హైదరాబాద్‌లోని బండ్లగూడ ప్రాంతం నాగోల్‌కు చెందిన ఎ.హరేందర్ కుమార్ అనే ప్రయివేటు ఉద్యోగి పిల్ దాఖలు చేశారు. ఇందులో ప్రతివాదులుగా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్టీసీ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, న్యూఢిల్లీలోని జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖలను చేర్చారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 1950 నాటి రోడ్డు రవాణా చట్ట ప్రకారం ఆర్టీసీ కార్పొరేషన్ ఏర్పాటైందనీ, అందువల్ల ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని పిల్‌లో పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ప్రమాణానికి అనుమతి ఇవ్వడం ద్వారా పురుషుల పట్ల వివక్ష కొనసాగించినట్టేనని తెలిపారు. ఇది రాజ్యాంగంలోని 15వ అధికరణానికి వ్యతిరేకమన్నారు. అవసరం లేకపోయినా మహిళలు ప్రయాణించే పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ఫలితంగా టిక్కెట్లు కొనుగోలు చేసి పనులపై వెళ్లే పురుష ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీపై పడే ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం కూడా అన్యాయమనీ, సామాన్య ప్రజలు కట్టిన పన్నుల డబ్బును ఆవిధంగా వినియోగించడం చెల్లదన్నారు. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతించే జీవో 47 అమలును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని పిల్‌లో పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌కు హైకోర్టు రిజిస్ట్రీ నెంబర్‌ను కేటాయించాల్సివుంది.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకే ప్రకటనలు:హైకోర్టు

ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం జారీ చేసే అధికారిక ప్రకటనల వ్యవహారంపై గతంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలనే అమలు చేయాలని హైకోర్టు తేల్చి చెప్పింది. పత్రికల్లో ప్రకటనల జారీపై సుప్రీం మార్గదర్శకాలే అంతిమమని పేర్కొంది. కామన్ కాజ్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వాల మధ్య జరిగిన కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని సూచించింది. అధికారంలో ఉన్న నేతల ఫొటోలతో పత్రికల్లో ప్రకటనల పేరుతో చేసే ప్రచారానికి ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ ప్రేమ వాహిని అనే స్వచ్ఛంద సంస్థ 2010లో వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ జె. అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. 2009 ఎన్నికలకు ముందు రూ.20 కోట్ల దాకా పత్రికల్లో ప్రభుత్వం ప్రకటనలు జారీ చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.నాగేంద్రబాబు వాదించారు. ఇప్పుడు ఆ ఖర్చు దాదాపు వంద శాతం పెరిగిందన్నారు. ఆర్థిక నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వాల చర్యలు ఉంటున్నాయని పేర్కొన్నారు. అందువల్ల వ్యక్తిగత ప్రచారాన్ని కట్టడి చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇలాంటి ప్రకటనల ఖర్చును అభ్యర్థుల నుంచి రాబట్టేలా ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. వాదనల తర్వాత హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసి వ్యాజ్యంపై విచారణను మూసివేసింది.

మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ పాగా!

రాష్ట్రంలో 36 మున్సిపాల్టీల్లో నోటీసులు.. ఇప్పటికే నాలుగు హస్తగతం

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు బీఆర్ఎస్ చేతిలోనే..!
- ఖమ్మం కార్పొరేషన్ సహా అన్నింటిపైనా కన్ను

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి అధికార పగ్గాలు కాంగ్రెస్ చేపట్టడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ చేతిలో ఉన్న పలు జెడ్పీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లు, సహకార సంఘాల్లో వీలైనన్నింటినీ 'హస్త'గతం చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సాధారణంగానే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో అధికార పార్టీలోకి చేరేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపుతారు. ఏ చిన్న అవకాశం దొరికినా అభివృద్ధి పేరుతో పార్టీ ఫిరాయింపులకు దిగుతారు. ఆకర్షిస్తే ఏ మున్సిపాల్టీ అయినా 'హస్త'గతమయ్యే చాన్స్ ఉంది. దీన్ని కాంగ్రెస్ సొమ్ము చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రంలో 36 మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. ఆర్మూర్, నల్లగొండ, మంచిర్యాల, నస్పూర్ మున్సిపాల్టీలు ఇప్పటికే హస్తగతమయ్యాయి. మరికొన్ని కాంగ్రెస్ ఖాతాలోకి రానున్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నా.. అధికార పార్టీ వైపే చాలామంది మొగ్గుచూపుతున్నట్టు తెలుస్తోంది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు మున్సిపాల్టీలు సహా ఖమ్మం నగరపాలక సంస్థలో అవిశ్వాసానికి అనుగుణంగా పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న వైరా మున్సిపాల్టీ మినహాయిస్తే సత్తుపల్లి, మధిర మున్సిపాల్టీల్లో అవిశ్వాసానికి ఆకర్ష్ మంత్రం ప్రయోగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొత్తగూడెంలో స్థానికంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రాతినిధ్యం వహిస్తుండటం.. కాంగ్రెస్‌కు ఇక్కడ ఒకే ఒక్క కౌన్సిలర్ ఉన్న నేపథ్యంలో ఈ మున్సిపాల్టీ మినహా ఉమ్మడి జిల్లాలో మిగతా చోట్ల పాగా వేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

చర్చనీయాంశంగా ఇల్లెందు అ'విశ్వాసం' అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే ఇల్లెందులో అవిశ్వాసంపై చర్చ మొదలైంది. మాజీ ఎమ్మెల్యే హరిప్రియతో పొసగని మున్సిపల్ చైర్మెన్ డి.వెంకటేశ్వరరావు సహా నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చైర్మెన్‌తో కలిపి కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య ఐదుకు చేరింది. మున్సిపాల్టీల్లో మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా నాలుగేండ్ల కిందట జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ 19, కాంగ్రెస్ రెబల్ 3, సీపీఐ 1, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుంచి ఒక్కరు గెలిచారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి కోరం కనకయ్య ఎన్నికయ్యారు. ఇప్పటికే చైర్మెన్ కాంగ్రెస్‌లో చేరినప్పటికీ ఆయన స్థానంలో మరొకరిని ఎన్నిక చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. సరిగ్గా రెండ్రోజుల కిందట అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంకా అలకు సభ్యులు లేఖ ఇచ్చారు. దీనిలో బీఆర్ఎస్‌కు చెందిన 17 మంది, సీపీఐ, న్యూడెమో క్రసీ సభ్యులు ఇద్దరు మొత్తం 19 మంది సభ్యులు సంతకాలు చేశారు. చైర్మెన్‌గా ఖమ్మానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గణేశ్ భార్య సరిత తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ అవిశ్వాసానికి ఆమోదం లభిస్తే ఇల్లెందు చైర్మెన్ పీఠం తిరిగి బీఆర్ఎస్‌కు దక్కే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వైపు నుంచి అవిశ్వాసానికి అనుకూల సంకేతాలు రాకపోవచ్చనే చర్చ సాగుతోంది. కాబట్టి కాంగ్రెస్ చేతిలోనే మున్సిపాల్టీ ఉండే అవకాశం ఉంది.



ఒక్క కౌన్సిలర్ లేని సత్తుపల్లి 'హస్త'గతమయ్యేనా..?

సత్తుపల్లి మున్సిపాల్టీలో 23 వార్డులుండగా అన్నిచోట్లా బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఎన్నికయ్యారు. వీరిలో ఎన్నికలకు ముందు వైస్ చైర్మెన్ తోట సుజలారాణి సహా ఐదుగురు కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి మట్టా రాగమయి గెలిచారు.ఈ నేపథ్యంలో ఎక్కువ మంది కౌన్సిలర్లను కాంగ్రెస్ వైపు ఆకర్షిస్తే ఇక్కడ అవిశ్వాసం ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

కాంగ్రెస్‌లోనే వైరా చైర్మెన్.. అవిశ్వాసం లేనట్టే..!

ఖమ్మం జిల్లాలో ఒక కార్పొరేషన్‌తో పాటు మూడు మున్సిపాల్టీలున్నాయి. దీనిలో వైరా కాంగ్రెస్ చేతిలోనే ఉంది. సత్తుపల్లి, మధిరను బీఆర్ఎస్ నుంచి లాక్కునే యత్నాలు సాగుతున్నాయి. వైరా మున్సిపల్ చైర్మెన్ సూతగాని జైపాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌లో చేరారు. దీంతో అప్పట్లోనే అవిశ్వాసానికి నోటీసులు ఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్‌కు 16 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్‌కు ఇద్దరు, సీపీఐ(ఎం), స్వతంత్రులు ఒక్కొక్కరి చొప్పున ఉన్నారు. ఎన్నికల సమయంలో పలువురు పార్టీ మారడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ బలం సమమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, వైరా ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి రాందాస్ నాయక్ ఎన్నికైన దృష్ట్యా చైర్మెన్‌గా కాంగ్రెస్‌కు చెందిన జైపాలే కొనసాగే అవకాశం ఉంది.

ఉప ముఖ్యమంత్రి ఉన్నా మధిర సాధ్యమేనా..?

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర మున్సిపాల్టీ సైతం బీఆర్ఎస్ చేతిలోనే ఉంది. ఇక్కడ కూడా అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటే పెద్దఎత్తున ఆకర్షణకు ప్లాన్ చేయాలి. ఈ మున్సిపాల్టీల్లో 22 వార్డులకుగాను బీఆర్ఎస్‌కు 15 మంది, కాంగ్రెస్ ఇద్దరు, టీడీపీ ముగ్గురు, సీపీఐ(ఎం), స్వంత్రులు ఒక్కరు చొప్పున ఉన్నారు. వీరిలో స్వతంత్ర కౌన్సిలర్ మాధురి గతంలోనే బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇద్దరు కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఓ వార్డు కౌన్సిలర్ కొద్దిరోజుల కిందట మృతిచెందారు. మొత్తంగా బీఆర్ఎస్ బలం 13కు తగ్గింది. టీడీపీ ముగ్గుర్ని కలుపుకున్నా కాంగ్రెస్ బలం ఏడుగురికి చేరుతుంది. అవిశ్వాసం పెట్టాలంటే ఆపరేషన్ ఆకర్ష్ తప్పదని కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతున్నది.

ఖమ్మం కార్పొరేషన్‌పై కన్ను..

ఖమ్మం కార్పొరేషన్‌పై కాంగ్రెస్ కన్నేసింది. ప్రస్తుతానికి బీఆర్ఎస్‌కే అత్యధిక కార్పొరేటర్లు ఉన్నా ఎన్నికల సమయంలో 8 మంది ఆ పార్టీని వీడారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా నెగ్గడంతో ఆ తర్వాత చాలా మంది కార్పొరేటర్లు ఆయనతో టచ్‌లోకి వెళ్లారు. మేయర్ పునుకొల్లు నీరజతో పాటు మరికొందరు కూడా కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం ఊపందుకుంది. కనీసం మరో పది మంది కార్పొరేటర్లైనా కాంగ్రెస్‌లో చేరాకే అవిశ్వాసం వైపు మొగ్గు చూపాలని ఆ పార్టీ భావిస్తున్నట్టు తెలుస్తోంది.